ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
ఆదివారం 31, ఆగష్టు 2025 | 16 పేజీలు




పంచాయతీ
రాజ్ చట్ట
285(ఏ) సవరణ



# ఇక పంచాయతీ సమరం

2వ పేజీలో...

## స్థానిక సమరానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

- బీసీ రిజర్వేషన్లపై జీవోకు సిద్ధమైన ప్రభుత్వం
- 42 శాతం బీసీ రిజర్వేషన్ల అమలుతో మారనున్న రిజర్వేషన్లు
- ప్రక్రియ ప్రారంభం కానుండడంతో ఆశవాహుల్లో ఆశలు
- గ్రామాల్లో ప్రారంభం కానున్న ఎన్నికల వేడి
- ఇక పాత్తులు ఎత్తుగడలతో రాజకీయ నాయకుల బిజీ ..
- హస్తం నాయకులకు స్థానిక గెలుపే గీటురాయిగా లక్ష్యం ఫిక్స్

మధిర ఆగస్టు30 ప్రభాతవార్త : రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల అమలు ప్రక్రియ పై సందిగ్ధతకు తెరతీస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్ సెప్టెంబర్‌లో పంచాయతీ ఎన్నికల నిర్వహణ చేపట్టాలని ఎన్నికల కమిషన్‌కు లేఖ రాయడంతో రాష్ట్రంలో రాజకీయంగా ఎన్నికల వాతావరణం నెలకొననుంది. ఇప్పటికే రాష్ట్ర ఎన్నికల సంఘం ఎన్నికల ముసాయిదా ఓటర్ల జాబితాను సిద్ధం చేసి సెప్టెంబర్ 2 నా తుది జాబితా విడుదల చేసేందుకు సిద్ధం కావడంతో రాష్ట్రంలో ఏ క్షణంలోనైనా స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ విడుదల అయ్యే అవకాశం ఉంది.

---

### క్రమశిక్షణ కూలిన

# చదువుల గోడ

- గిరిజన ఆశ్రమ పాఠశాలలో మద్యం కలకలం ...
- విద్యార్థుల భవిష్యత్తు అంధకారం
- చదువుకోవాల్సిన చోట మద్యం మత్తులో విద్యార్థుల దాడులు
- పాఠశాలలోకి మద్యం ఎలా వచ్చిందనే అంశం ప్రశ్నార్థకం?
- పాఠశాల విద్యార్థులు బయటికి వెళ్లడం పట్ల తల్లిదండ్రుల ఆగ్రహం
- కొరవడిన అధికారుల పర్యవేక్షణ లోపం
- ఆశ్రమ పాఠశాలపై విశ్వాసం కోల్పోతున్న తల్లిదండ్రులు

రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటూ మెరుగైన చదువులు చదువుకోవాలని లక్ష్యంతో భోజనం విషయంలో మెనూ ప్రకారం అమలు చేస్తుంది. గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులు వసతులు కల్పించడంలో రాజీ లేకుండా అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుంది. భద్రాచలం ఐటిడిఏ పరిధిలో నిర్వహిస్తున్న ఆశ్రమ పాఠశాలలో విద్యార్థుల కదలికలపై నిఘా కరువై చెడు మార్గం వైపు అడుగులు వేస్తున్న పట్టించుకోవాల్సిన వార్డెన్, హెచ్ఎం నిర్లక్ష్యంతో 10వ తరగతి చదువుతున్న ఒక విద్యార్థి పై మరొక విద్యార్థి పై మద్యం మత్తులో దాడి చేసిన సంఘటన మండల పరిధిలోని ఉప్పుసాక ఆశ్రమ పాఠశాలలో శనివారం వెలుగు చూసింది. దీనిపై ప్రభాత వార్త ప్రత్యేక కథనం...

బూర్గంపహాడ్, ఆగస్టు 31, ప్రభాతవార్త




2వ పేజీలో...

---

వార్త ఎఫెక్ట్

### రామలింగేశ్వర స్వామి భూములపై

# విచారణ

- ఎట్టకేలకు కదిలిన రెవెన్యూ అధికార యంత్రాంగం...
- రెండు రోజుల్లో రెవెన్యూ ఎండోమెంట్ శాఖల సంయుక్త సర్వే

చింతకాని ప్రభాతవార్త : మండలంలోని వందనం గ్రామ శివారులో ఉన్న రామలింగేశ్వర స్వామి దేవస్థానం భూముల విషయమై ఎట్టకేలకు రెవిన్యూ అధికారులు శనివారం స్పందించారు. రామలింగేశ్వర స్వామి ఆలయ భూములు కబ్జాకి గురైన నేపథ్యం అంతే కాకుండా భూములకు సంబంధించిన రెవెన్యూ రికార్డులు గందర గోళంగా ఉన్నాయని వార్త జాతీయ దినపత్రికలో ఈనెల 29వ తేదీన ధర్మానికి దహన సంస్కారం.. 30వ తేదీన శివోహం ..శివోహం.. రామలింగని ఆస్తులకు అశ్రుతర్పణం.. అనే వరుస కథనాలు ప్రచురించిన సంగతి తెలిసిందే.

2వ పేజీలో...

---

### గోదావరి

# అలజడి

- రెండవ హెచ్చరిక దిశగా గోదావరి
- నేడు సాయంత్రానికి తగ్గుముఖం పట్టే అవకాశం
- ముంపు ప్రాంతాల ప్రజలు అప్రమత్తం
- సరైన సమాచారం అందించడంలో అధికార యంత్రాంగం విఫలం

భద్రాచలం, ప్రభాతవార్త : భద్రాచలం వద్ద గోదావరి నది అలజడి సృష్టిస్తుంది. శుక్రవారం వేగంగా పెరగగా శనివారం క్రమక్రమంగా పెరుగుతుంది. గోదావరి పెరుగుదల దృష్ట్యా అధికారులు సరైన సమాచారం అందించడంలో విఫలమయ్యారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సోషల్ మీడియా సాక్షిగా ప్రమాదపు స్థాయిలో గోదావరి ప్రవాహం ఉందని పుకార్లు పుట్టగా సాధారణ ప్రజలు భయకంపితులవుతున్నారు. ఈ అంశంపై పలు శాఖల అధికారులు దృష్టి సారించి ఖండన ఇవ్వకపోవడం వారి పనితీరుకు నిదర్శనమైని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు.



2 లో..

# ఇక పంచాయతీ సమరం

## స్థానిక సమరానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

మధిర ఆగస్టు30 ప్రభాతవార్త : రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల అమలు ప్రక్రియ పై సందిగ్ధతకు తెరతీస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్ సెప్టెంబర్ లో పంచాయతీ ఎన్నికల నిర్వహణ చేపట్టాలని ఎన్నికల కమిషన్కు లేఖ రాయడంతో రాష్ట్రంలో రాజకీయంగా ఎన్నికల వాతావరణం నెలకొననుంది. ఇప్పటికే రాష్ట్ర ఎన్నికల సంఘం ఎన్నికల ముసాయిదా ఓటర్ల జాబితాను సిద్ధం చేసి సెప్టెంబర్ 2 నా తుది జాబితా విడుదల చేసేందుకు సిద్ధం కావడంతో రాష్ట్రంలో ఏ క్షణంలోనైనా స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ విడుదల అయ్యే అవకాశం ఉంది. కొనసాగుతున్న సందిగ్ధతకు తెరతీస్తూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేసేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీరాజ్ చట్టం సెక్షన్ 285(ఎ ) ను సవరణ చేయాలన్న సంచలన నిర్ణయం దిశగా రిజర్వేషన్లపై ఉన్న పరిమితిని ఎత్తివేస్తూ క్యాబినెట్ నిర్ణయం చేపట్టడంతో రాష్ట్రంలో 42 శాతం బీసీలకు రిజర్వేషన్ అమలు చేసే విధంగా ప్రభుత్వం జీవోను విడుదల నుండడంతో బీసీ వర్గాల్లో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకురాష్ట్ర ప్రభుత్వం సంకేతాలు ఇచ్చింది. పూర్తిస్థాయిలో ఎన్నికల ఏర్పాట్లకు సర్వం సిద్ధంగా ఉండాలని గత నెలలోనే పంచాయతీరాజ్ శాఖ అధికారులకు యంత్రంగానికి ఆదేశాలు జారీ చేయడంతో రాజకీయంగా రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల సమరానికి రాజకీయ పార్టీలు సిద్ధం అయ్యేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవడం ప్రారంభించాయి. కాగా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ను అమలు చేసి ఆ వాగ్దానాన్ని నిలబెట్టుకున్న ప్రభుత్వంగా స్థానిక సంస్థల ఎన్నికలకు అడుగులు వేసింది.సెప్టెంబర్ 30లోగా స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తి చేయాలన్న హైకోర్టు ఆదేశాల ను పరిగణలోకి తీసుకొని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తప్పని పరిస్థితిలో వ్యూహాత్మకంగా స్థానిక సంస్థలకు వెళ్లేందుకు న్యాయపరమైన అంశాలను అన్వేషించింది. ఈ క్రమంలోనే శనివారం స్థానిక సమరానికి పచ్చ జెండా ఊపేందుకు సిద్ధమై వ్యూహాత్మకంగా మరోమారు క్యాబినెట్ సమావేశం నిర్వహించి రిజర్వేషన్లపై పరిమితిని ఎత్తివేస్తూ 42!! బిసి రిజర్వేషన్ల అమలుకు సిద్ధమైన సంకేతాలతో రాష్ట్ర ఎన్నికల సంఘానికి సెప్టెంబర్ లో స్థానిక ఎన్నికల నిర్వహించాలని లేఖ రాయడం గమనార్హం..

### బీసీ రిజర్వేషన్ తో మారనున్న రిజర్వేషన్లు

రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్ల పరిమితి ని ఎత్తివేయడంతో పాటు ప్రభుత్వం ప్రత్యేక జీఓ ద్వారా 42శాతం బీసీలకు రిజర్వేషన్లను అమలు చేసేందుకు సిద్ధం కావడంతో స్థానిక సమరం రసవత్తరంగా మారనున్నది. న్యాయపరమైన అంశాలను పరిగణలోకి తీసుకున్న తర్వాత ప్రభుత్వం ఈ రిజర్వేషన్ల అమలు విషయంలో కాంగ్రెస్ పార్టీ 42శాతం రిజర్వేషన్లకు సంబంధించి టికెట్ల కేటాయింపుకు సిద్ధం అయ్యే అవకాశాలు ఉండడంతో అన్ని రాజకీయ పార్టీలు బిసి రిజర్వేషన్ల ప్రక్రియను పరోక్షంగా అమలు చేసే పరిస్థితులు నెలకొననున్నాయి. ప్రస్తుతానికి గత పదేళ్ల టిఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో అమలు చేసిన ఎంపీటీసీలు జడ్పిటిసిలు ఎంపీపీల రిజర్వేషన్లకు సంబంధించి మార్పులకు అధిక ప్రాధాన్యత ఏర్పడనుంది. తొలుత రాష్ట్ర ప్రభుత్వం ఎంపిటిసి జడ్పిటిసిల ఎన్నికలను నిర్వహించేందుకు సమాయత్తమవు తుండగా, త్వరలోనే పంచాయతీ ఎన్నికలు కూడా నిర్వహించే అవకాశం ఉండడంతో గ్రామాల్లో స్థానిక పొత్తులు ఎత్తుగడలతోపాటు రిజర్వేషన్లకు అనుగుణంగా అభ్యర్థుల ఎంపికపై రసవత్తరమైన పోటీ నెలకొననున్నదని చెప్పవచ్చు.

### మధిర సెగ్మెంట్లో నాయకులకు అభ్యర్థుల గెలుపే లక్ష్యం

ఇంకా టార్గెట్2023 డిసెంబర్ 4న అధికారం చేపట్టిన ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో 10 ఏళ్ల పాటు కాంగ్రెస్ పార్టీకి జెండా కర్రగా పార్టీకి అండగా నిలిచిన కార్యకర్తలకు నాయకులకు సముచిత స్థానాన్ని కల్పించేందుకు ప్రస్తుత స్థానిక సంస్థల ఎన్నికలు దోహదపడనున్నాయని చెప్పవచ్చు. ఈ క్రమంలో మధిర నియోజకవర్గంలో ఇలాంటి నాయకులు కార్యకర్తలు ఆశావాహులుగా ఉన్నార అనడంలో సందేహం లేదు. కాగా ఎన్నికల అనంతరం అధికార పార్టీలోకి పెద్ద ఎత్తున చేరికలు జరగడంతో ప్రస్తుతం జరగబోతున్న ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపిక కొంత గందరగోళానికి గురి చేసే అవకాశం ఉంది. మారనున్న రిజర్వేషన్ల నేపథ్యంలో గ్రామాల్లో తిష్ట వేసుకొని పెత్తనం చెలాయిస్తున్న కొంతమంది నాయకులకు ఆశని పాతం గా మారనున్నదని చెప్పవచ్చు. కాగా కొత్త పాత నాయకుల మధ్య నెలకొన్న ఆర్థిక సామాజిక ఆధిపత్య పోరులో కాంగ్రెస్ శ్రేణుల్లో అంతర్గతంగా వైశ్యామ్యాలు ఉన్నప్పటికీ జరగబోయే ఎన్నికలు స్థానిక శాసనసభ్యులు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు ప్రతిష్టాత్మకం కానుండడంతో నియోజకవర్గంలో ప్రతి ఎంపీటీసీ స్థానం జడ్పిటిసి స్థానాలు, ఆ తర్వాత గ్రామపంచాయతీ స్థానాలు గెలుపే లక్ష్యంగా స్థానిక నాయకత్వాలకు గతంలోనే అధినాయకుడు టార్గెట్లు ఫిక్స్ చేయడం వారి నాయకత్వ ప్రతిభకు పరీక్షగా పరోక్షంగా దిశా నిర్దేశించడం గమనించాల్సిన విషయం. ఇదే గీటురాయిగా నాయకులకు నామినేటెడ్ పదవులు పార్టీ పదవుల్లో అవకాశాలు కల్పించేదిగా దిశా నిర్దేశం చేయడం గమనించాల్సిన విషయం.

# వార్త ఎఫెక్ట్...

## రామలింగేశ్వర స్వామి

# భూములపై విచారణ

### ఎట్టకేలకు కదిలిన రెవెన్యూ అధికారి యంత్రాంగం...

### రెండు రోజుల్లో రెవెన్యూ ఎండోమెంట్ శాఖల సంయుక్త సర్వే

### పలువురికి నోటీసులు జారీ..

చింతకాని ప్రభాతవార్త :

మండలం లోని వందనం గ్రామ శివారులో ఉన్న రామలింగేశ్వర స్వామి దేవస్థానం భూముల విషయమై ఎట్టకేలకు రెవిన్యూ అధికారులు శనివారం స్పందించారు. రామలింగేశ్వర స్వామి ఆలయ భూములు కబ్జాకి గురైన నేపథ్యం అంతే కాకుండా భూములకు సంబంధించిన రెవెన్యూ రికార్డులు గందరగోళంగా ఉన్నాయని వార్త జాతీయ దినపత్రిక లో ఈనెల 29వ తేదీన ఖిఖిఖిఖి ధర్మానికి దహన సంస్కారంఖిఖిఖిఖి 30వ తేదీన ఖిఖిఖిఖి శివోహం ..శివోహం.. రామలింగని ఆస్తులకు ఆశ్రుతర్పణంఖిఖి అనే వరుస కథనాలు ప్రచురించిన సంగతి తెలిసిందే. దీంతో స్పందించిన రెవెన్యూ అధికారులు శనివారం 60వ సర్వే నెంబర్లో ఉన్న రామలింగేశ్వర స్వామి దేవస్థానాల భూములు కబ్జా దారులకు నోటీసులు జారీ చేశారు. అదేవిధంగా కబ్జాదారులు తో పాటు ఎండోమెంట్ శాఖ అధికారులకు సమాచారం అందించామని మంగళవారం రెవెన్యూ ,ఎండోమెంట్ శాఖ అధికారులు యంత్రాంగం సంయుక్తంగా సర్వే చేసి దేవస్థానం భూముల వివరాలు వెల్లడిస్తామని తాసిల్దార్ తిరుమల కరుణాకర్ రెడ్డి తెలిపారు. కాగా గ్రామంలోని రామలింగేశ్వర స్వామి దేవాలయ భూములతో పాటు పక్క సర్వే నంబర్లలో ఉన్న ప్రభుత్వ భూములు దానికి అనుకొని ఉన్న కొంతమంది ప్రైవేట్ వ్యక్తుల ఆక్రమణలకు సంబంధించి కూడా సర్వే ద్వారా చర్యలు తీసుకుంటామని తాసిల్దార్ ప్రభాతవార్త తో తెలిపారు. రామలింగేశ్వర స్వామి ఆలయ భూముల పై వార్త పత్రిక ఇచ్చిన వరుస కథనాలపై నియోజకవర్గ వ్యాప్తంగా నే కాకుండా జిల్లాలో మీ అంశంగా మారింది. ఈ అంశంపై జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ విచారణకు ఆదేశించడంతో స్థానిక తహసీల్దార్ రెవెన్యూ రికార్డులను పరిశీలించి ఎండోమెంట్ అధికారుల ద్వారా సమాచారాన్ని సేకరించి గత అనుగుణంగా 1951 నుండి రికార్డులపరంగా ఉన్న భూముల యాజమాన్య హక్కులు తర్వాత క్రమంలో ఈ భూములు అన్యాక్రాంతమైన విషయమై విచారణ నిర్వహించేందుకు చర్యలు చేపట్టారు. ఇది ఇలా ఉండగా ఎన్నో ఏళ్లుగా దేవాలయ భూములు అన్యాక్రాంతమవుతున్న ఎండోమెంట్ విభాగం ఉన్నతాధికారులు పర్యవేక్షణ అధికారులు కనీసం స్పందించకపోవడం లోగుట్టు పెరుమాళ్ళ కెరుక అన్న రీతిలో మారిందన్న విమర్శలు ప్రస్తుత వార్త కథనాలతో చర్చనీయాంశంగా మారాయి.

# క్రమశిక్షణ కూలిన చదువుల గోడ

బూర్గంపహాడ్, ఆగస్టు 31, ప్రభాతవార్త:

బూర్గంపహాడ్ మండల పరిధిలోని ఉప్పు సాక గ్రామంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో శుక్రవారం రాత్రి 9 గంటల తర్వాత 10వ తరగతి చదువుతున్న ఒక విద్యార్థి పై మరొక విద్యార్థి మద్యమును సేవించి దాడి చేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ విషయం సదరు హెచ్ఎం భీమా, వార్డెన్ శశికళ తెలుసుకొని గాయపడిన విద్యార్థికి వైద్యం చేయించడం జరిగిందని వారే స్వయంగా పేర్కొన్నారు. ఈ సంఘటన పై శనివారం ఉదయం విద్యార్థుల తల్లిదండ్రులను పిలిపించి అడిగిన సందర్భంలో ఆశ్చర్యకర విషయాలు దాడి చేసిన విద్యార్థి నోట వినపడటం పట్ల అసలు గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఏమి జరుగుతుందని పలువురు ప్రశ్నిస్తున్నారు. దాడి చేసిన విద్యార్థి నోట వినపడిన మాటలు శుక్రవారం గిరిజన ఆశ్రమ పాఠశాలలో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన గణేశుడు నిమజ్జనం కార్యక్రమాన్ని నిర్వహించుకునేందుకు సంబంధిత పూజా సామాన్ల కోసం హెచ్ఎం భీమా దాడి చేసిన విద్యార్థి తో పాటు మరొక విద్యార్థిని జత కలిపి వారితోపాటు పాఠశాలలో పనిచేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్ గోవిందతో పాల్వంచ పంపించారని పూజ సామాన్లు తీసుకున్న అనంతరం తమతో వచ్చిన కంప్యూటర్ ఆపరేటర్ గోవింద్ టీ తాగే క్రమంలో టాయిలెట్ అనీ చెప్పి మద్యం బాటిల్ ను కొనుగోలు చేసుకుని హాస్టల్ కి రావటం జరిగిందని చెప్పటంతో ఆశ్రమ పాఠశాలలో మద్యం కలకలం ఒక్కసారిగా తెరపైకి వచ్చింది. తల్లిదండ్రులు తమ పిల్లలు ఆశ్రమ పాఠశాలలో క్రమశిక్షణతో పాటు మంచి చదువులు చదువుకొని ఉన్నత స్థాయికి ఎదుగుతారని ఎంతో ఆశతో పంపిస్తే ఆశ్రమ పాఠశాలలో పర్యవేక్షణ లోపంతో విద్యార్థులు చెడు మార్గం వైపు అడుగులు వేయడంలో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉప్పు సాక గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులు మద్యం తాగి ఒక విద్యార్థి ని గాయపరిచిన తీరు పట్ల ఎందరో విద్యార్థి తల్లిదండ్రులు తమ పిల్లల పరిస్థితి ఏమిటని గుండెల బాదుకుంటున్నారు. పర్యవేక్షించాలిసిన హెచ్ఎం, వార్డెన్ లు విద్యార్థులు మద్యం తాగే అంతవరకు వచ్చిందంటే వారి పనితీరు పట్ల పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులు మధ్యాన్ని సేవించడం ఆపై గొడవలు జరగటం ఇలా కొనసాగితే రానున్న రోజుల్లో రాష్ట్రస్థాయిలో మంచి పేరు ఉన్నటువంటి ఆశ్రమ పాఠశాల ప్రభ్యాత ఒక్కసారిగా అభాసపాలవు తుందని విద్యార్థి తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉంటే దాడి జరిగిన సంఘటనపై ఆశ్రమ పాఠశాల హెచ్ఎం భీమ ను ప్రభాత వార్త వివరణ అడిగితే ఆశ్చర్యకరమైన విషయాలు చెప్పటం జరిగింది. గతంలో ఆశ్రమ పాఠశాలలో పని చేసిన వారిలో ఒకరు విద్యార్థులను చెడు మార్గం వైపు నడిపిస్తున్నారని తీవ్రస్థాయిలో ఆరోపించారు. పాఠశాలలో జరుగుతున్న విషయాలపై ఆ వ్యక్తిపై ఐటిడిఏ పిఓ రాహుల్ కి శుక్రవారం ఆశ్రమ పాఠశాలలో పర్యటించిన సందర్భంలో చెప్పడం జరిగిందని గతంలో కూడా ఐటీడీఏ ఉన్నతాధికారులకు చెప్పడం జరిగిందని వాపోయారు. విద్యార్థులు మద్యం సేవించిన విషయమును విద్యార్థి పై దాడి చేసిన విషయము పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు తో మాట్లాడటం జరిగిందని ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తున్నట్లు తెలిపారు.



# గోదావరి అలజడి

- -రెండవ హెచ్చరిక దిశగా గోదావరి
- -నేడు సాయంత్రానికి తగ్గుముఖం పట్టే అవకాశం
- -ముంపు ప్రాంతాల ప్రజలు అప్రమత్తం
- -సరైన సమాచారం అందించడంలో అధికార యంత్రాంగం విఫలం

భద్రాచలం, ప్రభాతవార్త :

భద్రాచలం వద్ద గోదావరి నది అలజడి సృష్టిస్తుంది. శుక్రవారం వేగంగా పెరగగా శనివారం క్రమక్రమంగా పెరుగుతుంది. గోదావరి పెరుగుదల దృష్ట్యా అధికారులు సరైన సమాచారం అందించడంలో విఫలమయ్యారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సోషల్ మీడియా సాక్షిగా ప్రమాదపు స్థాయిలో గోదావరి ప్రవాహం ఉందని పుకార్లు పుట్టగా సాధారణ ప్రజలు భయకంపితులవుతున్నారు. ఈ అంశంపై పలు శాఖల అధికారులు దృష్టి సారించి ఖండన ఇవ్వకపోవడం వారి పనితీరుకు నిదర్శనమైని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే గోదావరి పరివాహక ప్రాంత సమీపాల్లో పంటలు వేసిన రైతులు ఏ క్షణాన ఏ ఉపద్రవం ముంచుకొస్తుందోనని ఆందోళనకు గురవుతున్న సమయాల్లో సామాజిక మాధ్యమాల్లో వచ్చే పుకార్లకు మరింత భయకంపితులు వుతున్నారు. కావున తప్పుడు ప్రచారం చేసే సామాజిక మాధ్యమాలపై అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఇదిలా ఉండగా శుక్రవారం సాయంత్రం 6 గంటల సమయానికి భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం 42.20 అడుగులకు చేరగా, 7.22 గంటల సమయానికి 43 అడుగులకు చేరుకోగా జిల్లా కలెక్టర్ మొదటి ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. కాగా శనివారం ఉదయం 6 గంటలకు 46.50 అడుగులు ఉండగా, 7 గంటలకు 46.60, 8 గంటలకు 46.80, 9 గంటలకు 46.90, 10 గంటలకు 47 అడుగులు ఉంది. 11 గంటలకు 47.10 అడుగుల, 12 గంటలకు 47.20 అడుగులు, మధ్యాహ్నం 1 గంటకు 47.30, 2 గంటలకు 47.30, 4 గంటలకు 47.40, 7 గంటలకు 47.50కు చేరుకుని నిలకడగా ఉంది. కాగా కాగా ఆదివారం కూడా నిలకడగా ఉండి రెండవ ప్రమాద హెచ్చరికకు చేరువలో ప్రవహించి కొంత తగ్గుముఖం పట్టనున్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. మరో రెండు రోజుల అనంతరం గోదావరి కొంత పెరగనుందని అంచనాకు వస్తున్నారు. గోదావరి ఎగువన గల పేరూరు వద్ద మధ్యాహ్నం 3 గంటలకు 16.720 మీటర్లు ఉండగా, 4 గంటలకు 16.730, 5 గంటలకు 16.740, 6 గంటలకు 16.750, 7 గంటలకు 16.760 మీటర్లు ఎత్తులో ప్రవహిస్తుంది. కాగా పేరూరు వద్ద సాధారణంగానే పెరుగుతుండడంతో భద్రాచలం వద్ద అంతగా ప్రభావం చూపదని సంబంధిత అధికారులు పేర్కొంటున్నారు. ఈ వారం రోజులు గోదావరి ప్రమాదపు స్థాయిలో ప్రవహిస్తుండడంతో అధికారులు నిత్యం అప్రమత్తంగా ఉంటున్నారు. ముంపు ప్రాంతాల్లో సబ్ కలెక్టర్ మృణాల్‌శ్రేష్ఠ, తహసీల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు విస్తృతంగా పర్యటించి వరద ప్రభావిత ప్రాంత ప్రజలకు పలు సూచనలు చేస్తున్నారు. అదేవిధంగా కరకట్ట వెంబడి, గోదావరి ప్రవహించే ప్రదేశాల సమీపంలో ప్రజలు, పర్యాటకులు రాకుండా ఏఎస్పీ విక్రాంత్‌కుమార్‌సింగ్, పట్టణ సీఐ ఎం.నాగరాజు పటిష్ట బందోబస్తు చర్యలు చేపడుతున్నారు. కరకట్ట వెంబడి గత ఈతగాళ్ళు నిత్యం మైక్ల ద్వారా భక్తులు గోదావరిలోపలికి వెళ్ళకూడదని అప్రమత్తం చేస్తున్నారు.

# నానో యూరియా, నానో డీఏపీ వాడకం వలన కలిగే ఉపయోగాలు పై కళాజాత



**కామేపల్లి,ఆగష్టు 30 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం కొమ్మినేపల్లి రైతు వేదికలో ఎరువులు, పురుగు మందులు, విత్తనాల డీలర్ల మండల స్థాయి సమావే శాన్ని శనివారం నిర్వహించారు. ఈ సంద ర్భంగా డీలర్లకు మండల వ్యవసాయ శా ఖ అధికారి బి.తారా దేవి పలు సూచన లు చేశారు. ఎరువులను ఎమ్మార్పీ ధరల కు మాత్రమే అమ్మాలని కోరారు. ఎరువుల కట్టలు అమ్మేటప్పుడు వేరే ప్రొడక్ట్స్ లిం కు చేయవద్దని అన్నారు. స్టాక్ బోర్డులను డిస్ప్లే చేయాలని కోరారు. స్టాక్ రిజిస్టర్లు ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోవాలని, పి.ఓ.మెషిన్ లలో ఉన్న స్టాక్ లకు, గోదా ములలో ఉండే స్టాక్ లకు సరి సమానం గా ఉండేట్టు చూడాలని, తప్పనిసరిగా రై తులకు బిల్లు ఇవ్వాలని అన్నారు. ఎరు వుల లైసెన్స్ లలో ఓ ఫార్మ్ లను, పురు గుమందుల లైసెన్స్ లలో పి.సీ.లను పొం దుపరచుకోవాలని కోరారు. వ్యవసాయ శా ఖ సూచనలు పాటించాలని లేనిచో శాఖ పరిమైన చర్యలు తీసుకోవడం జరుగు తుందని హెచ్చరించారు. సమావేశ అనం తరం డీలర్లకు కోరమండల్ ఇంటర్నేషన ల్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఆధ్వర్యంలో నానో యూరియా నానో డిఏపీ వాడకం వల్ల కలిగే ఉపయోగాలు గురించి అవగా హన కల్పించారు. కళాజాత బృందం చే నానో యూరియా, డిఏపి వాడకం వల్ల కలి గే ఉపయోగాలను కళాజాత ద్వారా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో కొమ్మినేప ల్లి వ్యవసాయ విస్తరణ అధికారి బి.భా స్కర్, కోరమండల్ కంపెనీ ప్రతినిధులు సీనియర్ జోనల్ మేనేజర్ ఏ.సుమన్, ఫణి కుమార్, సిబ్బంది నిఖిలేశ్వర్, మధు, కామేపల్లి సొసైటీ సీఈఓ గాదె నాగయ్య, కొండాయిగూడెం సొసైటీ సీఈవో దొడ్డ ముత్తయ్య, డీలర్లు కట్ట కిషోర్, మోత్కూర్ సీతయ్య, గట్టి కొప్పుల నారాయణరెడ్డి, భూ క్య శ్రీను, భూక్య బాలాజీ, కాలం ఉపేంద ర్రెడ్డి, అంబడిపూడి హరీష్, గడిపర్తి శ్రీని వాస్, మల్లెంపాటి బసవయ్య, బానోత్ భగత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## 'స్థానిక పోరు' సజావుగా సాగేందుకు సహకరించండి

**ౖకూసుమంచి, ఆగస్టు 30 (ప్రభాతవార్త) :**



ప్రభుత్వం త్వరలో నిర్వహించతలపెట్టిన స్థానిక సంస్థల ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు సహకరించాలని కూసుమంచి ఎంపీడీఓ రాంచందర్ రావు వెల్లడించారు. శనివారం కూసుమంచి మండల పరిషత్ కార్యాలయం నందు జరిగిన వివిధ రాజకీయ పార్టీల నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. త్వరలో జరగనున్న ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీల నాయకులు సహకారం అవసరం అన్నారు. ఎన్నికల సంఘం నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని సూచించారు. జిల్లాలోనే కూసుమంచి మండలం ఆదర్శంగా ఎన్నికలు నిర్వహించిన ఘనతను సమన్వయంతో సాధించేందుకు సహకరించాలని ఆయన కోరారు. ఇప్పటికే ఓటర్ల ముసాయిదా జాబితా అన్ని గ్రామపంచాయతీ కార్యాలయాలలో ప్రదర్శించడం జరిగిందని, ఓటర్ల జాబితాపై అభ్యంతరాలు పరిశీలన చేస్తున్నట్లు తెలిపారు. మండలానికి జిల్లాలోనే వివాదరహిత మండలముగా పేరు ఉందని అది కొనసాగింపుగా అందరూ సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో తహసీల్దార్, ఎస్సై ఇతర అధికారులు, మండలంలోని కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, సీపీఎం, సీపీఐ, బీఎస్పీ, సీసీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ, తదితర పార్టీల బాధ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## చిన్న బాబు కుటుంబానికి ఆర్థిక సాయం



**కామేపల్లి, ఆగష్టు 30 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన యువజన కాంగ్రెస్ నాయకులు శివరాత్రి చిన్నబాబు కుటుంబానికి రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు రామ్ రెడ్డి చరణ్ రెడ్డి, అదే విధంగా యువజన కాం గ్రెస్ ఇల్లందు నియోజకవర్గ అధ్యక్షులు చె రుకుమల్ల నరేంద్ర, కామేపల్లి మండల యువజన కాంగ్రెస్ నాయకులు శనివారం ఆర్థిక సహాయం అందజేశారు. వారి కు టుంబానికి అండగా ఉంటామని మనో ధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో యు వజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు దొడ్ల వేణు, పండితాపురం గ్రామ శాఖ అధ్య క్షులు దిండుగల శబరినాథ్, బత్తుల ఉ పేందర్, చల్ల మల్లయ్య, యువజన నాయ కులు దొడ్ల నరేష్, నర్సి ంగుల రమేష్, వీ రబాబు, ఎంఢ్ర లక్షీ ్మనారాయణ, బత్తుల సాయి పాల్గొన్నారు.

## ఎల్బీనగర్ గ్రామంలో చోరీ

**గరిడేపల్లి, ఆగష్టు 30, ప్రభాతవార్త**

మండల పరిధిలోని ఎల్బీనగర్ గ్రామంలో శుక్రవారం రాత్రి దొంగతనం జరిగింది. గ్రామానికి చెందిన వల్లభనేని శ్రీనివాసరావు శుక్రవారం ఉదయం ఆరోగ్య సమస్యలపై విజయవాడలోని ఆసుపత్రికి కుటుంబంతో కలిసి వెళ్లారు. ఇంటికి తాళం వేసి ఉండటంతో గమనించిన దొంగలు దొంగతనానికి పాల్పడ్డట్టు తెలుస్తుంది. శనివారం ఉదయం పనిమనిషి శ్రీనివాసరావు ఇంటి వద్దకు వెళ్లగా తలుపులు తీసి ఉండటం బీరువా తలుపులు తెరిచి ఉండడంతో అనుమానం వచ్చి గ్రామస్తులకు సమాచారం అందించారు.

## ఓటర్ల జాబితాను సమగ్రంగా రూపొందించాలి

**కామేపల్లి, ఆగష్టు 30 ప్రభాతవార్త :**

కామేపల్లి మండలం జాస్తిపల్లి పంచా యతీలో ఓటర్ల జాబితాను సమగ్రంగా రూపొందించాలని బి ఆర్ ఎస్ మండల ఉపాధ్యక్షులు మల్లెంపాటి శ్రీనివాసరావు, మాజీ ఉపసర్పంచ్ బత్తుల పుల్లయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు ఎర్రబోయిన బసవయ్య, సీనియర్ పార్టీ నాయకులు దేవేండ్ల కృష్ణయ్య డిమాండ్ చేశారు. పంచాయతీలో ఓటర్ల జాబితా ను సమగ్రంగా రూపొందించలేదని, తప్పుల తడకలు చోటుచేసుకున్నాయని ఆరోపిం చారు. మరణించిన వారి పేర్లను సైతం తొలగించాలని కోరారు. వార్డులలో కూడా ఓటర్ల జాబితా సక్రమంగా లేదని అన్నా రు. సుమారు 300 మంది ఓట్లలో తప్పుల తడకలు ఉన్నాయని, 10 వార్డులలో కూడా మరణించిన 100 మంది పేర్లను తొల గించ లేదని, ఒక ఓటర్ పేరే మూడు, నాలుగు వాట్లలో నమోదయి ఉన్నాయని తెలిపారు. ఒక వార్డుకు చెందిన ఓటర్ల పేర్లు మరో వార్డులో చేర్చి గందరగోళంగా జాబితాను తయారు చేశారని వారు ఆరోపించారు. తక్షణమే సంబంధిత అధికారులు, ఉద్యోగులు ఈ విషయమై దృష్టి సారించి ఓటర్ల జాబితాలో చోటు చేసుకున్న లోపాలను పూర్తిస్థాయిలో సవరించి సమగ్ర జాబితాను రూపొం దించాలని కోరారు. ఈ మేరకు స్థానిక పంచాయతీ కార్యదర్శి కి లిఖితపూ ర్వకంగా విన్నవించారు. ఈ కార్యక్రమంలో బత్తుల వెంకన్న, ఉపతల రాము, మంద రాజు, సుంకర వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్యాక్స్ కేంద్రాల ద్వారా నేరుగా రైతులకు యూరియా పంపిణీ



**ఖమ్మం ఆగస్టు 30:**

ప్యాక్స్ కేంద్రాలు, ఉప కేంద్రాల ద్వారా నేరుగా రైతులకు యూరియా పంపిణీకి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు.!! కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్, పాలేరు నియోజకవర్గంలో ప్యాక్స్ ద్వారా యూరియా పంపిణీ పైలెట్ ప్రాజెక్టుపై సంబంధిత అధికారులతో శనివారం సాయంత్రం సమీక్షి ంచారు. పైలట్ ప్రాజెక్ట్ క్రింద పాలేరు నియోజకవర్గం పరిధిలో ఉన్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా మాత్రమే ఈ సీజన్ లో రైతులకు యూరియా పంపిణీ చేయాలని, ప్రైవేట్ డీలర్లకు కేటాయింపులు ఉండవని అదనపు కలెక్టర్ తెలిపారు. మంగళవారం నుంచి ప్యాక్స్ కేంద్రాలు, ప్యాక్స్ ఉప కేంద్రాల ద్వారా యూరియా పంపిణీ ప్రారంభించాలని అన్నారు.

పాలేరు నియోజకవర్గం పరిధిలో ప్రతి 2500 ఎకరాల భూ విస్తీర్ణానికి ప్యాక్స్ ద్వారా రైతులకు యూరియా అందించడం జరుగుతుందని, పాలేరు నియోజకవర్గం పరిధిలో ఇప్పటికే వున్న ప్యాక్స్ కేంద్రాలకు అదనంగా 34 ఉప కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, వీటికి వ్యవసాయ విస్తరణ అధికారులను ఇంచార్జి లుగా నియమించామని అన్నారు. ఉప కేంద్రాల నిర్వహణకు అవసరమైన ఈ పాస్ యంత్రాలు, లైసెన్సులు త్వరగా అందేలా జిల్లా వ్యవసాయ అధికారి చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి సబ్ సెంటర్ కు అవసరం మేరకు యూరియా స్టాక్ ప్రత్యేక వాహనాల్లో చేరేలా మార్క్ ఫెడ్ మేనేజర్ చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి ప్యాక్స్ పరిధిలో కేటాయించిన రూట్ అధికారి స్టాక్ సంబంధిత సెంటర్ కు చేరేలా పర్యవేక్షి ంచాలని అన్నారు. యూరియా విక్రయాల సమయంలో స్టాక్ రిజిస్టర్, సేల్ రిజిస్టర్ నిర్వహణ, ఈ పాస్ యంత్రాల వినియోగంపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. రైతుల ఆధార్ కార్డు, పట్టాదారు పాసు పుస్తకం పరిశీలించి యూరియా ఇవ్వాలని అదనపు కలెక్టర్ తెలిపారు. యూరియా బ్యాగ్ అమ్మిన తర్వాత వచ్చిన డబ్బును సంబంధిత ప్యాక్స్ సీఈఓ కు అందించాలని పంచాయతీరాజ్ , రెవెన్యూ, వ్యవసాయ, ఇతర శాఖల నుంచి ఉప కేంద్రాల నిర్వహణ కు అవసరమైన సిబ్బందిని డిప్యూటేషన్ పై తీసుకున్నట్లు తెలిపారు. యూరియా పంపిణీ చేసే ప్యాక్స్ సెంటర్ ల వద్ద, యూరియా తరలింపు ప్రక్రియలో అవసరమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని .రైతులకు యూరియా పంపిణీ చేసేందుకు వీలుగా ఉప కేంద్రాలకు తాత్కాలిక ప్రాతిపదికన లైసెన్స్ లను జారీ చేశామని అన్నారు. సబ్ సెంటర్ కు వచ్చే యూరియా స్టాక్ వచ్చిన రోజే రైతులకు పంపిణీ చేయాల్సి ఉంటుందని అన్నారు. యూరియా స్టాక్ వచ్చిన రోజు సిబ్బంది మొత్తం అందుబాటులో ఉంటూ రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అందేలా చర్యలు తీసుకోవాలని ,నియోజకవర్గం పరి ధిలో యూరియా పంపిణీ అంశం ప్రత్యక్షంగా రెవెన్యూ శాఖ మంత్రి కలెక్టర్ లు పర్యవేక్షి స్తారని, ఎటువంటి అక్రమాలు, అవకతవకలకు పాల్ప డిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యూరియా పంపిణీ ఉపకేంద్రాల ఏర్పాటు పై రైతులకు సమాచారం అందించాలని తెలిపారు.




## ఏసీబీ అధికారులు ఆకస్మిక తనిఖీలు..

**కొణిజర్ల ఆగష్టు 30 ప్రభాత వార్త:**



మండల పరిధిలో తనికెళ్ల గ్రామ పరిధిలో లో గల మైనారిటీ గురుకుల పాఠశాలలో ఏసీబీ డీఎస్పి రమేష్ ఆధ్వర్యంలో పలు విభాగాఅధికారులతో సంయుక్తంగా శనివారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా పాఠశానిర్వహణ, విద్యా ప్రమాణాలు, భోజన సదుపాయాలు నాణ్యతనుపరిశీలించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి ఏమైనా సమస్యలు ఉన్నాయా, అని అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయుల హాజరు శాతాన్ని కూడా తనిఖీ చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా పాఠశాల నడుస్తుందా లేదా అని అధికారుల పనితీరును పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు, మంచి భోజనం వసతులు అందేలా కృషి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నెమలిపురి తండా పాఠశాల హెచ్ఎం గా గుడిపూడి

**కామేపల్లి, ఆగష్టు 30 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం నెమలిపురి తండా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఎల్ ఎఫ్ ఎల్ హెడ్మాస్టర్ గా గుడిపూడి శ్రీనివాస రావు శనివారం పదవి బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇదే మండలంలో 12 సంవత్స రాలు ఎస్జిటీగా ,పీఆర్టీయూ మండల అధ్యక్షుడు గా పనిచేసి గత సంవత్స రం జరిగిన బదిలీలలో ఖమ్మం అర్బన్ మండలం వెళ్ళటం జరిగింది.. మరల ఇటీవల ఉపాధ్యాయుల పదో న్నతులలో తిరిగి నెమలిపురి తండా పాఠశాలకు రావడం జరిగింది. ఈ సందర్భంగా గుడిపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో విద్యా ర్థుల విద్యాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

## పార్టీల నాయకులతో ఎంపీడీఓ సమావేశం



**కొణిజర్ల ఆగష్టు 30 ప్రభాత వార్త :**

స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధతలో ఎంపీడీవో ఉపేంద్రయ్య అధ్యక్షతన పలు పార్టీల నాయకులతో శనివారం సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్నికల సన్నద్ధతకై ఓటరు నమోదు, అభ్యంతరాలు పరిష్కారం కోసం ప్రభుత్వ ఉత్తర్వుల్లో భాగంగా గ్రామాల్లో వార్డుల వారీగా ఓటర్ లిస్టుల నమోదు, పోలింగ్ స్టేషన్ల వారీగా డ్రాఫ్ట్ పబ్లికేషన్ చేయడంతో పాటు వెబ్సైట్లో కూడా పెట్టడం జరిగిందని, తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ ఓటర్ నమోదు జాబితాలో మీ మీ పేరు ఉందో లేదో చూసుకొని ఏమైనా సవరణలు, అభ్యంతరాలు ఉంటే ఈ నెల 31 అనగా నేడు సాయంత్రం లోపు తెలపాలని, సెప్టెంబర్ 02న తుది ఓటర్ జాబితాను ప్రచురిస్తారని తెలిపారు.

# తులసమ్మ చెరువు మరమ్మత్తులు చేయాలి

**-సింగవరం పెద్దవాగు బ్రిడ్జి నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలి**

**-సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :** దుమ్ముగూడెం మండలంలో సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో నారాయణరావుపేట గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న తులసమ్మ చెరువు సందర్శన అనంతరం సంబంధిత ఇరిగేషన్ డిపార్ట్మెంట్ అధికారులను కలిసి వారికి ఈ సమస్యలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... పౌలురుపేట, గంగవరం, నారాయణరావుపేట గ్రామాలకు ఈ తులసమ్మ చెరువు మరమ్మతులు చేస్తే సుమారు 700 ఎకరాలు సాగులోకి వస్తాయని వెంటనే నిధులు కేటాయించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని, స్థానిక ప్రజాప్రతినిధులను డిమాండ్ చేశారు. అదేవిధంగా ఆ చెరువు అలుగు పక్కన మొన్న కురిసిన భారీ వర్షాలు కారణంగా గండి పడే అవకాశాలు కనిపిస్తున్నాయని అధికారులు వెంటనే స్పందించి ఆ గండిని మరమ్మత్తులు చేయించాలని అధికారులు దృష్టికి తీసుకొని వెళ్ళారు. ఫారెస్ట్ అధికారులు కూడా పర్మిషన్ ఇవ్వాలని ఎందుకంటే చెరువు ముందున్న



పొలాల నీటికి అటవీ హక్కుల గుర్తింపటం ప్రకారం హక్కు పత్రాలు వచ్చిన భూములే అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అంతేకాకుండా పంట పొలాలకు వెళుతున్న కాలువలు కూడా రిపేర్ లో ఉన్నాయని వాటిని కూడా బాగు చేయాలని సూచించారు. అదేవిధంగా సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు మాజీ డిసిసిబి చైర్మన్ ఎలమంచి రవికుమార్ మాట్లాడుతూ.. సింగవరం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న పెద్ద వాగు బ్రిడ్జికి నిధులు కేటాయించి వెంటనే పనులు పూర్తి చేయాలని, సుమారు 20 గ్రామాలకు ఈ రోడ్డు భద్రాచలం వెళ్లడానికి ఉపయోగపడుతుందని, ఎన్.లక్ష్మీపురం గ్రామానికి చెందిన ఆదివాసీలు ఈ వర్షాకాలంలో ఎటు పోవాలన్నా దారి లేక రోడ్డు లేక అనేక అవస్థలు పడుతున్నారని, ఎవరికైనా బాగా లేకపోతే కనీసం అంబులెన్స్ కూడా రావడానికి దారి లేదని వాపోయారు. అదే బ్రిడ్జిని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గత మూడు నెల క్రితం శంకుస్థాపన చేశారు కానీ ఇంతవరకు నిధులు ఉన్నాయో లేవో తెలియదు పనులు ప్రారంభించలేదని, ఇంతలోపే వర్షాకాలం వచ్చేసిందని ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యం వైఖరి విడనాడాలని భవిష్యత్తులో పనులు ప్రారంభించక పోతే పెద్ద ఎత్తున సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు చేపడతామని హెచ్చరిక చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కారం పుల్లయ్య, జిల్లా కమిటీ సభ్యులు యలమంచి వంశీకృష్ణ,కోర్స చిలకమ్మ, మండల కార్యదర్శి వర్గ సభ్యులు బొల్లి సత్యనారాయణ, పాపులూరిపేట శాఖ కార్యదర్శి మడివి అర్జున్, సరియం సీతారామయ్య, తూరుబాక శాఖ కార్యదర్శి బిల్లా ముత్యాలరావు, ముర్రం వెంకటేశ్వర్లు, కాక కామయ్య, పూజారి కామేశ్వరరావు, శీలం కన్నారావు, వేల్పుల సింగయ్య, మడకం వీరభద్రం, ఉబ్బ రాంబాబు, పాయం చంటి, ఇంకా తదితరులు పాల్గొన్నారు.




## జీకే యూత్ ఆధ్వర్యంలో ఘనంగా గణపతి ఉత్సవాలు



**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :** భద్రాచలం పట్టణంలోని పోలీసు స్టేషన్ ఎదురుగా గల గోపాలకృష్ణ సినిమా థియేటర్ ముందు జీకే యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి మంటపం వద్ద ఘనంగా ఉత్సవాలు జరుగుతున్నాయి. ఈ తరుణంలో శనివారం శ్రీకృష్ణుడికి పూజ చేసి ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువకులు ఉత్సాహంగా పాల్గొని ఉట్టి కొట్టారు. అదేవిధంగా మహిళలు విఘ్నేశ్వరుడి ముందు సామూహిక పూజల్లో పాల్గొన్నారు.



శనివారం జరిగిన పూజల్లో శ్రీకృష్ణుడి వేషం వేసుకున్న చిన్నారులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేయాలి


**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :** దుమ్ముగూడెం మండలం మండల కేంద్రమైన లక్ష్మీనరం కాంగ్రెస్ పార్టీ ఆఫీసు నందు స్థానిక సంస్థల సన్నాహక ముఖ్య కార్యకర్తల సమావేశం శనివారం నిర్వహించారు. మండల అధ్యక్షులు వీరమాచినేని ఆధ్వర్యంలో కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. రానున్న స్థానిక సంస్థల్లో మండలంలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పిటిసి గెలుచుకునే విధంగా ప్రతి గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేయాలని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజా పాలన గురించి వివరిస్తూ ప్రభుత్వంలో ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్లి ఎన్నికల్లో కాంగ్రెస్ మద్దతుదారులు గెలిచే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. పలు పంచాయతీల పరిధిలో కార్యకర్తలు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి పార్టీపరంగా



తీసుకోవాల్సిన చర్యల గురించి ఈ సమావేశంలో చర్చించారు. స్థానిక సమస్యలను ఎన్నికల్లో పార్టీ మద్దతు దారులుగా నిలబడి వారిని ఇప్పటినుంచి సన్నద్ధం చేస్తూ ప్రజల్లో తిరిగే విధంగా చర్య తీసుకోవాలని అన్నారు. మండల వ్యాప్తంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వీరయ్య పర్యటిస్తారని, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇంతకాలం కాంగ్రెస్ పార్టీకి కృషి చేసిన కార్యకర్తలను నాయకులుగాను ప్రజా ప్రతినిధిగాను గెలిపించుకోవాలని ,కాంగ్రెస్ పార్టీ విజయమే ధ్యేయంగా అన్ని ప్రయత్నాలు చేయాలని కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం మండల ఉపాధ్యక్షులు తెల్ల హరికృష్ణ నటరాజ స్వామి, జిల్లా మీడియా ఆన్ కమ్యూనికేషన్ చైర్మన్ కను బుద్ది దేవ, మండల మైనార్టీ సెల్ నాయకులు సయ్యద్ మున్నా, మండల కార్యదర్శి శ్రీధర్ గద్ద వెంకటేశ్వర్లు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిరప్ అప్పల్ రెడ్డి, మద్దిరామిరెడ్డి, తోటమాల సంగీతరావు, సందీప్ రెడ్డి,తిరుపతి, లింగయ్య, యూత్ కాంగ్రెస్ మండల కార్యదర్శి కొరస జంపన్న, కుంజ చంటి, కుసిన రవి, సోడి వెంకటనారాయణ, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ వాసం రామ్ కుమార్, దుర్గాప్రసాద్ శంకర్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## యాత్రికులు మర్చిపోయిన రింగ్, ఫోన్ అప్పగింత

**-అప్పగించిన గజ ఈతగాళ్ళ బృందం**



**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దర్శనార్థం శనివారం విచ్చేసిన యాత్రికులు ముందుగా గోదావరి స్నానమాచరిద్దామని గోదావరి వద్దకు వచ్చి ఆదమరుపులో తన ఫోన్, రింగ్ను మర్చిపోయారు. గోదావరి ఉధృత ప్రవాహం దృష్ట్యా అక్కడే గస్తీ



కాస్తున్న గజ ఈతగాళ్ళు రింగ్, ఫోన్ను గమనించి జాగ్రత్త చేశారు. మర్చిపోయిన వారు తిరిగి వచ్చి వెతకసాగగా గమనించిన గజ ఈతగాళ్ళు విషయం తెలుసుకుని, అవి వారివేనని నిర్ధారించుకుని అప్పగించారు. దీంతో సదరు యాత్రికులు హర్షం వ్యక్తం చేసి గజ ఈతగాళ్ళకు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకుందాం- ఎంపీడీవో నారాయణ

**-మూతబడిన పాఠశాలల పునఃప్రారంభం**



**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :** భద్రాచలం పట్టణంలో గల ఎంపీపీఎస్, ఏఎంసీ కాలనీ పాఠశాల గత నా లుగేళ్లుగా మూ తపడిన పాఠశాలలను జిల్లా ఉన్నతాధికారుల ఆదేశానుసారం మండల విద్యాశాఖ అధికారి రమ ఆధ్వర్యంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి నారాయణ ముఖ్య అతిథిగా విచ్చేసి చేతుల మీదుగా పునః ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల ను కాపాడుకోవాలని గుణాత్మక విద్యను బోధించే ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లో ఉంటారని వారి సేవలు వినియోగించుకోవడం ద్వారా విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలని కోరారు. అదేవిధంగా ఎంఈవో రమ మాట్లాడుతూ.. ఏఎంసీ కాలనీలోని పాఠశాలకు పూర్వ వైభవం తేవడానికి మండల విద్యాశాఖ నుంచి కృషి చేస్తామని, జిల్లా ఉన్నతాధికారులతో మాట్లాడి విద్యార్థులకు కావలసిన కనీస అవసరాలను ఏర్పాటు చేశామని, ఇంకనూ కావలసిన వసతులు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. తల్లిదండ్రులు, కాలనీవాసుల సహకారం, భాగస్వామ్యంతో పాఠశాలని అభివృద్ధి పరచాలని తల్లిదండ్రులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాల నర్సా రెడ్డి,ఎస్ఎంసి కొర్రాజుల కుట్ట కాంప్లెక్స్ ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ఆర్.వెంకటేశ్వర్లు, జగదీష్ కాలనీ ప్రధానోపాధ్యాయులు రాజా శ్రీనివాస్, ఉపాధ్యాయులు స్వాతి, ఆశాలత, సీఆర్పి రామకృష్ణ, కాలనీవాసులు సత్యవతి, జ్యోతి పాల్గొన్నారు.

## ఏజెన్సీలో ఆదివాసి మహిళలపై దాడి చేసిన గిరిజనేతరులను శిక్షించాలి



**చర్ల, ప్రభాతవార్త :** కొత్తగూడెం మండల కేంద్రం జి.ఎల్.నగర్ ఆదివాసీ మహిళాపై గిరిజనేతరుడు మొబైల్ షాప్ నిర్వాహకుడు దాడి చేయడాన్ని ఆదివాసీ సంఘాలు తీవ్రంగా ఖండిస్తున్నాయని ఆదివాసీ సంక్షేమ పరిషత్ చర్ల మండలం అధ్యక్షుడు కె.అభి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం గుర్తించిన 5 వ షెడ్యూల్ ప్రాంతం అయిన ఏజెన్సీ ప్రాంతంలో ప్రత్యేక ఏజెన్సీ చట్టాలు ఉన్నపటికీ చట్టాలకు విరుద్ధంగా బ్రతుకు దెరువు కోసం ఏజెన్సీలోకి వలసలు వచ్చిన గిరిజనేతరులు తిరిగి ఆదివాసీలపైనే దాడులు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.1/59,1/70, ఎల్టీఆర్ ( భూ బదలాయింపు నిషేధ చట్టం) పేసా 1996, ఆర్వోఎఫ్ఆర్ -2006, ఏజెన్సీలో వడ్డీ వ్యాపార నిషేధ చట్టం 1960 చట్టాలు అమలు చేయక పోవడం వల్లనే గిరిజనేతరులు దాడులకు తెగబడుతున్నారని,ప్రభుత్వం ఏజెన్సీ చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని, లేని యెడల ఆదివాసీలు నాన్ ట్రైబ్ గో బ్యాక్ నినాదం తో దశల వారి ఉద్యమానికి తిరుగు బాటు చేయక తప్పదని హెచ్చరించారు.ఏజెన్సీ గ్రామాల్లో ఉన్న ఆదివాసీలు ఏజెన్సీ ప్రాంత చట్టాలు హక్కుల పై అవగాహన ఎంతో అవసరమని, కాబట్టి హక్కులపై శ్రద్ధ వహించి ఉండాలని, ఆదివాసీ యువత గిరిజనేతరుల అక్రమాలను తిప్పి కొట్టాలని, భారత రాజ్యాంగం ఏజెన్సీ ప్రాంత ఆదివాసీల కోసం గుర్తించిన చట్టాలు హక్కులు అమలు కావాలంటే తిరుగు బాటు తప్పదని యువత అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు.

## పత్తి మొక్కలను పీకిన ఫారెస్ట్ అధికారులపై చర్య తీసుకోవాలి

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



గడ్డోరిగట్టు పర్ణశాల సెక్షన్, సౌత్ బీట్ నెంబర్ 58,59 లలో ఫారెస్ట్ అధికారుల దాష్టికాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎలమంచి వంశీకృష్ణ అన్నారు. 2006 అటవీ హక్కుల చట్టం ప్రకారం సాగులో ఉన్న మొక్కలను పీకకూడదనే చట్టాన్ని ఉల్లంఘిస్తూ మొక్కలు పీకేస్తున్న ఫారెస్ట్ అధికారులపై చర్య తీసుకోవాలని ఆయన కోరారు. గతంలో ఐటీడీఏ పీవోకి ఫిర్యాదు చేయగా ఆయన 30వ తారీకు జాయింట్ సర్వే చేయిస్తానని తెలిపారని, గోదావరి రావడం వల్ల సోమ,మంగళవారంలో సర్వే చేస్తామని తెలిపారు. ఈలోపే ఫారెస్ట్ అధికారులు ఉద్దేశపూర్వకంగా పదేపదే దాడులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయన తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే ఇంటికి కూత వేటు దూరంలో ఉన్న గిరిజనులపై పదేపదే ఫారెస్ట్ అధికారులు దాడి చేయడం దారుణమని అన్నారు. గిరిజనులను కొట్టడం, సాగులో ఉన్న మొక్కలను పీకటం, బెదిరింపులకు గురి చేయటం చేస్తున్న అధికారులపై తక్షణం చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మర్మం చంద్రయ్య, మీడియం భద్రయ్య, మడకం జోగ్గయ్య, సోడి రామారావు, కనితి రాజులు, మడకం సమ్మయ్య, కురసం గోపయ్య, మీడియం ముదిరాజు, పరిసిక మంగ వేణి, కనితి రాధా, ఇరకం దుర్గమ్మ, మడకం రాం భాయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వర్గీయ మాజీ మంత్రి కోనేరు నాగేశ్వరావు జయంతి వేడుకలు

చుంచుపల్లి, ఆగస్టు 30 – ప్రభాతవార్త:





మాజీ మంత్రి కోనేరు నాగేశ్వరరావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహజంచారు. మొదట పెనగడప లోని కోనేరు ఘాట్ వద్ద కోనేరు కాంశ్య విగ్రహంనికి పూలమాలలు వేసి నివాళులు అర్పించటం జరిగింది. అనంతరం కొత్తగూడెం క్లబ్ లో కోనేరు అభిమానులు ఏర్పాటు చేసినటువంటి కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించడం జరిగింది. అనంతరం ఎన్టీఆర్ సర్కిల్ వద్ద గల కోనేరు విగ్రహంకు పూలమాలలు వేసి కోనేరుకు నివాళులు అర్పించారు. అక్కడే కేక్ కట్ చేసి, అన్నదానం ప్రారంభించిన కోనేరు సత్యనారాయణ, కోనేరు పూర్ణ చందర్రావు. కోనేరు జయంతి వేడుకలులో భారీ ఎత్తున అభిమానులు, కాంగ్రెస్, తెలుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కంచర్ల చంద్రశేఖర్, మండె వీరహనుమంతరావు, రావి రాంబాబు, ఎస్కే మసూద్, పాల్, కోనేరు నాగేశ్వరరావు, ఆళ్ల మురళి, రజాక్, నల్లమల్ల వేణు, చింతా నాగరాజు, కొల్లు పద్మ, భావ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# ఘనంగా కోనేరు జయంతి వేడుకలు

కొత్తగూడెం టౌన్, ఆగస్టు 30 – ప్రభాతవార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెంలో గల కొత్తగూడెం క్లబ్ ఆవరణలో సత్యం స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు పొన్నెకంటి సంజీవరాజు ఆధ్వర్యంలో శనివారం మాజీ మంత్రి లయన్ కోనేరు నాగేశ్వరరావు 89వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది, ఈ కార్యక్రమానికి కోనేరు ట్రస్ట్ చైర్మన్, కొత్తగూడెం క్లబ్ కార్యదర్శి, కోనేరు పూర్ణచందర్రావు (పెద్దబాబు), కోనేరు ట్రస్ట్ వైస్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కోనేరు సత్యనారాయణ(చిన్ని) ముఖ్య అతిథులుగా పాల్గొని కోనేరు నాగేశ్వరరావు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కేక్ కట్ చేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించినారు. ఈ సందర్భంగా కోనేరు పూర్ణచందర్రావు మాట్లాడుతూ.... కొత్తగూడెం అభివృద్ధిలో కోనేరు నాగేశ్వరరావు కీలక పాత్ర పోషించారని, అన్న ఎన్టీ రామారావు ముఖ్య అనుచరుడిగా కొత్తగూడెంని అభివృద్ధి పథంలో నడిపించారని, రాజకీయంగానే కాక లయన్స్ క్లబ్ ద్వారా కూడా మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారని, వారు లేని లోటు తీర్చలేనిదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సత్యం స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు పొన్నెకంటి సంజీవరాజు, ఎస్. కె. మసూద్, అన్వర్, ప్రభాకర్, ప్రసాద్, బజాజ్ ప్రభాకర్, రిటైర్డ్ పోలీస్ అధికారి శివ, రావి రాంబాబు, యలమంచిలి శ్రీనివాస్, జర్నలిస్టు యూనియన్ నాయకులు సుధాకర్, బుగుల రవిగౌడ్, లయన్ కె నాగేశ్వరరావు, ఎండి అజీమ్, గోపయ్య, అభినవ్, కంచం నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# కేటిఆర్ పర్యటనను విజయవంతం చేయాలి..

## - ముఖ్య కార్యకర్తలతో రేగా, వనమా పిలుపు

కొత్తగూడెం టౌన్, ఆగస్టు 30 – ప్రభాతవార్త:



బీ ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సెప్టెంబర్ 10,11 న రెండు రోజుల పాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పర్యటించనున్నారనీ, ఈ పర్యటనను విజయవంతం చేయాలని పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వర రావు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శనివారం జిల్లా పార్టీ కార్యాలయంలో రేగ కాంతారావు, వనమా వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు కార్యకర్తలు చేపట్టాల్సిన పనులను, అభిప్రాయాలను అడిగి తెలుసుకొన్నారు. ఈ సందర్భంగా పలువురు కార్యకర్తలు తమ అభిప్రాయాలను నిక్కచ్చిగా తెలియజేశారు. పార్టీ కోసం కష్టపడుతున్న కార్యకర్తలను గుర్తించాలని, పార్టీ టికెట్‌పై గెలిచి తన వ్యక్తిగత అవసరాల కోసం పార్టీ మారిన వారిని మళ్ళీ తీసుకోవద్దని సూచించారు. పార్టీ కోసం పని చేస్తున్న వారిని గుర్తించి వారికి భరోసా నిచ్చే విధంగా తోడ్పాటునందించాలని కోరారు. కేటిఆర్ పర్యటన వల్ల పార్టీ బలోపేతం కావడంతో పాటు కార్యకర్తల్లో ఆత్మస్థైర్యం పెరుగుతుందని అన్నారు. పార్టీ బలోపేతం కోసం అధిష్టానం సూచనలతో కమిటీ లను నియమిస్తామని, ఎవరు ఆధైర్యపడాల్సిన పని లేదని ప్రతీ కార్యకర్తను తాము గుర్తించుకొని అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, మాజీ వార్డు కౌన్సిలర్లు, ఉద్యమకారులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గణేష్ నవరాత్రులు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి

## - టిపిసిసి జనరల్ సెక్రెటరీ నాగాసీతారాములు

కొత్తగూడెం టౌన్, ఆగస్టు 30 – ప్రభాతవార్త:

వినాయక నవరాత్రి ఉత్సవాలు ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని టిపిసిసి జనరల్ సెక్రెటరీ నాగ సీతారాములు కోరారు. కొత్తగూడెం పట్టణ పరిసర ప్రాంతాల్లో ఏర్పాటుచేసిన గణేష్ మండపాలను శుక్రవారం రాత్రి సందర్శించి అక్కడ కొలువై పూజలు అందుకుంటున్న గణ నాధులకు పూజలు చేశారు. స్వామివారి ఆశీర్వచనాలు అందచేసిన అనంతరం నాగా సీతారాములు ని మండప నిర్వాహకులు శాలువాలతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎన్ఎస్ఆర్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.





# డబ్ల్యూ బిజీ యూత్ ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా

కొత్తగూడెం టౌన్, ఆగస్టు 30 – ప్రభాతవార్త:



రైటర్‌బస్తీ గొల్లగూడెం త్రిమాత ఆలయ సమీపంలో డ బ్ల్యూ బిజీ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రుల మహోత్సవా ల సందర్భంగా నాలుగవ రోజు శనివారం హనుమాన్ చాలీసా పారాయణం వైభవంగా జరిగింది. ఓం శ్రీశ్రీశ్రీ హనుమాన్ సేవా సమితి కొత్తగూడెం ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా పఠనం ఆధ్యంతం దైవత్వం ఉట్టిపడేలా భజనలు చేశారు. ఈ సందర్భంగా సమితి వ్యవస్థాపకుడు మండల శ్రీను మాట్లాడుతూ... హనుమాన్ చాలీసా అనేది శ్రీ తులసీదాస్ రచించిన 40 పద్యాల స్తోత్రం, ఇది హనుమంతుడిని కీర్తిస్తుంది, దీనిని పఠించడం వల్ల శారీరక ఆరోగ్యం మెరుగుపడుతుంది అన్నారు. దుష్టశక్తుల భయం తొలగిపోతుందని, అన్ని రకాల బాధల నుండి ఉపశమనం లభిస్తుందని నమ్మకం అని స్పష్టం చేశారు. ఈ స్తోత్రాన్ని భక్తితో జపించడం ద్వారా హనుమంతుని అనుగ్రహం పొందవచ్చని తెలిపారు. ఇది ధైర్యం, జ్ఞానాన్ని ప్రసాదిస్తుందని పండితులు చెబుతారని పేర్కొన్నారు. హనుమాన్ చాలీసా పఠనం ప్రాముఖ్య త ప్రయోజనాలు వినాయక మండపాలలో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం వల్ల ప్రజల్లో, చిన్న పిల్లల్లో కమిటీ సభ్యుల్లో భక్తి భావం పెంపొందుతుంది అన్నారు. బస్తీవాసులు, కమిటీ సభ్యులు పెద్దఎత్తులో పాల్గొన్నారు.

# డీఎల్ఆర్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

## - లాభాల వాటాలో 5000 ఇచ్చిన ఇప్పించిన ఘనత ఐఎన్‌టీయూసీదే

రుద్రంపూర్, ఆగస్టు 30 – ప్రభాతవార్త:

డిఎల్ఆర్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఎల్లప్పుడు కృషి చేస్తానని కేజీఎం ఏరియా ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ అన్నారు. శనివారం జీకే ఓసిలో డిఎల్ఆర్ ఉద్యోగులను రజాక్ కలిశారు. వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని, సింగరేణి లాభాల వాటాలలో కాంట్రాక్టు ఉద్యోగులకు ఐదువేల రూపాయల ఇప్పించిన ఘనత ఐఎన్టీయూసీ దే అని గుర్తు చేశారు. ఇంకా మెరుగైన వాటా ఇప్పించేందుకు కృషి చేస్తానని, ఐ ఎన్ టి యు సి యూనియన్ కార్మికుల, ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపు కుమారస్వామి, భీముడు, పోశం శ్రీనివాస్, కాసర్ల సమ్మయ్య ఓన్లీ వసంత్ రవీందర్ లక్ష్మణ్ రాజు దుర్గా సింగ్, పిట్టశీను, ఎం. శీను, కుమారి, పెద్దక్క, లక్ష్మీ, అమృల్లా పాల్గొన్నారు.



# బి.సి.లకు 42 శాతం రిజర్వేషన్ బిల్లు అసెంబ్లీలో తీర్మానాన్ని స్వాగతిస్తున్నాం

కొత్తగూడెం టౌన్, ఆగస్టు 30 – ప్రభాతవార్త:

ఏజన్సీ ప్రాంతంలో స్థానిక సంస్థ ఎన్నికలలో యస్.సి.లకు 15 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని, జీ.ఓ.నెం.3 కొట్టివేసిన ఏజన్సీలో స్థానిక సంస్థల ఎన్నికల్లో యస్.సి. వర్గీకరణ అమలు చేయాలనీ ప్రభుత్వాన్ని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లు అసెంబ్లీలో తీర్మానాన్ని తాము స్వాగతిస్తున్నామని మాదిగ జే.ఏ.సి. రాష్ట్ర సెక్రటరీ మోదుగు జోగారావుఅన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని, కూలిలైన్ లో ముఖ్యనాయకుల సమావేశంలో మాదిగ జే.ఏ.సి.రాష్ట్ర సెక్రటరీ మోదుగు జోగారావు మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వం బి.సి.లకు 42 శాతం రిజర్వేషన్ అమలుకై రేపు అసెంబ్లీలో జరిగే తీర్మానాన్ని స్వాగతిస్తున్నామనితెలిపినారు. జీ.ఓ.నెం.3 కొట్టివేసిన ఏజన్సీ ప్రాంతంలో యస్.సి. లకు 15 శాతం రిజర్వేషన్ అమలు చేసి, యస్.సి. వర్గీకరణ ప్రకారం గ్రూప్ 1కు 1 , గ్రూప్ 2కు 9 , గ్రూప్ 3కు 5 స్థానిక సంస్థల ఎన్నికలలో అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని, సుప్రీం కోర్టు తీర్పును దేశంలో మొట్ట, మొదట యస్.సి. వర్గీకరణ అమలు చేసినతెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిని కోరారు. ఈ సమావేశంలో జి.కిరణ్, కె. మహేష్, భీమ్ రావు, పి.కుమార్ తదితరులు పాలుగోన్నారు.

# గణేష్ నవరాత్రి మహోత్సవాల సందర్భంగా అన్నదానం

**- పాల్గొన్న కొత్వాల శ్రీనివాసరావు**

పాల్వంచ టౌన్, ఆగస్టు 30 - ప్రభాతవార్త:





గణపతి నవరాత్రి మహోత్సవాల సందర్భంగా పాత పాల్వంచ తూర్పు బజార్ లో స్నేహ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద శనివారం సుమారు వెయ్యి మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వినాయక విగ్రహం వద్ద పూజలు నిర్వహించిన అనంతరం కొత్వాల అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు. వందలాది మంది మహిళలు, భక్తులు అన్న సంతర్పణలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కొత్వాల తోపాటు పాత పాల్వంచ మాజీ కౌన్సిలర్ కొత్వాల సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, స్నేహ యూత్ సభ్యులు, నిర్వాహకులు పసుపులేటి సంతోష్, యాటా రాఘవ, అక్కల వినీత్, మద్దోజు రవితేజ, సాయిరి దుర్గా ప్రసాద్, బోడ్డు బాను ప్రసాద్, పెనుగొండ వినోద్, యాట నర్సింహా, యాట లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కోసం చెప్పులను క్యూ లైన్‌లో పెట్టిన రైతులు...

**- యూరియా కోసం సొసైటీకి భారీగా తరలివచ్చిన రైతులు**

**- యూరియా లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేసిన రైతులు**

చంద్రుగొండ ప్రభాతవార్త:






చంద్రుగొండ మండలం గానుగపాడు సహకార సంఘం సొసైటీ కార్యాలయం ఎదురుగా రైతులు చెప్పులు క్యూ లైన్ లో పెట్టి ప్రభుత్వ తీరు పట్ల నిరసన వ్యక్తం చేసిన ఘటన మండలంలో చోటు చేసుకున్నది వివరాలకు వెళ్తే చంద్రుగొండ మండలం గానుగపాడు సహకార సంఘం సొసైటీ కార్యాలయానికి శనివారం వందల మంది రైతులు యూరియా కోసం ఉదయాన్నే చేరుకున్నారు వచ్చిన రైతులు అందరూ తమ చెప్పులను క్యూ లైన్ లో పెట్టి యూరియా కోసం వేచి ఉండగా.. ఉదయం కార్యాలయానికి వచ్చిన సిబ్బంది ప్రస్తుతానికి యూరియా 80 కట్టలు మాత్రమే ఉన్నాయని. మనిషికి ఒకటి చొప్పున ఇస్తామని చెప్పడంతో రైతులు ఒక్కసారిగా ఆగ్రహానికి గురయ్యారు. ముఖ్యంగా మండలంలో ఈ ప్రాంతం వ్యవసాయ పైనే రైతులు ఆధారపడి ఉంటారు. వీరందరికీ సరిపడా యూరియాని అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని రైతులు ఆరోపిస్తున్నారు. వందల మంది ఉండగా 80 బస్తాలు ఎలా సరిపోతాయి. 80 మందికి అయిపోయాక మిగతా వారి పరిస్థితి ఏంటి అని సిబ్బందిని నిలదీశారు.. దీంతో అక్కడ ఒక్కసారిగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో పోలీసులు సమాచారం చేరవేయడంతో రంగప్రవేశం చేసి అక్కడికి పోలీసులు చేరుకొని వచ్చిన రైతులను శాంతింప జేసే ప్రయత్నం చేశారు. అయినా కూడా రైతులు తమకు సరిపడా యూరియా కావాలని సొసైటీ కార్యాలయం ముందు కూర్చొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. తమ పంటలను ఎలా కాపాడుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే భారీ వర్షాల వల్ల పంట పొలాలకు చీడపీడలు వ్యాపించాయని సరైన సమయంలో యూరియా వెయ్యకపోతే పంటలు పూర్తిగా దెబ్బతింటాయని ఇప్పటికే లక్షల్లో పెట్టుబడులు పెట్టి అప్పుల ఊబిలోకి కూరుకు పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రైతులకు సరిపడా యూరియాను అందించాలని డిమాండ్ చేశారు. యూరియా కొరతపై సంబంధిత అధికారులను ప్రభాతవార్త సంప్రదించగా యూరియా కొరత అనే మాట కొంత వాస్తవము అయినా ఇప్పటికే గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం ఎక్కువగానే యూరియా రైతులకు అందించడం జరిగిందన్నారు ఇప్పటికే గానుగపాడు సొసైటీ ద్వారా 8000 నుండి 9000 యూరియా బస్తాలను రైతులకు అందించడం జరిగిందన్నారు ఇదే విషయాన్ని ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి వీలైనంతవరకు రైతులకు యూరియాని కొరత లేకుండా అందిస్తామన్నారు

# నేడు జరగబోయే బిఆర్ఎస్ పార్టీ సమావేశాన్ని జయప్రదం చేయండి

పాల్వంచ టౌన్, ఆగస్టు 30 - ప్రభాతవార్త:



బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు, మాజీ మంత్రివర్యులు కల్వకుంట్ల తారక రామారావు వచ్చే నెల 10 వ తేదిన కొత్తగూడెం నియోజకవర్గంలో పర్యటించనున్న నేపథ్యంలో ఆయన పర్యటనను విజయవంతం చేయడానికి పాల్వంచ పట్టణ, మండల బిఆర్ఎస్ పార్టీ సమావేశం ఆదివారం 31వ తేదిన మధ్యాహ్నం 3 గంటలకు పాల్వంచ భద్రాచలం రోడ్డులోని లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ హాల్‌లో ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడమైనది. ఈ సందర్భంగా శనివారం పాల్వంచలోని కొత్తగూడెం నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ బాధ్యులు వనమా వెంకటేశ్వరరావు నివాసంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సమావేశంలో మాజీ పాల్వంచ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కిలారు నాగేశ్వరరావు, పాల్వంచ పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంతపురి రాజు గౌడ్, పాల్వంచ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పూసల విశ్వనాథం, పాల్వంచ కోఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్‌లు మాట్లాడుతూ... కేటీఆర్ కొత్తగూడెం నియోజకవర్గ పర్యటన వచ్చేనెల 10 వ తేదీన ఉంటుందని, ఈ పర్యటనలో భాగంగా కొత్తగూడెం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కొత్తగూడెం నియోజకవర్గ నాయకులతో ఉదయం 11 గంటలకు సమావేశం ఉంటుందని, ఈ సమావేశాన్ని జయప్రదం చేయడంలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ కొత్తగూడెం నియోజకవర్గ భాధ్యులు వనమా వెంకటేశ్వరరావు అధ్యక్షతన రేపు పాల్వంచ పట్టణ, మండల బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు పాల్గొంటారని రేపు జరగబోయే ఈ సమావేశానికి పాల్వంచ పట్టణ, మండలంలోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కోఆపరేటివ్ సొసైటీ డైరెక్టర్లు, బిఆర్ఎస్ పార్టీ సానుభూతిపరులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని ఈ సమావేశాన్ని జయప్రదం చేయాలని ఈ సందర్భంగా అన్నారు. ఈ సమావేశంలో కిలారు నాగేశ్వరరావు, మంతపురి రాజుగౌడ్, పూసల విశ్వనాథం, కాంపెల్లి కనకేష్ పటేల్, ఎచ్చర్ల రమణమూర్తి నాయుడు, కనకాల బాలకృష్ణ, దాసరి నాగేశ్వరరావు, మడి సరస్వతి, ముగితే గురవయ్య, బట్టు మంజుల, దొడ్డి సురేష్, శీలం సమ్మయ్య గౌడ్, భూక్య చందు నాయక్, కాలేరు సింధు తపస్వి, గుండాల వెంకటనారాయణ, మడి ఈశ్వర్, యన్. వీరభద్రం, ఆర్ వి రమణ, కాలేరు అఖిల్ మహర్షి తదితరులు పాల్గొన్నారు.




# సింగరేణి లాభాల్లో కాంట్రాక్ట్ కార్మికులకు 20 వేలు బోనస్ ఇవ్వాలి...

**- సెప్టెంబర్ 12 ఛలో ప్రజా భవన్ కు వేలాదిగా కదిలి రావాలి**

కొత్తగూడెం టౌన్, ఆగస్టు 30 - ప్రభాతవార్త:



సింగరేణి వ్యాప్తంగా పనిచేస్తున్న 36 వేల మంది కాంట్రాక్టు కార్మికుల జీవితాలతో చెలగాట మాడుతున్న రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం వెంటనే కాంట్రాక్టు కార్మికులకు జీతాలు పెంచాలని వారి సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 12 న చలో ప్రజా భవన్ కు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కాంట్రాక్టు కార్మిక సంఘాల నేతలు పిలుపునిచ్చారు. జేఏసీ నాయకులు యాకూబ్ షా వలి , మల్లెల రామనాథం, భూక్య రమేష్, కందగట్ల సురేందర్, రవి మాట్లాడారు. శనివారం ఉదయం నుండి సాయంత్ర వరకు సింగరేణి ఏరియా , కార్పోరేట్ పని ప్రాంతాలలో కార్మికుల వద్ద విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. గత అనేక సంవత్సరాల నుండి కల్లబొల్లి మాటలు చెబుతూ కాంటాక్ట్ కార్మికులకు అన్యాయం చేస్తున్న పద్ధతిని వ్యతిరేకిస్తూ కాంట్రాక్టు కార్మికులకు వెంటనే కనీస వేతనం 26,000 అమలు చేయాలని డిమాండ్ చేశారు. సింగరేణి లాభాల్లో ఉందని ప్రకటించిన సింగరేణి యాజమాన్యం వెంటనే సింగరేణి అభివృద్ధిలో భాగస్వాములు అవుతున్న కాంట్రాక్టు కార్మికులకి ఈ లాభాల బోనస్ లో ప్రతి కార్మికుడికి 20,000 చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 22 ని అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సింగరేణి యాజమాన్యాన్ని కోరారు. కనీస వేతనాల అమలు సుప్రీంకోర్టు ఉత్తర్వులు ఉన్నప్పటికీ బుట్ట దాఖలు చేసే విధంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఏమీ పట్టనట్టుగా వివరిస్తున్నారని విమర్శించారు. సింగరేణి కాంట్రాక్టు కార్మికులు చేస్తున్న శ్రమ వల్లనే సింగరేణి సంస్థ రక్షించబడుతుందని అభివృద్ధి బాటలో నడుస్తుందని పర్మినెంట్ కార్మికులతో సమానంగా పనిచేస్తున్న సింగరేణి కాంట్రాక్టు కార్మికుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చూస్తూ ఉండమని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ నాయకులు గూగులోత్ సక్రాం, బంగి, రాణి, పద్మ, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏరియా వర్క్ షాప్ నందు సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయాలి

కొత్తగూడెం టౌన్, ఆగస్టు 30 - ప్రభాతవార్త:



కొత్తగూడెం ఏరియాలో వర్క్ షాప్ నందు వర్క్ షాప్ డిజిఎం ఈ అండ్ ఏంటి శ్రీకాంత్, ఆధ్వర్యంలో శనివారం సేఫ్టీ కమిటీ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది . అందులో భాగంగా ఏరియాలో ఉన్నత త్రీ ఇంక్లైన్ ఎలక్ట్రికల్ సబ్స్టేషన్ ఫిల్టర్ బెడ్ ను సేఫ్టీ కమిటీ, సభ్యులు పర్యవేక్షించారు, త్రీ ఇంక్లైన్లో పాత సబ్స్టేషన్ రూమ్ శిథిల అవస్థలో ఉన్నందువలన కొత్త సబ్ స్టేషన్ రూమ్ నిర్మించడం జరిగింది. కొత్త రూమ్ లోకి ఎక్విప్మెంట్ షిఫ్ట్ చేశారు, అందులోనూ పాత సబ్స్టేషన్ రూమ్ లో డిస్మెంటల్ చేయవలసిన అవసరం ఉంది, అలాగే సబ్స్టేషన్ చుట్టూ మెస్ ఏర్పాటు చేయాలి వర్క్ షాప్ కొత్తగా ఏర్పాటు చేయడం వలన ఫస్ట్ రూమ్, నిర్మించాలన్నారు, వర్క్ షాప్ లో ఎండ వర్షం వచ్చినప్పుడు ఉద్యోగులు మాస్టర్ చెప్పేటప్పుడు, ఇబ్బంది అవుతున్నందున మాన్వే ముందు షెడ్డు నిర్మించాలన్నారు.

# 13న మెగా లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

**- సన్నాహక సమావేశంలో జడ్జి**

**మధిర ఆగస్టు 30 ప్రభాతవార్త :**
క్షణికావేశంలో జరిగిన తప్పులను రాజీ మార్గంలో పరిష్కరించుకొని సంతోషమైన వాతావరణాన్ని కల్పించుకునేందుకు గాను సెప్టెంబర్ 13న నిర్వహించనున్న జాతీయ మెగా లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని మధిర సీనియర్ సివిల్ జడ్జ్ ఎన్ ప్రశాంతి కోరారు. శనివారం కోర్టు హాలులో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వేముల దీప్తి తో కలిసి నిర్వహించిన సన్నాహక సమావేశానికి సబ్ డివిజన్ పరిధిలోని పోలీసు అధికారులు ఎక్సైజ్ అధికారులు న్యాయవాదులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్యాయమూర్తులు మాట్లాడుతూ సెప్టెంబర్ 13 వ తేదీన జరుగనున్న మెగా లోక్ అదాలత్ విజయవంతంగా నిర్వహించేందుకు పోలీసు సిబ్బంది, ఎక్సైజ్ అధికారులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది అందరూ సమన్వయంతో పనిచేయాలని న్యాయమూర్తులు సూచించారు. అదేవిధంగా చిన్న చిన్న నేరాలు చోరీ కేసులు, క్షణిక ఆవేశం తో జరిగిన పోలీసు రికార్డులలో నమోదైన కేసుల విషయంలో పోలీస్ సిబ్బంది ప్రత్యేక



దృష్టి పెట్టి కేసులు రాజీకి ప్రయత్నం చేయాలని సూచించారు.ప్రజల న్యాయ వివాదాలు త్వరగా పరిష్కారం అయ్యేందుకు మెగా లోక్ అదాలత్ ఒక ప్రధాన వేదికగా నిలుస్తుందని గౌరవ న్యాయమూర్తులు పేర్కొన్నారు. ఈ సమావేశంలో ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి అబ్రహం, ఏపీపీ జన్ను భద్రయ్య మధిర రూరల్ పట్టణ సిఐలు డీ. మధు, డీ. రమేశ్, మధిర సర్కిల్ పరిధిలోని ఎస్ఐలు లక్ష్మి భార్గవి, రమేశ్, వెంకన్న, తల్లాడ వైరా ఎస్సైలు వెంకటేశ్ కృష్ణ, రామారావు , సి. జనార్దన్ రెడ్డి, మధిర వైరా ఎక్సైజ్ సర్కిల్ శాఖల అధికారులు సాయి రామ్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు బి. పుల్లారావు, వాసంశెట్టి కొటేశ్వరరావు , రామరాజు, వి. మాధురి తేజ కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది ఈ సమావేశంలో పాల్గొని అవసరమైన సహకారం అందించనున్నట్లు హామీ ఇచ్చారు.

# ప్రతి పౌరుడు స్వచ్ఛంద సేవ, సామాజిక కార్యక్రమాలలో పాల్గొనాలి

**- జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ జోనాతాన్ బాబు**



**బోనకల్, ప్రభాతవార్త:** స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈరోజు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఇన్చార్జ్ ప్రిన్సిపల్ జోనతాన్ బాబు అధ్యక్షతన హెల్ప్ ప్రోగ్రామ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఖమ్మం డిస్ట్రిక్ హెల్ప్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కరుణాకర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థిలు తయేక గోల్ ను నిర్ధారించుకోవాలని ఆగోలుకు అనుగుణంగా కష్టపడి క్రమశిక్షణతో ఆగోల్ ను



రీచ్ కావాలని గోల్ కూడా చిన్న గోల్డ్ నుంచి పెద్ద గోల్ కి వెళ్లే విధంగా దృక్పల్పంతో విద్యార్థులు తయారీ కావాలని తెలియజేశారు. హరితహారం లో భాగంగా కళాశాలలో మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్పిఓ అంతోటి.తిరుపతి రావు, లైబ్రరీయన్ మోహన్ అధ్యాపకులు రాజేంద్ర కుమార్, లక్ష్మీకాంత, పద్మావతి, రామకృష్ణ, రాజేందర్, ప్రేమ్ కుమార్ రెడ్డి, ఎయుఎం కృష్ణ, ఆఫీస్ సిబ్బంది మదర్, జస్వంత్, బుజ్జమ్మ, అరుణ విద్యార్థులు పాల్గొన్నారు.

# మండల పరిషత్ కార్యాలయంలో అఖిలపక్ష పార్టీలతో స్థానిక ఎన్నికలపై సమావేశం

**- ఎంపీడీవో రమాదేవి**

**బోనకల్, ప్రభాతవార్త :**
స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు స్థానిక సంస్థల ఎన్నికలపై రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటర్ల జాబితాలో డబల్ పేర్లు వచ్చి ఉంటే వాటిని చేర్పులు మార్పులు చేయాలని మండల పరిషత్ కార్యాలయంలో అఖిలపక్ష పార్టీలతో సన్నాక సమావేశం లో రాజకీయ పార్టీల నాయకులు సూచించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి రమాదేవి మాట్లాడుతూ బోనకల్ మండల ఉన్న 22 గ్రామపంచాయతీలో ఎలక్ట్రోల్ రూల్స్ ను అన్ని పార్టీల నాయకులు శున్నంగా



పరిశీలించి తమ దృష్టికి తేవాలని సూచించారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు. సిపిఎం మండల కార్యదర్శి సురేష్. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గాలి దుర్గారావు. టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మల్లికార్జున్ రావు. తదితర నాయకులు పాల్గొన్నారు.

# నర్సరీ పరిశీలించిన అసిస్టెంట్ కలెక్టర్ సౌరబ్ శర్మ

**సారపాక,ఆగస్టు31, ప్రభాతవార్త:**
బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక పంచాయతీలో ఉన్నటువంటి నర్సరీని శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ సౌరబ్ శర్మ పర్యటించి పలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. నర్సరీ లో పెంచిన మొక్కలుపై రకాలు ఎలా పంపిణీ చేస్తున్నారు, ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి సంరక్షిస్తున్నారు లేదా అన్న విషయాలను అడిగి తెలుసుకున్నారు. నర్సరీలో మొక్కలు పెంపకంపై ప్రత్యేక శ్రద్ధ తో ఎన్ఆర్ఈజీఎస్ ఉపాధి



హామీ కూలీలు ద్వారా నడిపిస్తున్నారా ఎంతమంది కూలీలు ఎన్ని వేల మొక్కలకు పని చేయాలి పని దినాలను అడిగి తెలుసుకున్నారు. నర్సరీ పై సంబంధిత ఈవో మహేష్ ను పూర్తిస్థాయిలో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# బీజేపీ నేతల అరెస్టు

**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :** బీహార్లో రాహుల్ గాంధీ పర్యటనలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తల్లి గారిపై చేసిన అనుచిత వాఖ్యాలు చేసిన కారణంగా భారతీయ జనతా పార్టీ భద్రాచల మండల కమిటీ ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్లో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేసే కార్యక్రమం తలబెట్టారు. కాగా పట్టణంలో శాంతిభద్రతల



దృష్ట్యా పోలీసులు జోక్యం చేసుకుని బీజేపీ నేతలు అదుపులోకి తీసుకున్నారు. అరెస్టు అయిన వారిలో జిల్లా ఉపాధ్యక్షులు పసుమర్తి సతీష్, మండల అధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్, సీనియర్ నాయకులు మునిశెట్టి రామ్మోహన్ రావు, దేవరపల్లి వెంకటేశ్వరరావు, మండల ఉపాధ్యక్షులు షేర్ శ్రీనివాస్ రావు, ముత్యాల చంద్రశేఖర్ పాల్గొన్నారు.




# ఓటర్ లిస్ట్ అభ్యంతరాలపై అఖిలపక్ష నాయకులతో సమావేశం

**ఎర్రుపాలెం, ఆగస్టు 30 ప్రభాతవార్త:**



త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఓటర్ లిస్ట్ జాబితాపై అఖిలపక్ష నాయకులతో ఎంపీడీవో కార్యాలయంలో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో బి సురేందర్ మాట్లాడుతూ ప్రతి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఓటర్ జాబితాను ప్రదర్శించినట్లు తెలిపారు.దీనిపై అభ్యంతరాలు ఉంటే వెంటనే సంబంధిత గ్రామపంచాయతీ కార్యదర్శులకు మరియు ఎంపీడీవో కార్యాలయంలో ఫిర్యాదు చేయవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీ గంధం శ్రీలక్ష్మి,మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, నాయకులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, యన్నం శ్రీనివాసరెడ్డి, మద్దాల ప్రభాకర్ రావు, దివ్వెల వీరయ్య, కొమ్మినేని కృష్ణారావు,గోను రామారావు,శ్రీకాంత్ రెడ్డి, పంబి సాంబశివరావు, అనుమోలు కృష్ణారావు, మూల్పూరి శ్రీనివాసరావు, శీలం శ్రీనివాసరెడ్డి,కత్తి రవి, శీలం వెంకటరామిరెడ్డి, కంచర్ల వెంకట నరసయ్య, షేక్ ఇస్మాయిల్, తదితర నాయకులు హాజరయ్యారు.

# సిపిఎస్ రద్దు పై ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి

**- పీఆర్టీయూ ఆధ్వర్యంలో మధిరలో భారీ బైక్ ర్యాలీ**

**మధిర ఆగస్టు 30 ప్రభాతవార్త :**
కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ రద్దు పై ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేస్తూ పిఆర్టియు ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో శనివారం పట్టణంలో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షుడు కట్టా శేఖర్ రావు మాట్లాడుతూ,2004 సెప్టెంబర్ 1 నుండి దేశవ్యాప్తంగా నూతన పెన్షన్ విధానం అమల్లోకి వచ్చిందని ఈ నూతన పెన్షన్ విధానం ఉపాధ్యాయులు ఉద్యోగులకు శరాఘాతంగా మారిందని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోకుంటే భవిష్యత్తులో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామన్నారు. ప్రభుత్వానికి ఉపాధ్యాయుల నిరసనను తెలిపేందుకు సెప్టెంబర్ 1 హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద జరిగే భారీ ధర్నాను నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి పాల్గొననున్నారని, పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ రంగారావు జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఆర్ బ్రహ్మారెడ్డి పేర్కొన్నారు మధిర మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చిలుకూరి సత్యనారాయణరెడ్డి పోలె సుధాకర్ ఎర్రుపాలెం మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మదన్మోహన్ రెడ్డి బాబురావు నాయకత్వం వహించగా ఉపాధ్యాయులు,మహిళా ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో ర్యాలీలో పాల్గొన్నారు.



# 356 మంది ఎన్‌సిడబల్యూఏ ఉద్యోగులకు రేపు క్యాడర్‌స్కీం పదోన్నతి పత్రాల అందజేత

**కొత్తగూడెం, ఆగస్టు 30 – ప్రభాతవార్త:**

సింగరేణి సంస్థ లో ఎన్‌సిడబల్యూఏ ఉద్యోగులకు 3 పద్దతులలో పదోన్నతులు లభిస్తాయి. వాటిలో 1. ఖాళీలు భర్తీచేసినప్పుడు. 2. సర్వీస్ లింక్డ్(ఎస్‌ఎల్‌పీ) పదోన్నతులు. 3. క్యాడర్ స్కీమ్ పథకాలు ఈ విధానాల ప్రకారం ఎన్‌సిడబల్యూఏ ఉద్యోగులకు వారి అర్హత ప్రకారం ఈ ఏడాది సెప్టెంబర్ 1వ తేదీ నాడే అందవలసిన క్యాడర్ స్కీం పదోన్నతి పత్రాలనుఎలాంటి జాప్యం లేకుండా గడువుతేది నాడే అందజేయాలని సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్, డైరక్టర్(పా) గౌతమ్ పొట్రులు ఆదేశించారు. వారి ఆదేశాల మేరకు ఎటువంటి జాప్యం లేకుండా నిర్ణీత గడువు తేదీ నాడే సోమవారం నాడు సంస్థ వ్యాప్తముగా అర్హతగల 356 మంది ఎన్‌సిడబల్యూఏ ఉద్యోగులకు పదోన్నతి పత్రాలు అందజేయబడునని జనరల్ మేనేజర్(పర్సనల్) ఐఆర్ పిఎం కవితా నాయుడు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఏరియాల వారీగా పదోన్నతి పత్రాలు పొందే ఎన్‌సిడబల్యూఏ ఉద్యోగులు కార్పొరేట్ 31 మంది, కొత్తగూడెం ఏరియాలో 35 మంది, ఇల్లందు ఏరియాలో 13 మంది, మణుగూరు ఏరియాలో 26 మంది, ఆర్‌జి1 ఏరియాలో 26మంది, ఆర్‌జి2 ఏరియాలో 41 మంది, ఆర్‌జి3 ఏరియాలో 16 మంది, భూపాలపల్లి ఏరియాలో 42 మంది, శ్రీరాంపూర్ ఏరియాలో 68 మంది, మందమర్రి ఏరియాలో



40 మంది, బెల్లంపల్లి ఏరియాలో 11 మంది, ఎస్టిపిపిలో 7 మంది కలిపి మొత్తం 356 మందికి ఈ పదోన్నతి పత్రాలు అందజేయనున్నారు.

# శిక్షణ పొందిన పశువైద్యాధికారులతో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సమావేశం





**కొత్తగూడెం, ఆగస్టు 30 – ప్రభాతవార్త:**

జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధ్యక్షతన శనివారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో సీఐఆర్‌జీ మక్దూం లో శిక్షణ పొందిన పశువైద్యాధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా, జిల్లా పశువైద్య, పశుసంవర్ధక శాఖాధికారి డాక్టర్ ఎం. వెంకటేశ్వర్లు, ఉత్తరప్రదేశ్ రాష్ట్రం మత్తుర సమీపంలో సీఐఆర్‌జీ మక్దూం లో మేకల పెంపకం, మేకపాలు, వాటి ఉత్పత్తుల తయారీపై శిక్షణ పొందిన ముగ్గురు పశువైద్యాధికారులు పాల్గొన్నారు.సమావేశంలో శాస్త్రీయ పద్ధతిలో మేకల పెంపకం, స్థానిక మేక జాతుల అభివృద్ధి, కృత్రిమ గర్భధారణ, మెరుగైన విత్తనపు పోతుల లభ్యత, పశుగ్రాస రకాలు, దాణా మిశ్రమ పదార్థాల లభ్యత, సమయానుకూల ఆరోగ్య పరిరక్షణ చర్యలు వంటి అంశాలను చర్చించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల్లో మేకల పెంపకందారులకు అవగాహన కల్పించడం, షెడ్డు నిర్వహణ, పశుగ్రాస ఉత్పత్తి, అధిక మాంసకృతులు కలిగిన ఆహారం అందించడం, స్థానిక మేకల జాతుల జన్యు అభివృద్ధి వంటి అంశాలను పైలెట్ ప్రాజెక్టుగా ఒక గ్రామం నుంచి ఇద్దరు ఔత్సాహిక పశుపోషక రైతుల ద్వారా అమలు చేయడానికి ప్రణాళిక సిద్ధం చేసి తదుపరి సమావేశానికి సమర్పించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ జి. ఆనందరావు (ప్రాథమిక పశువైద్య కేంద్రం, రామవరం), డాక్టర్ సిహెచ్. బాలకృష్ణ (ప్రాథమిక పశువైద్య కేంద్రం, సారపాక), డాక్టర్ వి. సంతోష్ (ప్రాథమిక పశువైద్య కేంద్రం, చంద్రుగొండ) పాల్గొన్నారు.

# దివ్యాంగులు అంటే ప్రత్యేక సామర్థ్యాలు కలవారు...

**- జిల్లా కలెక్టర్ శ్రీ జితేష్ వి. పాటిల్**

**కొత్తగూడెం, ఆగస్టు 30 – ప్రభాతవార్త:**

సమగ్ర శిక్ష, ఆలింకో ఆధ్వర్యంలో 18 సంవత్సరాల లోపు దివ్యాంగుల కొరకు నిర్వహించబడుతున్న ప్రత్యేక నిర్ధారణ శిబిరాన్ని గౌరవ జిల్లా కలెక్టర్ శనివారం జెడ్పీహెచ్‌ఎస్ ఆనందఖని, కొత్తగూడెం నందు సందర్శించారు.దివ్యాంగ బాలలను, తల్లిదండ్రులను ఉద్దేశించి గౌరవ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... దివ్యాంగులు అంటే ఏదో అవయవాలు లోపం ఉన్నవారు కాదని, ప్రతి ఒక్క దివ్యాంగుడిలో కచ్చితంగా ఏదో ఒక ప్రత్యేక సామర్థం ఉంటుందని ఆ సామర్థ్యాలను గుర్తించి, వారిని భవిష్యత్తులో రాణించేలా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కృషి చేయాలని సూచించారు. మూడు రోజులపాటు జిల్లా స్థాయిలో నిర్వహిస్తున్న ఈ దివ్యాంగుల శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని ఉచితంగా ప్రభుత్వం నుండి పరికరాలు ఉపకరణాలు పొందాలని తెలియజేశారు.ప్రభుత్వం ప్రత్యేక శ్రద్దతో జిల్లాలోని 17 మండలాలకు గాను, దివ్యాంగులు విద్యను అభ్యసించే నూతన భవిత కేంద్రాలను నిర్మించడం జరుగుతుందని, అదేవిధంగా పాత భవనాలకు రిపేర్లు, టాయిలెట్లకు రిపేర్లు, సాధారణ పాఠశాలలో కూడా దివ్యాంగులకు సంబంధించిన నూతన టాయిలెట్ల నిర్మాణం జరగడం ద్వారా దివ్యాంగులలో ఆత్మస్థైర్యం పెరుగుతుందని, వారు పై చదువుల్లో మరింత రాణించడానికి ఇది ఎంతగానో దోహదపడుతుందని అన్నారు.అసిస్టెంట్ కలెక్టర్ (ట్రైని) సౌరబ్ శర్మ మాట్లాడుతూ... దివ్యాంగులు వైకల్యం ఉంది అని బాధపడకుండా సంకల్పంతో ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. దివ్యాంగుల కొరకు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను, అవకాశాలను వారు జరగనున్న దివ్యాంగుల శిబిరాన్ని అర్హులైన బాలలు అందరూ కూడా సద్వినియోగపరచుకోవాలని, ఈ శిబిరం ద్వారా దివ్యాంగులందరూ పరికరాలు ఉపకరణాలు పొందే మంచి అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమ్మిళిత విద్యా కోఆర్డినేటర్, ఎస్. కె. సైదులు, ప్లానింగ్ కోఆర్డినేటర్ ఎన్. సతీష్ కుమార్, ఎకాడమిక్ మోనిటరింగ్ అధికారి ఏ. నాగరాజు శేఖర్,




సద్వినియోగపరుచుకోవాలని, ముఖ్యంగా సాధారణ విద్యార్థుల వలె దివ్యాంగులు కూడా ప్రత్యేక విద్యను అభ్యసించి ఉన్నత స్థానాలకు ఎదగాలని సూచించారు.జిల్లా విద్యాధికారి బి.నాగలక్ష్మి మాట్లాడుతూ... ఈ నెల 30, వచ్చేనెల 1,2 తేదీల్లో ఈ మూడు రోజులు ఆలింకో డాక్టర్స్ ప్రియా శర్మ, వికాస్, ప్రధానోపాధ్యాయులు మంగీలాల్, ఉపాధ్యాయులు చెన్ను సురేష్ బాబు, శ్యామల, నాగేశ్వరరావు, సీఈఆర్‌టీ శ్రీరామ్, సిద్దయ్య, సంతోష్, కనకదుర్గ సతీష్ టెక్నికల్ ఆపరేటర్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో అధికారుల సహపంక్తి భోజనం

**-వార్త ఎఫెక్ట్**

**సారపాక, ఆగస్టు31, ప్రభాతవార్త:**



బూర్గం పహాడ్ మండల పరిధిలోని సారపాక ప్రభుత్వ పాఠశాలలో శనివారం మండల తాసిల్దార్ కె ఆర్ కె వి ప్రసాద్, ఎంఈఓ యదు సింహరాజు లు పర్యవేక్షించి మధ్యాహ్న భోజనం పిల్లలు ఉపాధ్యాయులతో కూర్చొని సహ పంక్తి భోజనం చేశారు. శనివారం ప్రభాత వార్త లో వచ్చిన "కుళ్ళిన గుడ్లతో మధ్యాహ్న భోజనం "అనే కథనం కు స్పందిస్తూ భోజనాలను దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు పట్ల మధ్యాహ్నం భోజనం విషయంలో మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందించాలని ఎలాంటి నాణ్యత లోపించిన సరుకులు పాడైపోయిన కూరగాయలు కుళ్ళినగుడ్లు వాడినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజన విషయంలో అలసత్వం వహిస్తే చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా ఉందని గుర్తు చేశారు. మధ్యాహ్న భోజన సమయంలో ఏ రోజైనా తప్పకుండా ఆకస్మిక తనిఖీలు ఉంటాయని గుర్తుంచుకొని పిల్లల ఆరోగ్యం పట్ల మధ్యాహ్న భోజన విషయంలో ఉపాధ్యాయుల పర్యవేక్షణ తప్పకుండా ఉండాలని ప్రభుత్వ పాఠశాలలో అన్ని రంగాలలో విద్యార్థులు రాణించేలా చూసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఆర్ ఐ నరసింహారావు, రెవిన్యూ సిబ్బంది ఉన్నారు.

# టిఎల్‌ఎం మేళ ద్వారా ఉపాధ్యాయుల ప్రతిభకు దిక్సూచి

**-ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

గిరిజన విద్యార్థినీ విద్యార్థులకు పాఠ్యాంశాలలోని బేసిక్స్ సులభంగా నేర్చుకునేందుకు వీలుగా బోధనా పద్ధతులకు ఉపయోగపడటానికి టిఎల్‌ఎం మేళ ద్వారా ఉపాధ్యాయుల ప్రతిభకు దిక్సూచిగా పనిచేస్తాయని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. శనివారం దుమ్ముగూడెం మండలం రేగుబల్లి2 గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో ఏర్పాటుచేసిన టిఎల్‌ఎం మేళాను ఆయన ప్రారంభించారు. ఉపాధ్యాయులు వివిధ రకాల ఆకృతులతో తయారుచేసిన చిత్రాలను ఆయన పరిశీలించిన అనంతరం ఏర్పాటుచేసిన కార్యక్రమంను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ భద్రాచలం డివిజన్ పరిధిలోని 81 పాఠశాలలో పనిచేయుచున్న 101 మంది టీచర్లు వివిధ రకాల ఆకృతులతో తెలుగు, గణితం, ఇంగ్లీష్ సంబంధించిన చిత్రాలు విద్యార్థులకు బేసిక్స్ సులభమైన పద్ధతిలో అర్థం చేసుకునే విధంగా తయారు చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు రూపొందించిన సృజనాత్మక బోధన అభ్యాస సామాగ్రి ఈ మేళా యందు ప్రత్యేక ఆకర్షణంగా నిలిచిందని, విద్యార్థినీ విద్యార్థులు వివిధ అంశాలను నేర్చుకునే వీలుగా రూపొందించిన అభ్యాసన పద్ధతులు సులభమైన రీతిలో అర్థమయ్యేందుకు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ఇలాంటి మేలాల ద్వారా ఉపాధ్యాయులలో దాగివున్న ప్రతిభా పాటవాలను వెలికితీయడమే కాకుండా నూతన అంశాలు విద్యార్థులకు తెలిసే విధంగా ఎంతో ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు నెగ్గుకు రావాలంటే అధునాతనమైన ప్రతి అంశాలను క్షుణ్ణంగా నేర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ప్రస్తుతం మూడు డివిజన్లలో ఇటువంటి మేళాలు నిర్వహిస్తున్నామని మూడు డివిజన్లో ఉత్తమంగా ఎంపికైన సృజనాత్మక చిత్రాలను వచ్చే నెల 9వ తారీఖు నాడు ఐటీడీఏ లెవెల్లో టిఎల్‌ఎం మేల నిర్వహించి ఉత్తమమైన చిత్రాలను ఎంపిక చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఏసీఎంవో



రమేష్, ఏ టి డి వో అశోక్ కుమార్, పాఠశాల హెచ్‌ఎం సావిత్రి వివిధ పాఠశాల నుండి వచ్చిన ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను వెంటనే అప్పగించాలి

**- ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు**

**- జర్నలిస్టులకు కేటాయించిన ఇళ్ల స్థలాలను పరిశీలించిన జర్నలిస్టుల బృందం**

ఖమ్మం ఆగస్టు 30, ప్రభాతవార్త :





ఖమ్మం జర్నలిస్టులకు కేటాయించిన 23.02 ఎకరాల ఇళ్ల స్థలాలను ప్రభుత్వం వెంటనే జర్నలిస్టులకు అప్పగించాలని, క్యాబినెట్ ఆమోదం పొంది, జీవో జారీ చేసి దాదాపు రెండు సంవత్సరాలు గడుస్తున్నా కూడా ఇంతవరకు జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించలేకపోవడం బాధాకరమని ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు ఆవేదన వ్యక్తం చేశారు. ఖమ్మం లోని ఎస్ ఆర్ గార్డెన్ సమీపంలోని ఎన్ఎస్ పి కాల్వకట్టపై జర్నలిస్టులకు 23.02 ఎకరాల స్థలాన్ని కేటాయిస్తున్నట్లు గత ప్రభుత్వం ప్రకటించింది. ఇటీవల ఆస్థలంలోని కొంత భాగంలో అధికారులు ఫెన్సింగ్ చేసి మొక్కలను నాటారు. కొందరు అక్రమార్కులు గుట్టు చప్పుడు కాకుండా విలువైన గ్రావెల్స్ ను తరలిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న జర్నలిస్టుల బృందం శనివారం జర్నలిస్టులకు కేటాయించిన స్థలాలను పరిశీలించారు. అనేక అడ్డంకులు సృష్టిస్తూ జర్నలిస్టుల స్థలాలను సైతం ఇతరులకు కట్టబెట్టే వ్యవహారాన్ని తక్షణమే విరమించుకోవాలని, కాలయాపన చేయకుండా స్థానిక సంస్థలు ఎన్నికల కంటే ముందే జర్నలిస్టులకు వెంటనే ఇళ్ల స్థలాలను అప్పగించాలని రమేష్ బాబు విజ్ఞప్తి చేశారు. ఇళ్ల స్థలాల సమస్య పరిష్కారానికి జర్నలిస్టులు అంతా ఐక్యంగా కలిసి ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యూ జే (టి జే ఎఫ్) ప్రెస్ క్లబ్ కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి, ఉపాధ్యక్షులు ముత్యాల కోటేశ్వరరావు, సాక్షి సబ్ ఎడిటర్ అచ్చిరెడ్డి, నమస్తే తెలంగాణ సబ్ ఎడిటర్లు సముద్రాల శ్రీధర్, ఎస్ కే జానీ, సహాయ కార్యదర్శి మూల జీవన్ రెడ్డి, జర్నలిస్టు నేతలు పి. పానకాలరావు, ఉల్లోజు రమేష్, వెంకటరెడ్డి, ఐ న్యూస్ బ్యూరో కే .నాగేశ్వరరావు, మోహన్, గోవింద్, అప్పారావు, ఎస్ డి యాదగిరి, రోజా, ప్రైమ్ 9 సాయి, పులి శ్రీను, పెంటి వెంకటేశ్వర్లు, ప్రభాకర్ రెడ్డి, నాగరాజు, శ్రీనివాస్




## మేయర్ చేతులమీదుగా ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ

ఖమ్మం కార్పోరేషన్ ఆగస్టు 30 ప్రభాతవార్త:



నగరంలో 26వ డివిజన్ సుగ్గల వారి తోట నందు అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ గృహ పథకం కింద ఇళ్ల పట్టాలను మేయర్ డివిజన్ కార్పొరేటర్ పునుకొల్లు నీరజ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ... పేదవారికి గృహ కల సాకారం చేయడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ప్రతి అర్హుడికి ఇల్లు పట్టాల పంపిణీ కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ రాజు, డివిజన్ నాయకులు ప్రసాద్, రామయ్య, బుజ్జి, రజిని, సరిత మదర్, యాకూబ్ పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులను సన్మానించిన పోలీస్ కమిషనర్



ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త:

ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులకు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పూలమాలలు,శాలువలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ .. సుదీర్ఘ కాలంగా వివిధ విభాగాలలో భాధ్యతయుతమైన విధులు నిర్వహించి పోలీస్ శాఖ కు ఎనలేని సేవలతో పోలీస్ అధికారుల మన్ననలు పొందారని పోలీస్ కమీషనర్ కొనియాడారు. విధినిర్వహణలో తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు.

### ఉద్యోగ విరమణ పొందిన వారు

1) ఎస్‌డి.ఇబ్రహీం, ఎస్సై సిఎస్‌బి, ఖమ్మం
2) ఎం.వెంకన్న, ఎస్సై విఆర్ ఖమ్మం
3) ఎన్.వెంకట్ రెడ్డి, ఏఎస్ఐ ఖమ్మం(అర్బన్)
4) ఎం.సంగయ్య, ఆర్ఎస్ఐ(ఆర్)
5) జి.శ్రీనివాసరావు, ఏఆర్ఆర్ ఎస్ఐ
6) వి.మాధవ రెడ్డి, హెచ్‌సీ అర్బన్ పీఎస్

ఈ కార్యక్రమంలో ఎస్బి ఏసీపీ మహేష్, ఆర్ ఏసీపీ సుశీల్ సింగ్, ఆర్ఐ కామరాజు, సురేష్, పోలీస్ అసోసియేషన్ ఇంచార్జి అధ్యక్షుడు వేంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## స్పితి మారధాన్ లో పథకం సాధించిన కానిస్టేబుల్ పిల్లి రాజు

**- అభినందించిన ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్**

ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త:



హిమాచల్ ప్రదేశ్‌లోని చైనాటిబెట్ సరిహద్దు సమీపంలో ఉన్న సుందో వద్ద జరిగిన స్పితి మారథాన్ ఆగస్టు 24 వ తేదీన , 42 కిలోమీటర్ల ఫుల్ మారథాన్‌లో పతకం సాధించిన పిల్లి రాజును పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఐపీఎస్ అభినందించారు. స్పితి మారథాన్ విశేషాలు స్పితి మారథాన్ కేవలం ఒక పరుగు పందెం మాత్రమే కాదని, ఇది ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన ప్రదేశాలలో జరిగే ఒక అసాధారణ సాహసం. హిమాలయ పర్వతాల మధ్య, స్వచ్ఛమైన మంచు పర్వతాలు, నదులు, మరియు పురాతన మఠాల గుండా ఈ పరుగు సాగుతుంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న రన్నర్లకి ఇది ఒక సవాలుగా నిలుస్తుందన్నారు. ఈ మారథాన్ 11,000 నుండి 15,000 అడుగుల ఎత్తులో జరుగుతుంది. ఈ ఎత్తులో ఆక్సిజన్ తక్కువగా ఉండటం వల్ల రన్నర్లకు ఎక్కువ సవాలుగా ఉంటుందని. పిల్లి రాజు ఈ రేసును 7 గంటల లక్ష్య సమయానికి 6 గంటల 13 నిమిషాల్లో పూర్తి చేసి అద్భుతమైన ప్రతిభ కనబరిచారు. పూర్తి మారథాన్: 42.195 కిలోమీటర్ల దూరం ఉన్న ఈ రేసు సుమ్డోలో మొదలై, గియు, హర్లింగ్ గుండా తిరిగి సుమ్డో వద్ద ముగుస్తుందని, ఆల్టిట్యూడ్ సిక్‌నెస్ రాకుండా ఉండేందుకు, రేసు కంటే 34 రోజుల ముందుగా ఈ ప్రాంతానికి చేరుకుని శరీరానికి అలవాటు చేసుకోవడం చాలా ముఖ్యమని ఈ విజయం సాధించడానికి పిల్లి రాజు భార్య శుభరాణి (జూనియర్ లెక్చరర్, మధిర), ఐజీపీ స్పోర్ట్స్ రమేష్ ఐపీఎస్, ఖమ్మం సీపీ సునీల్ దత్ , మరియు ఇతర ఉన్నతాధికారులు ప్రోత్సహించారని, ఈ మద్దతుతో మరిన్ని విజయాలు సాధిస్తానని పిల్లి రాజు చెప్పారు.

# కొత్త స్థానంలో నూతన ఉత్సాహంతో పని చేసి వంద శాతం లక్ష్యలను సాధించాలి

**- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ**

**- విజయవంతంగా జరిగిన 148 సెర్ప్ ఉద్యోగుల బదిలీ**

**- సెర్ప్ ఉద్యోగుల బదిలీ కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్**

ఖమ్మం, ఆగస్టు 30, ప్రభాతవార్త :



కొత్త స్థానంలో నూతన ఉత్సాహంతో పని చేసి వంద శాతం లక్ష్యాలను సాధించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, స్థానిక టి.టి.డి.సి. భవనంలో శనివారం జరిగిన సెర్ప్ ఉద్యోగుల బదిలీ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ..సెర్ప్ ముఖ్య కార్యనిర్వహణాధికారి మార్గదర్శకాలు, జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం ఖమ్మం జిల్లాలో సెర్ప్ ఉద్యోగుల బదిలీలు విజయవంతంగా పూర్తి చేసామని అన్నారు. జిల్లాలో 94 మంది యల్ 2, పది మంది యల్ 1, 44 మంది యం.యస్.సి.సి మొత్తం 148 మంది సెర్ప్ ఉద్యోగులను వారు కోరుకున్న స్థానంలో సీనియారిటీ బట్టి కౌన్సిలింగ్ ద్వారా బదిలీ చేయడం జరిగిందని అన్నారు.సెర్ప్ ఉద్యోగులు నూతన స్థానంలో ఉత్సాహంతో పనిచేసి వారికి కేటాయించిన లక్ష్యాలను వంద శాతం పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎన్. సన్యాసయ్య, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారిణి ఆర్. జయశ్రీ, డిపిఎం, ఏపీఎంలు, సెర్ప్ ఉద్యోగులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

- తరువాతే ఎన్నికలు నిర్వహించాలి

- బిఆర్ఎస్ యువజన అధ్యక్షుడు గద్దల రామకృష్ణ



**అశ్వాపురం, ప్రభాతవార్త, ఆగస్టు 30:**

నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలని, రాజీవ్ యువ వికాసం పథకం ప్రారంభించాలని, నిరుద్యోగులకు, నిరుద్యోగ భృతి ఇవ్వాలని, దళితులకు ఇచ్చిన హామీ అంబేద్కర్ అభయహస్తం 12 లక్షలు ఇవ్వాలని, కులవృత్తుల చేయూత కోసం ప్రవేశ పెట్టిన బి సి బంధు పథకం కొనసాగించాలని అశ్వాపురం బి ఆర్ ఎస్ పార్టీ మండల యువజన అధ్యక్షుడు గద్దల రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అశ్వాపురం బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన మీడియా తో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికలలో హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీ లను అమలు చేసిన తరువాతే స్థానిక ఎన్నికలను నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల హామీలో అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని మాయమాటలతో మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం రెండు సంవత్సరాలు పూర్తి కావస్తున్నా ఇంత వరకు అతీగతీ లేదన్నారు రెండు సంవత్సరాలలో 20 వేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదని, గత సంవత్సరం అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన జాబ్ క్యాలెండర్ ఎక్కడికి పోయిందో కూడా తెలియట్లేదని హంగూ ఆర్భాటాలు తప్ప ఈ ప్రభుత్వంలో నిరుద్యోగులకు ఒరిగింది ఏమి లేదని విమర్శించారు. నిరుద్యోగ భృతి ఇస్తామని డిల్లీ నుండి పెద్దలను పిలిచి మరీ చెప్పించారని కాంట్రాక్టర్ ల కమీషన్ల తో వారికి మాత్రమే భృతి కానీ ఏ నిరుద్యోగికి ఇంతవరకు నిరుద్యోగ భృతి ఇవ్వలేదన్నారు. గత ప్రభుత్వంలో కుల వృత్తులకు చేయూత పథకం కింద బి సి బంధు పేరుతో లక్ష రూపాయల ఉచిత ఋణం ఇచ్చారని ఈ పథకాన్ని ఈ ప్రభుత్వం అమలు చేయకుండా అటకెక్కించిందన్నారు. నిరుద్యోగ దళిత యువతీయువకులకు బి ఆర్ ఎస్ ప్రభుత్వం 10 లక్షల రుణాన్ని ఇచ్చి వారిని, వారి కుటుంబాలను తలెత్తుకొని నిలబడేలా చేసిందని, కానీ ఎన్నికల హామీలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్ సి డిక్లరేషన్ ను ప్రకటించి అంబేద్కర్ అభయ హస్తం పేరున 12 లక్షల రూపాయలు దళితులకు ఇస్తామని చెప్పి మాటతప్పిన అసమర్థ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ధ్వజమెత్తారు. ఆరంభ శూరత్వంగా మొదలుపెట్టిన రాజీవ్ యువ వికాసం వికసించకుండానే ముగిసిపోయిన కథ అయ్యిందని, దరఖాస్తులన్నీ బంగాళాఖాతంలో కలిపారని, కోటి ఆశలతో జేబుల పైసలు ఖర్చుచేసి ఆఫీసు ల చుట్టూ తిరిగి దరఖాస్తులు చేసుకున్న నిరుద్యోగుల ఆశలు అడియాశలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారంలోకి వచ్చిన తరువాత విద్యార్థులకు, నిరుద్యోగ యువతీ యువకులకు కొత్త పథకాలను ఏమీ ఇవ్వక పోగా పాత పథకాలను కూడా అమలు చేయట్లేదని, ఇస్తామన్న హామీలు అమలు చేసినతరువాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని, లేకపోతే ఏ విద్యార్థి నిరుద్యోగుల కష్టం మీద అయితే మీరు అధికారంలోకి వచ్చారో అదే విద్యార్థి నిరుద్యోగుల ఆగ్రహానికి గురికాక తప్పదని, ఆశపెట్టి అధికారంలోకి వచ్చిన మీకు నిరుద్యోగుల ఉసురు తప్పకుండా తగులుతుందని హెచ్చరించారు.




# సిజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు అవసరం

- వైద్యురాలు శృతి

**పినపాక, ప్రభాతవార్త ఆగష్టు 30:**



వర్షాకాలంలో ప్రబలే వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉంటూ తగిన జాగ్రత్తలు పాటించాలని జానంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యురాలు శృతి సూచించారు. జానంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం మాట్లాడుతూ వర్షాకాలంలో విష జ్వరాలు, అంటు వ్యాధులు ప్రబలే అవకాశం ఎక్కువగా ఉంటుందని, ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కలుషిత నీరు, ఆహారం, అపరిశుభ్రమైన పరిసరాలు, వాతావరణంతోపాటు, వ్యక్తిగత పరిశుభ్రత పాటించకపోవడం వల్ల సీజనల్ వ్యాధులు ఎక్కువగా ప్రబలుతాయన్నారు. పందులు, ఈగలు, దోమలు విషజ్వరాల వ్యాప్తికి ప్రధాన వాహకాలుగా ఉంటాయని సూచించారు. సీజనల్ వ్యాధులు చాలా ప్రమాదకరమని, వైద్యుల సూచనల మేరకు జాగ్రత్తలు తీసుకుంటూ అప్రమత్తంగా ఉండాలన్నారు. జ్వరం లక్షణాలు కనిపిస్తే నాటు వైద్యం అందించకుండా వెంటనే స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలన్నారు.

# ఓటరు ముసాయిదాపై రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం

**అశ్వాపురం, ప్రభాతవార్త, ఆగస్టు 30:**



స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై, ఓటర్ జాబితా పై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం ఎంపీడీవో గద్దల రవీంద్ర ప్రసాద్ ఏర్పాటు చేశారు. శనివారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అన్ని పార్టీల నాయకులతో ఓటర్ లిస్టు ముసాయిదా జాబితా పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన గ్రామపంచాయతీ ఓటర్ల జాబితా రూపకల్పనకు రాష్ట్ర ఎన్నికల సంఘం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం గ్రామాలలో అన్ని పార్టీల నాయకులతో సమావేశం ఏర్పాటు చేసినట్లు వివరించారు. గ్రామపంచాయతీలో వార్డుల వారీగా ఓటర్ జాబితా సిద్ధం చేసి గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉంచినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీవో ముత్యాలరావు, సూపరింటెండెంట్ పిచ్చేశ్వరరావు, మండలంలో ఉన్న వివిధ పార్టీల కు చెందిన నాయకులు పాల్గొన్నారు.

# పీకేఓసీ ఔట్‌సోర్సింగ్ పనుల్లో భూనిర్వాసితులను పెట్టుకోవాలి



**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 30 :** సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీకేఓసీ ఔట్‌సోర్సింగ్ పనుల్లో ఏర్పడిన ఖాళీలలో కేవలం భూనిర్వాసితులను మాత్రమే పెట్టుకోవాలని, సీఅండ్ఎండీ ఎన్. బలరాం ఆదేశాలను అమలుచేయాలని కోరుతూ సామాజిక కార్యకర్త కర్నె బాబూరావు శనివారం పీకేఓసీ ప్రాజెక్టు ఆఫీసర్ లక్ష్మీపతిగౌడ్‌కు వినతిపత్రం అందజేశారు. మణుగూరుఓసీలో భూములు కోల్పోతున్న, కోల్పోయిన నిర్వాసిత రైతులకు న్యాయం చేయాలని ఆయన వినతిపత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు.

# అఖిలపక్ష సమావేశం

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 30 :**



మణుగూరు మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని అన్నిగ్రామపంచాయతీల ఓటర్ల జాబితా, పోలింగ్‌కేంద్రాల ముసాయిదాపై అభ్యంతరాల స్వీకరణ కోసం అఖిలపక్ష సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సమావేశానికి మండలంలోని అన్నిరాజకీయపార్టీల ప్రతినిధులు, గ్రామకార్యదర్శులు, పంచాయతీ అధికారులు హాజరై ముఖ్యమైన అంశాలపై చర్చించి నిర్ణయం తీసుకున్నారు. ఓటరు నమోదులో తప్పులు, పేర్లు లేకపోవడం వంటి సమస్యలతో పాటు పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై కూడా అభ్యంతరాలు వ్యక్తమైనట్లు మణుగూరు ఎంపీడీవో టి.శ్రీనివాసరావు తెలిపారు. అన్ని అభ్యంతరాలను నమోదుచేసుకొని జిల్లా పంచాయతీ అధికారికి సమర్పించి వాటి పరిష్కారానికి కృషిచేయనున్నట్లు, తుదిజాబితాను వచ్చేనెల 2వ తేదీన ప్రచురించనున్నట్లు ఆయన తెలిపారు. అన్నిరాజకీయపార్టీలు, ప్రజలు ఈ ప్రక్రియలో చురుగ్గా పాల్గొనడం ద్వారా ఎన్నికలు సజావుగా, పారదర్శకంగా నిర్వహించుకునే అవకాశముందని, సమావేశానికి హాజరై అభ్యంతరాలను అందించినందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

# ఆర్థిక సహాయం

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 30 : మణుగూరు హోటల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం అనారోగ్యంతో బాధపడుతున్న టిఫిన్ సెంటర్ యజమాని వనసర్ల శ్రీనుకు రూ.11,500 ఆర్థికసహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో లక్కం లక్ష్మినారాయణ, సామా వెంకట్‌రెడ్డి, వాసు, మణికంఠ, శ్రీనివాస్, వీరన్న, హోటల్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలల్లో మౌలికవసతులను పరిశీలించిన అధికారులు



**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 30 :** మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలికవసతులను ఎంపీడీవో టి.శ్రీనివాసరావు, ఎంఈవో స్వర్ణజ్యోతిలు పరిశీలించారు. శనివారం వారు మండలంలో పర్యటించి ప్రభుత్వ పాఠశాలల్లోని మౌలిక సదుపాయాలైన విద్యుత్, తాగునీరు, మరుగుదొడ్లను పరిశీలించి పూర్తి వివరాలను పోర్టల్‌లో నమోదుచేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కొరత సమస్యను పరిష్కరించాలి

- ఆదివాసీ సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షులు హరిశంకర్



**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 30 :** ఏజెన్సీ ప్రాంతమైన పినపాక నియోజకవర్గంలో యూరియా కొరత వలన రైతులు తీవ్రంగా ఇబ్బందిపడుతున్నారని, జిల్లా అధికారులు సమీక్షా సమావేశం నిర్వహించి తక్షణమే యూరియా కొరతను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ మణుగూరు మండల అధ్యక్షులు సోలం హరిశంకర్ కోరారు. ఆయన శనివారం మణుగూరులో జరిగిన సంఘం సమావేశంలో పాల్గొని మాట్లాడారు. యూరియా కొరత వలన రైతులు తీవ్రంగా నష్టపోయే అవకాశముందని, పంటలు పెరిగేందుకు అవసరమైన యూరియా లేక రైతులు నిరాశకు గురవుతున్నారన్నారు. జిల్లాలోని అధికారులు ఏజెన్సీ రైతుల సమస్యను పరిష్కరించేందుకు తక్షణమే యూరియా అందుబాటులోకి తేవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సోలం వెంకటరమణ, మడి రమేష్, కంగాల ప్రవీణ్, జి.కోటేష్, ఎం.ప్రసాద్, జి.రాము, సురేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాలంలో జ్వరాల పట్ల అప్రమత్తత తప్పనిసరి: డాక్టర్ రామ్ నివాస్

ఇల్లందు టౌన్, ఆగస్టు 30, ప్రభాతవార్త :

వర్షాకాలంలో జ్వరాల పట్ల అప్రమత్తత తప్పనిసరిగా ఉండాలని ఇల్లందు ప్రభుత్వ వైద్యశాల ఆర్ యంఒ డాక్టర్ రామ్ నివాస్ సూచించారు. శనివారం వార్త ప్రతినిధితో మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో ఇటీవలి అధిక వర్షాలు, వరదల కారణంగా వ్యాధుల వ్యాప్తి ప్రమాదం పెరిగిందని పేర్కొన్నారు. డెంగీ, మలేరియా, చికున్‌గున్యా, స్క్రబ్‌టైఫస్ వంటి విష జ్వరాలతో పాటు జలుబు, దగ్గు, గొంతునొప్పి వంటి శ్వాసకోశ సమస్యలు విజృంభిస్తున్నాయని తెలిపారు. ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలన్నారు.



**- వైరల్ జ్వరాల నివారణకు డాక్టర్ సూచనలు**

డాక్టర్ రామ్ నివాస్ సూచించిన జాగ్రత్తలు పాటిస్తే వైరల్ ఇన్ఫెక్షన్లను గణనీయంగా అరికట్టవచ్చని తెలిపారు. పరిశుభ్రత పాటించడం, వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతతో బ్యాక్టీరియా, వైరస్‌ల వ్యాప్తిని నివారించవచ్చని సూచించారు. కూరగాయలు, పండ్లను శుభ్రంగా కడిగి వాడాలని, కలుషిత ఆహారం, స్ట్రీట్ ఫుడ్‌కు దూరంగా ఉండాలని కోరారు. శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచుకోవడం ద్వారా రోగ నిరోధక శక్తి పెరుగుతుందని, కాచి చల్లార్చిన నీరు, కొబ్బరి నీళ్లు, నిమ్మరసం, ఓఆర్ఎస్ ద్రావణం తీసుకోవాలని పేర్కొన్నారు. రోజుకు కనీసం 6 గంటల నిద్ర, రోగ నిరోధక శక్తిని పెంచే ఆహారాలు (తాజా పండ్లు, కూరగాయలు) తీసుకోవడం ద్వారా అనారోగ్యాన్ని నివారించవచ్చని తెలిపారు. డెంగీ, మలేరియా వంటి జ్వరాలు దోమల ద్వారా వ్యాప్తి చెందుతాయని, ఇంటి చుట్టూ నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని, దోమతెరలు, రిపెల్లెంట్లు వాడాలని, నిండు దుస్తులు ధరించడం మంచిదని సూచించారు.

**- ప్రమాదకర జ్వరాలు: లక్షణాలు, నివార**

**డెంగీ:** తీవ్ర జ్వరం, తలనొప్పి, కీళ్ల నొప్పులు, ఎర్రటి దద్దుర్లు, వాంతులు. ఏడిస్ దోమల నివారణకు నీటి నిల్వలను తొలగించాలన్నారు. **మలేరియా:** చలి, వణుకుతో కూడిన జ్వరం, తలనొప్పి, అధిక చెమటలు పాదుతాయని తెలిపారు. **చికున్‌గున్యా:** ఆకస్మిక జ్వరం, కీళ్ల నొప్పులు, ఒళ్లు నొప్పులు ఉంటాయని పేర్కొన్నారు. **స్క్రబ్‌టైఫస్:** విపరీత జ్వరం, ప్లేట్‌లెట్ల సంఖ్య తగ్గడం వంటి లక్షణాలు ఉంటాయని తెలిపారు. **మెదడువాపు:** తీవ్ర తలనొప్పి, వాంతులు, అపస్మారక స్థితిలోకి వెళ్తారన్నారు.

జ్వరం వచ్చిన వెంటనే సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని, డాక్టర్ సూచించిన మందులు వాడితే 23 రోజుల్లో ఉపశమనం లభిస్తుందని సూచించారు. రోగికి తేలికపాటి ఆహారం, తగిన విశ్రాంతి ఇవ్వాలని, ఆందోళన నివారించాలన్నారు. శ్వాసకోశ సమస్యల నివారణకు మాస్క్ ఉపయోగించాలన్నారు. వర్షాకాలంలో జ్వరాలు, వైరల్ ఇన్ఫెక్షన్లు సర్వసాధారణమని, సరైన జాగ్రత్తలు, వైద్య సలహాలు పాటిస్తే వీటిని సులభంగా నివారించవచ్చన్నారు. డెంగీ, స్క్రబ్‌టైఫస్ వంటి జ్వరాలకు కొంత సమయం పడుతుందని, లక్షణాలు కనిపించిన వెంటనే వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రజలు ఈ సూచనలను పాటించి, ఆరోగ్యకరమైన జీవనశైలిని అవలంబిస్తే వర్షాకాల వ్యాధుల నుంచి రక్షణ పొందవచ్చని డాక్టర్ రామ్ నివాస్ పేర్కొన్నారు.

# సబ్ జైలు సందర్శించిన జడ్జి చంద్రిక..

ఇల్లందు, ఆగస్టు 30, ప్రభాతవార్త:

పట్టణంలోని సబ్ జైలు ను ఇల్లందు జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి శనివారం సందర్శించి పరిసరాలను, వంటసాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షాకాలంలో వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉన్నందున పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. మెనూ ప్రకారం ఖైదీలకు సదుపాయాలు అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. జైలు జీవితాన్ని ఒక పాఠంగా చేసుకొని ఖైదీలు సత్ప్రవర్తనతో మెలగాలన్నారు. జైలు నుండి విడుదలైన తర్వాత సంఘంలో మంచి వ్యక్తులుగా గుర్తింపు తెచ్చుకోవాలన్నారు. రికార్డులను పరిశీలించిన అనంతరం ఖైదీలకు మొక్కలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కాంపెల్లి ఉమామహేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కీర్తి కార్తిక్ , సబ్ జైల్ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, హెడ్ వార్డెన్ బజరంగ్, జైల్, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# హాస్టల్‌లలోని విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షిస్తుండాలి

**-ప్రతి ఇన్స్టిట్యూషన్లో మెడికల్ క్యాంపులు నిర్వహించాలి**

**-వసతిగృహాలు సంబంధించిన ప్రతిపాదనలు తయారుచేసి పంపండి**

**-టెలి కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్**



భద్రాచలం, ప్రభాతవార్త :

రాష్ట్రంలో అధిక వర్షాలు కురుస్తున్నందున చాలా గ్రామాలలో వరదల దాటికి గ్రామాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొనుచున్నందున ఈపరిస్థితులను దృష్టిలో పెట్టుకొని గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలు, గురుకులాలు, వసతిగృహాలలో చదువుతున్న గిరిజన విద్యార్థిని, విద్యార్థుల ఆరోగ్య స్థితిగతులను గమనిస్తూ, వరద తాకిడికి గురి అయ్యే పాఠశాలల పట్ల సంబంధిత అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. శుక్రవారం రాత్రి హైదరాబాదు నుండి గిరిజన సంక్షేమ శాఖ సెక్రెటరీ అలుగు వర్షిని, గురుకులం ప్రిన్సిపాల్ సెక్రటరీ సీతాలక్ష్మి, అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర్ రెడ్డి, డిడి ట్రైబల్ వెల్ఫేర్ దిలీప్ కుమార్‌తో కలిసి రాష్ట్రంలోని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారులు, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారులు, ఆర్‌సిఓ గురుకులం, డిటిడిఓలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాఠశాలలలో చదువుతున్న గిరిజన విద్యార్థినీ విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ మరియు వారి బాగోగులపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరద తాకిడికి గురి అయ్యే గ్రామాలలో ఉన్న గిరిజన సంక్షేమ శాఖ ఇన్స్టిట్యూషన్లలో చదువుతున్న పిల్లల పట్ల ప్రత్యేక రక్షణ చర్యలు తీసుకోవాలని అన్నారు. విద్యార్థిని విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు తప్పనిసరిగా ప్రతి ఇన్స్టిట్యూషన్లో మెడికల్ క్యాంపులు నిర్వహించి పిల్లలందరికీ వైద్య పరీక్షలు చేయించాలని, వరద తాకిడికి గురి అవుతున్న గ్రామాలలో ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలు, గురుకులం కళాశాల, పాఠశాలలు ఉంటే పిల్లలను వేరే పాఠశాలలకు తరలించాలని, పాఠశాలలు కానీ వసతి గృహాలు కానీ పాతవి గనుక ఉంటే వాటిలో పిల్లలు వెళ్లకుండా చూడాలని, పాఠశాల, వసతిగృహాలు మరమ్మత్తులు మరియు కాంపౌండ్ వాల్స్ నిర్మాణం, విద్యుత్ సౌకర్యం, మంచినీటి సౌకర్యం, టాయిలెట్లు, బాత్రూమ్‌లకు సంబంధించిన ప్రతిపాదనలు తయారుచేసి ట్రైబల్ వెల్ఫేర్ కార్యాలయానికి త్వరితగతిన పంపించాలని అన్నారు. ఈమధ్య ఎక్కువ శాతం గురుకులాలు, ఆశ్రమ పాఠశాలలలో ఫుడ్ పాయిజన్ జరుగుతున్నట్లు వార్తలు వస్తున్నందున పిల్లలకు మెనూ ప్రకారం తాజా కూరగాయలతో వేడిగా ఉన్నప్పుడే ఆహారము అందించాలని, వంట చేసే సిబ్బంది పరిశుభ్రతను పాటించి వంటగదిని శుభ్రంగా ఉంచుకొని చాలా జాగ్రత్తగా వంటలు చేయాలని, హెచ్ఎం వార్డెన్, ఉపాధ్యాయులు వంట సిబ్బంది వండిన ఆహారాన్ని ముందుగా తిన్న తర్వాతనే పిల్లలకు సరఫరా చేయాలని, ఆహారం విషయంలో అలసత్వం వహించే సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. తమరు సూచనలు ప్రకారము వాతావరణాన్ని దృష్టిలో పెట్టుకొని వరద తాకిడికి గురి అవుతున్న గ్రామాలలోని ఆశ్రమ పాఠశాల, గురుకులం కళాశాల, పాఠశాల, వసతి గృహాలలో చదువుతున్న గిరిజన విద్యార్థిని, విద్యార్థుల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నామని, ప్రస్తుతం అన్ని పాఠశాలల్లో సౌకర్యాలు సమకూర్చామని, విద్యార్థుల ఆరోగ్య స్థితిగతులను పరిరక్షించేలా మెడికల్ ఆఫీసర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించి మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకున్నామని, వరదల వలన ఏమైనా ఇబ్బందులు తలెత్తితే సమాచారం అందించడానికి ఐటీడీఏ కార్యాలయంలో వరదల కంట్రోల్ రూమ్‌తో పాటు హెల్ప్ లైన్ డిస్క్ ఏర్పాటు చేశామని, గిరిజన విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణతో పాటు వారి చదువుకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఐటీడీఏ ద్వారా ప్రత్యేక అధికారులు, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారులు, ఆర్‌సిఓ గురుకులం, ఎస్‌సిఆర్‌పిలతో పర్యవేక్షణ చేయించి అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని పిఓ మంత్రికు తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఆర్ సి ఓ గురుకులం అరుణకుమారి, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ హరీష్, ఏటీడీఓ అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# కారుణ్య నియామకాల ఎత్తివేత్తకు, ఎఐటియుసి, ఐఎన్టీయుసీలు కుట్ర: టీబిజికేఎస్

**- కార్మికుల సమస్యలను పరిష్కరించాలని జీఎంకు వినతి**

ఇల్లందు అర్బన్, ఆగస్టు 30, ప్రభాతవార్త :





సింగరేణిలో కారుణ్య నియామకాలను ఎత్తివేసేందుకు గెలిచిన కార్మిక సంఘమైన ఏఐటీయూసీ, ఐ ఎన్టీయుసీ పాలక కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తుందని టీబిజికేఎస్, బిఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. ఈ సందర్భంగా ఎండీ జాఫర్ హుసేన్, దిండిగాల రాజేందర్ లు మాట్లాడుతూ, మళ్లీ కార్మికులకులను మభ్యపెడుతూ చేసే ప్రయత్నం చేస్తున్నాము అంటూ కపట నాటకాలు ఆడుతు కార్మికులను కలుస్తున్న ఏఐటీయూసీ, ఐఎన్టీయుసీ నాయకులు, గతంలోనూ కారుణ్య నియామకాలను ఎత్తివేసే విధంగా చేసింది ఈ సంఘాలే అన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కార్మికుల అనారోగ్యాలను దృష్టిలో పెట్టుకొని కారుణ్య నియామకాలను అమలు చేసిన ఘనత మాజీ సీఎం కెసిఆర్, బిఆర్ఎస్ పార్టీ దే అన్నారు. సింగరేణి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేసారు. వాస్తవ లాభాలపై 35 వాటాను ప్రకటించాలి కార్మికులకు ఆదాయపువన్ను ను రద్దు చేయాలి, అలవెన్స్ లపై ఆదాయపన్ను ను యాజమాన్యమే చెల్లించాలి అనారోగ్య సమస్యలతో మెడికల్ బోర్డ్ కి వెళ్లే కార్మికులందరిని అన్ ఫిట్ చేయాలి 24 నెలల సర్వీస్ కాల పరిమితిని 36 నెలలకు పెంచాలి, జూలై నెలలో ఫిట్ ఫర్ సేమ్ జాబ్ పంపిన 50 మంది ఉద్యోగులను తిరిగి మెడికల్ బోర్డు కు పిలిచి వారందరిని అన్ఫిట్(ఇన్వాలిడేషన్)చేయాలి వేలం పాట తో సంబంధం లేకుండా సింగరేణికి నూతన బొగ్గుగనులు కేటాయించాలి, సింగరేణికి రాష్ట్ర ప్రభుత్వం నుండి రావాల్సిన 43 వేల కోట్ల రూపాయల బకాయిలు వెంటనే చెల్లించాలి, కొత్త ట్రాన్స్ఫర్ పాలసీ ని రద్దు చేయాలి ట్రాన్స్ఫర్ పాలసీ పారదర్శకంగా ఉండేలా చూడాలి, మెడికల్, ట్రైనింగ్ పూర్తి చేసుకున్న డిపెండెంట్ లకు వెంటనే నియామక పత్రాలు ఇవ్వాలి, 35 సంవత్సరాల నుండి 40 ఏళ్లకు వయసు పరిమితిని పెంచిన యాజమాన్యం వారిలో 10 క్లాస్ సర్టిఫికేట్ లేని వారిని విజిలెన్స్ కు పంపడాన్ని నిలిపివేసి వారికి వెంటనే ఉద్యోగాలు ఇవ్వాలి. ఈ కార్యక్రమం తదనంతరం పోస్టర్ విడుదల చేశారు. సింగరేణి ఉద్యోగులకు 35 శాతం లాభాల వాటా ప్రకటించాలి. కొత్తగూడెంలో సెప్టెంబర్ 2 జరిగే ధర్నాకుసింగరేణి ఉద్యోగు లు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు , కడకంచి వీరస్వామి ,రాచపల్లి శ్రీను , పాలడుగు రాజశేఖర్ ,తుంగ మహేష్ , నెమిలి నిఖిల్ , శ్రీను , మ్యుని గంటి శివ, బజారు సత్యనారాయణ, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సొసైటీ గోడౌన్‌లో విజిలెన్స్ తనిఖీలు..

**- యూరియా కొరతపై ఆరా..**

ఇల్లందు, ఆగస్టు 30, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా యూరియా కొరత నేపథ్యంలో రాష్ట్ర అధికారుల ఆదేశాల మేరకు శనివారం విజిలెన్స్ అధికారులు ఇల్లందులో తనిఖీలు నిర్వహించారు. ఇల్లందు వ్యవసాయ మార్కెట్ లోని సొసైటీ గోడౌన్ ను పరిశీలించారు. యూరియా అమ్మకాలకు సంబంధించిన రికార్డులను తీసుకొని వెళ్లినట్లు సమాచారం. దీంతోపాటు పట్టణంలోని పలు ఫెర్టిలైజర్ షాపులలో తనిఖీలు నిర్వహించి యూరియా అమ్మకాలకు సంబంధించిన రికార్డులను తీసుకుపోయినట్టు తెలిసింది.

## మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసిన ఎమ్మెల్యే జారె

*అశ్వారావుపేట రూరల్/ దమ్మపేట, ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర బిసి సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ శనివారం మర్యాదపూర్వకంగా కలిసారు. హైదరాబాద్‌లోని మంత్రి చాంబర్‌లో పొన్నం ప్రభాకర్‌ను కలుసుకున్న జారె అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందించేందుకుగాను, నియోజకవర్గ అభివృద్ధికై వినతిపత్రాన్ని అందజేశారు. ప్రధానంగానియోజకవర్గంలోని దమ్మపేట, మందలపల్లి బస్టాండ్‌లను ఆధునిక సౌకర్యాలతోఅభివృద్ధి చేయాలని అలాగే అశ్వారావుపేట పట్టణంలో మినీ బస్టాండ్‌ను ఏర్పాటుచేసి నిధులు మంజూరి చేయాలని మంత్రిని కోరారు. కాగా జారె వినతిపై మంత్రి పొన్నం ప్రభాకర్ సానుకూలంగా స్పందించారు.

## ఓటరు జాబితాపై అభ్యంతరాలు ఉంటే తెలపండి



*అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 30 ప్రభాతవార్త:*

ఓటరు ముసాయిదా జాబితాలో అభ్యంతరాలు ఉంటే తెలపాలని ఎంపిడిఓ అప్పారావుపేర్కొన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోగుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆయన సమీక్ష సమావేశంనిర్వహించారు. ఈ సమావేశంలో 2025 పంచాయతీ ఎన్నికలను పురస్కరించుకొనిఇప్పటికే పంచాయతీ కార్యాలయాల్లోని నోటీస్ బోర్డులలో ప్రచురించిన ఓటరుజాబితా, పోలింగ్ కేంద్రాల జాబితా ముసాయిదాపై రాజకీయ పార్టీ నాయకులతోసమీక్ష నిర్వహించి అభ్యంతరాలపై చర్చించారు. అభ్యంతరాలు, సవరణలు ఉంటేతెలిపితే ఎన్నికల అధికారులకు తెలిపి సరిచేయడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో పలు రాజకీయ పార్టీల నాయకులు, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ చేసిన ఉద్యోగు లను సన్మానించిన ఐఎన్టీయూసీ...

*సత్తుపల్లి ఆగస్టు 31 ప్రభాత వార్త*

సత్తుపల్లి జే.వి.ఆర్ ఓసీ లో విధులు నిర్వహిస్తూ శనివారం పదవీ విరమణ విరమణ చేయుచున్న మల్లికార్జున్ రావు ( ఈపీ ఆపరేటర్ ) , జితేందర్ రెడ్డి ( ఈపి ఫిట్టర్ ) , రామకృష్ణారెడ్డి ( ఈపి ఫిట్టర్ ) ఉద్యోగులను ఐ.ఎన్.టి.యు.సి ఫిట్ సెక్రటరీ రామారావు ఆధ్వర్యంలో బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని పూలమాలలతో , శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మల్లికార్జునరావు , జితేందర్ రెడ్డి , రామకృష్ణారెడ్డి లు సింగరేణిలో సుమారు 37 సంవత్సరాలు రక్షణ , క్రమశిక్షణతో విధులు నిర్వహించి సంస్థ పురోభివృద్ధికి సహకరించారని వారిని అభినందించారు. సింగరేణి సంస్థలో ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ తప్పనిసరి అని యాజమాన్యం అప్పగించిన పనులను తమ శక్తి మేరకు నిజాయితీతో నిబద్ధతతో వారికి అప్పగించిన పనిని రక్షణ , క్రమశిక్షణ తో పూర్తిచేసే వారిని పదవి విరమణ పొందిన ఉద్యోగులు మల్లికార్జునరావు , జితేందర్ రెడ్డి , రామకృష్ణారెడ్డి లు అధికారుల , సూపర్వైజర్ల , తోటి ఉద్యోగుల మన్ననలు పొందారన్నారు. వారు విజయవంతంగా సర్వీస్ పూర్తి చేసిన సందర్భంగా వారి రిటైర్మెంట్ జీవితం ఆయురారోగ్యాలతో పాటు సుఖసంతోషాలతో కుటుంబ సభ్యులతో కలిసి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు కోటి , సురేష్ , ఐవి రెడ్డి సిహెచ్పి ఇన్చార్జ్ చంద్రమోళి , నాయకులు రామచందర్ , రఫీ, గౌస్ ప్రసన్న , కిషన్ రావు , శ్రీధర్ , మురళి , రషీద్ , బాలకృష్ణ , కాజా , రవిశంకర్ , చాంద్ , మోహిన్ , తిరుమలరావు , రమేష్ , శ్రీనివాసరావు , వెంకటేశ్వర్లు , పొట్టి కిరణ్ , కేతనేని శ్రీనివాస్ , రాము , మొయినుద్దీన్ , రమేష్ , మోహన్ , కట్ట కృష్ణ , యాకూబ్ షరీఫ్ , రమేష్ , గోపి , రాజేందర్ , షట్రక్ బాబు ఇతర ముఖ్య నాయకులు , ఉద్యోగులు పాల్గొన్నారు.

## కెటిఆర్ పర్యటన విజయవంతం చేయాలని పిలుపు



*అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 30 ప్రభాతవార్త:*

జిల్లాలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రికెటిఆర్





పర్యటన ఉన్న నేపథ్యంలో నియోజకవర్గ కేంద్రమైన అశ్వారావుపేటలోశనివారం బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. పార్టీ నియోజకవర్గ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావుఅధ్యక్షతన స్థానిక శ్రీ సత్యసాయి కల్యాణ మండపంలో జరిగిన ఈ సమావేశంలోపాల్గొన్న బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రేగ కాంతారావు పాల్గొనిమాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సెప్టెంబర్ 10,11 తేదీలలోజరగనున్న కెటిఆర్ పర్యటనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ పర్యటనలోభవిష్యత్‌లో పార్టీ ఆధ్వర్యంలో చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించిదిశా నిర్దేశం చేయడం జరుగుతుందని కావున అధిక సంఖ్యలో నాయకులు,కార్యకర్తలు, అభిమానులు, మాజీ ప్రజాప్రతినిధులు, ఉద్యమకారుల, మహిళానాయకులు, యువజన నాయకులు, సోషల్ మీడియా విభాగం, మైనార్టీ నాయకులు హాజరైవిజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మాజీ ఎంపిపి జల్లిపల్లిశ్రీరామమూర్తి, జిల్లా అధికార ప్రతినిధి యుఎస్ ప్రకాషరావు, సంకాప్రసాద్, మోహన్‌రెడ్డి, సత్యవరపు సంపూర్ణ, మోహన్, ఐదు మండలాల అధ్యక్ష,కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలి

*దమ్మపేట, ఆగస్టు 30 ప్రభాతవార్త:*



లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని ఆదివాసి సంక్షేమ పరిషత్‌నాయకులు డిమాండ్ చేశారు. శనివారం జరిగిన కార్యక్రమంలో నాయకులుమాట్లాడుతూ చట్టబద్ధతలేని లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగిస్తేనే ఆదివాసులకు న్యాయం జరుగుతుందని లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలనిడిమాండ్ తో గత 15 సంవత్సరాలుగా ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలోఉద్యమిస్తూనే ఉన్నామన్నారు. అయినప్పటికీ ఈ రాష్ట్ర ప్రభుత్వంపట్టించుకోవడం లేదని సుప్రీంకోర్టు ద్వారా న్యాయం జరిగి లంబాడీలను ఎస్టీజాబితా నుండి తొలగిస్తేనే ఆదివాసి విద్యార్థులకు భవిష్యత్తు ఉంటుందనిఆదివాసి సంక్షేమ పరిషత్ మలిదశ ఉద్యమానికి శ్రీకారం చుట్టిందని ఆదివాసివిద్యార్థులు పెద్ద ఎత్తున ఉద్యమించాలని ఆదివాసి రాజకీయ ప్రజాప్రతినిధులుపూర్తి మద్దతు ప్రకటించి తమ భుజాలపై ఉద్యమాన్ని నడిపించాలని ఆదివాసిసంక్షేమ పరిషత్ రాష్ట్ర కోశాధికారి కొర్సా వెంకటేష్ దొరపిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ జాతీయ నాయకులుతెల్లం రామారావు దొర, గడ్డం వెంకటేష్, కుంజా చిన్నబాబు, కుర్సం చిన్నరాజు తదితరులు పాల్గొన్నారు.

## రంగారావుని పరామర్శించిన లక్కినేని రఘు

*కల్లూరు, ఆగస్టు 30, ప్రభాతవా*

క్తల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని లక్కినేని వారి వీధిలో నివాసం ఉంటున్నటువంటి ప్రముఖ మాధవ టైలర్స్ షాప్ అధినేత యాస రంగారావు ఇటీవల గుండెకు సంబంధిత చికిత్స చేయించుకుని వచ్చిన సందర్భంగా శనివారం కల్లూరు మండల మాజీ జెడ్పిటిసి లక్కినేని రఘు ఆయన్ను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని వారికి తగు ఆరోగ్య సూచనలు చెప్పి వారితో, వారి కుటుంబ సభ్యులతో కాసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో టైలర్ ప్రసాద్, మాజీ వార్డ్ మెంబర్ కమిలి మైనార్టీ నాయకులు రౌఫ్, కల్లూరు మండల ఉపాధ్యక్షులు బానోతు కృష్ణ, ఖమ్మం పాటి రమేష్ , శివ, ఆర్యవైశ్య నాయకులు చారు గుండ్ల సందీప్, కల్లూరు మండల టిఆర్ఎస్ ప్రచార కమిటీ కార్యదర్శి ఏనుగుల అంజి తదితరులు పాల్గొన్నారు.




## నిమజ్జన సమయంలో నిబంధనలు పాటించాలి

### మున్సిపాలిటీ కమీషనర్ నాగరాజు సూచన

*అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 30 ప్రభాతవార్త:*


గణేష్ విగ్రహాల నిమజ్జనోత్సవంలో నిబంధనలు పాటించాలని మున్సిపల్‌కమీషనర్ నాగరాజు పేర్కొన్నారు. శనివారం స్థానిక సిఐ నాగరాజుతో కలిసివెంకమ్మ చెరువు వద్ద నిమజ్జన స్థలమును పరిశీలించారు. ఈ సందర్భంగాఅధికారులు మాట్లాడుతూ విగ్రహాల నిమజ్జనాలు 5,6,9,11 తేదీలలో జరగనున్ననేపథ్యంలో వెంకమ్మచెరువు అలుగు సమీపంలో తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లుపేర్కొన్నారు. నిమజ్జనానికి విగ్రహాలను తరలించే వాహన డ్రైవర్ ఎటువంటిప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలోఎస్ఐ యయాతి రాజు, ఫైర్ ఎస్ఐ సైదులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మండపాల వద్ద అన్నదానం

*అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 30 ప్రభాతవార్త:*

గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని శనివారం మండపాల వద్ద అన్నదానకార్యక్రమాలు జరిపారు. పట్టణంలోని కోనేటిబజార్, భగత్‌సింగ్ బొమ్మసెంటర్‌లలో ఉత్సవ కమిటీల ద్వారా ఏర్పాటు చేసిన మండపాల్లో భక్తులకుఅన్నదాన కార్యక్రమం నిర్వహించారు. స్వామివారికి ప్రత్యేక పూజలునిర్వహించిన అనంతరం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం జరుపగా పలువురు భక్తులువిరివిగా పాల్గొని స్వామివార్లను దర్శించుకొని తీర్థ ప్రసాదాలనుస్వీకరించారు. ఉత్సవ కమిటీలు భక్తులు ఇబ్బందులు పడకుండా ఏర్పాట్లు చేశారు.

## భక్తిశ్రద్ధలతో నిమజ్జనోత్సవాలు



*అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 30 ప్రభాతవార్త:*

వినాయకచవితి పర్వదినాన్ని పురస్కరించుకొని మండపాల్లో కొలువుదీరిన గణనాథులనిమజ్జనోత్సవాలను అశ్వారావుపేట మండల వ్యాప్తంగా శనివారం ఘనంగానిర్వహించారు. పట్టణంలోని పలుచోట్ల ఏర్పాటు చేసిన ఉత్సవ విగ్రహాలకునాలుగు రోజులుగా విశేష పూజలు నిర్వహించిన అనంతరం స్వామివార్లనుఊరేగింపుగా పట్టణ వీధుల్లో బాణసంచా కాల్చుతూ, డప్పు వాయిద్యాలతో,నృత్యాలతో, రంగులు పూసుకుంటూ భక్తిశ్రద్ధలతో వీడ్కోలు పలికారు. శనివారం దాదాపు 9 విగ్రహాలకు అంకమ్మచెరువులో నిమజ్జనం నిర్వహించారు.

## ఓటర్ల జాబితాలో అవకతవకులు !!

### ఆదివాసి ఓట్లను ముక్కలుగా చేసిన అధికారులు

*పెనుబల్లి,ఆగస్టు30,ప్రభాతవార్త:*

మండల పరిధిలోని కే.డబ్ల్యూ.చౌడవరం గ్రామపంచాయతీ ఓటర్ల జాబితాలో అవకతవకలు జరిగాయని సిపిఐ ( ఎం.ఎల్ ) మాస్ లైన్ జిల్లా నాయకులు బీరెల్లి లాజరు ఆరోపించారు. ఒకే దగ్గర వరుస క్రమంలో నివాసం ఉంటున్న 45 మంది ఆదివాసి ఓటర్లను విభజన చేసి రెండు వార్డుల్లో వచ్చే విధంగా ఓటర్ల జాబితాను తయారు చేశారని విమర్శించారు. ఐదవ వార్డు సీరియల్ నెంబర్ 324 నుంచి ప్రారంభమైంది. సీరియల్ నెంబర్ 324 నుంచి 348 వరకు 23 ఓటర్లను ఉంచి మధ్యలో వేరే దగ్గర నివాసం ఉంటున్న 58 మందిని చేర్చారు. మిగిలిన 22 మందిని సీరియల్ నెంబర్ 406 నుంచి 427 గా ఉంచి ఆరవ వార్డులో వచ్చే విధంగా మార్పిడి చేశారని పేర్కొన్నారు. ఓటర్ల జాబితాను తయారు చేయడంలో అధికారులు కావాలనే ఎన్నికల నియమాలను ఉల్లంఘించారని ఆరోపించారు. ఒకే వార్డులో రావలసిన వీరి పేర్లను రెండు వార్డుల్లో విభజన చేసి వారి ఐక్యతకు భంగం కలిగించారు. ఇది అధికారులు ఉద్దేశపూర్వకంగా చేసిన తప్పుగా కనిపిస్తుందని విమర్శించారు. తక్షణం జరిగిన పొరపాట్లను సవరించాలని డిమాండ్ చేశారు. శనివారం మండల పరిషత్ అభివృద్ధి అధికారికి తమని ఒకే వరుస క్రమంలో ఒకే వార్డులో వచ్చే విధంగా సవవరించాలని ఆదివాసి యువకులు కర్తం అడమా,పండో సురేష్ లు ఫిర్యాదు చేశారు.

# కష్టాలు ఎదురైనా ఆత్మహత్యలకు పాల్పడవద్దు

**కారేపల్లి : ఆగస్టు 30 ప్రభాతవార్త**

జీవితంజీవించడానికే, ఆత్మహత్యలకు పాల్పడవద్దని,కష్టాలు ఎదురైనప్పుడు ధైర్యంతో ఎదుర్కొని ముందుకు సాగాలని,వైఫల్యాలను వెక్కిరించి అఘాయిత్యాల ఆలోచనను మానుకొని ఆత్మస్థైర్యంతో ముందుకు సాగిన మనిషి పరిపూర్ణుడు అవుతాడని ఆత్మహత్యల నివారణ కమిటీ చైర్మన్,సైకాలజిస్ట్ డాక్టర్ పరికిపండ్ల అశోక్ పిలుపునిచ్చారు.కారేపల్లిమండల కేంద్రంలో ఆత్మహత్యల నివారణ కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఆత్మహత్యల నివారణ సదస్సు జరిగింది.స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ బైరు గోపి తో కలిసి డాక్టర్ అశోక్ పాల్గొని మాట్లాడుతూ ఆత్మహత్య ప్రయత్నం చేసుకునే వ్యక్తుల పట్ల,సమాజం స్వాంతన చేకూర్చి మానసిక ధైర్యాన్ని నింపాలని,తనకి ఎవరూ లేరనే,



అగాధాన్ని పూడ్చే ప్రయత్నంతో భరోసా నింపాలని,కష్టాల్లో ఉన్న వ్యక్తికి తనకు ఉన్న అన్ని దారులు మూసుకుపోయినప్పుడే ఆత్మహత్య ప్రయత్నం అనే దారి తెరుచుకుంటుందని,ఆ ప్రమాదకర క్షణంలో మేమున్నామంటూ భరోసానిస్తే బయటపడతారన్నారు.రైతులు తాము పండించిన పంట చేతికి అందే సమయంలో గిట్టుబాటు ధర లేక, ప్రపంచానికి అన్నం పెట్టే తనకే అప్పుల బాధతో అవమానం జరగడంతో ఆత్మాభిమానాన్ని చంపుకోలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు.సబ్ ఇన్స్పెక్టర్ బైరు గోపి మాట్లాడుతూ ఆరోగ్యమిత్ర స్వచ్ఛంద సంస్థ గత ఇరవై సంవత్సరాలుగా ఆత్మహత్యల నివారణకు కృషి చేస్తూ ఇప్పటివరకు 28 మంది జీవితాలను కాపాడటం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ఆత్మహత్య నివారణ మార్గాలు, జీవిత సంఘర్షణ, ఆధ్యాత్మిక పరిష్కార మార్గాలు,యోగా తదితర అంశాలపై సోదాహరణగా వివరించారు. అనంతరం ఆత్మహత్యలపై రూపొందించిన కరపత్రాన్ని ఆవిష్కరించి, ఆత్మహత్యలు చేసుకోబోమని ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకట్ రెడ్డి లతోపాటు, సామాజికవేత్తలు కందగట్ల వెంకన్న, గోపిశెట్టి సత్యనారాయణ,భూక్య అబ్దుల్ కలాం తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలకు దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం చెల్లించాలి

**కొణిజర్ల ఆగస్టు 30 ప్రభాత వార్త:**

అల్ప పీడన ప్రభావంతో గత నాలుగు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న అన్ని రకాల పంటలకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ డిమాండ్ చేశారు. శనివారం కొనిజర్ల మండలం చిన్న మునగాల గ్రామంలో రైతులతో కలిసి భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలను రైతు సంఘం బృందం పరిశీలించింది ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ మాట్లాడుతూ భారీ వర్షాల ప్రభావం పెసర పంటను పూర్తిగా దెబ్బతీసింది అన్నారు. ఎకరాకు 4 నుంచి 5 కింటాలు దిగుబడి వచ్చే పెసర ఎందుకు పనికిరాని విధంగా పంట పొలంలోనే మొలకలు ఎత్తి బూజు పట్టి పోయిందని అన్నారు పత్తి వరి ఇతర పంటలు ముంపుకు గురి అయ్యాయని కొన్ని ప్రాంతాల్లో ఇసుక మేటలు పడటంతో రైతులకు భారీ నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు వర్షాల కారణంగా దెబ్బతిన్న అన్ని పంటలకు నష్టపరిహారం అందించాలని పోతినేని సుదర్శన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కౌలు రైతులు ఎకరాకి 20 నుంచి 30 వేలు ముందస్తు చెల్లింపులు చేసి పంటలు సాగు చేస్తే భారీ వర్షాలు మూలంగా దెబ్బతిని దిక్కుతోచని పరిస్థితుల్లో కౌలు రైతులు ఉన్నారని ప్రభుత్వం వెంటనే కౌలు రైతులకు



ఎకరాకు 30 వేల రూపాయలు పరిహారం అందించాలని పంట నష్టం పై సమగ్ర సర్వే చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం కు అవసరమైన యూరియా సకాలంలో సరఫరా చేయుటంలో కేంద్ర ప్రభుత్వం వివక్షత చూపుతుంది అని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విమర్శ ప్రతి విమర్శలు చేసుకోవటంతో సమస్య పక్కదారి పడుతుందని రాష్ట్ర అవసరాలకు తగిన విధంగా యూరియా సరఫరా చేసే బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని అందుకు తెలంగాణ నుంచి ఉన్న కేంద్ర మంత్రులు కూడా బాధ్యత వహించాలని అన్నారు.జిల్లాలో యూరియా కొరత లేకుండా తగిన చర్యలు తీసుకుని సకాలంలో రైతులకు యూరియా అందించాలని కోరారు. పరిహారం అందించే బాధ్యత ముగ్గురు మంత్రులు పై ఉందిరైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు ఖమ్మం జిల్లాలో వర్షాలకు పంటలు దెబ్బతిన్న రైతులకు పరిహారం అందించే బాధ్యత ముగ్గురు మంత్రులపై ఉందని తెలంగాణ రైతు సంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. ఆగస్టు 15 నుంచి కురిసిన వర్షాలకు దెబ్బతిన్న పంటలపై వ్యవసాయ అధికారులకు రెవెన్యూ అధికారులకు సమాచారం ఇస్తే ఖమ్మం జిల్లాలో తగిన స్పందన లేదని పంట నమోదుపై రాష్ట్ర ప్రభుత్వం నుంచి సమాచారం లేదని దాటవేత వైఖరి అధికారుల అనుసరిస్తున్నారు అని అన్నారు.ఆగస్టు 15 నుంచి రెండు వారాల్లో రెండు తపాలుగా వచ్చిన భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలకు పరిహారం అందించే బాధ్యత ఖమ్మం జిల్లాలో ఉన్న ముగ్గురు మంత్రులు వహించాలని రైతులకు పరిహారం అందించకుండా ఉంటే రైతుల నుంచి ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు తాళ్ళపల్లి కృష్ణ, రైతు సంఘం జిల్లా నాయకులు చెరకు మల్లి కుటుంబరావు, రైతు సంఘం నాయకులు చింత నిప్పు నరసింహారావు, చెరకు మల్లి పురుషోత్తం, కరుణాకర్, పులి నరసింహారావు, ఐనాల రాజేష్, దమ్మలపాటి మురళి, ఐనాల నాగయ్య , చింత నిప్పు నరసింహారావు,నరసింహారావు కొప్పుల ప్రసాద్, కొప్పుల నరసింహారావు, కొప్పుల మధు, ఇల్లందుల శ్రీను, ఇలారపు శేషయ్య ,సత్తి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు

# రైతులకు ఘన సన్మానం

**కొణిజర్ల ఆగస్టు 30 ప్రభాత వార్త:**

మండలంలోని తనికెళ్ళ గ్రామంలో బలరాముడు జయంతిని పురస్కరించుకొని 65 సంవత్సరాలు పైబడిన రైతులను శనివారం పెద్ద ఎత్తున దుస్సాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా అఖిల భారతీయ రోజ్గార్ ఉపాధి కల్పన నాయకులు జలగం కుమారు స్వామి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.రైతులంతా సంఘటితమైనప్పుడే రైతులకు న్యాయం జరుగుతుందని మద్దతు ధర గాని ప్రభుత్వం నుండి ప్రోత్సాహం గానే ఉంటుందని లేని పక్షంలో రైతులు ఇబ్బందులు పడాల్సి వస్తుందని చెప్పారు.సమాజంలోని అన్ని వర్గాలకు సంఘాలు ఉన్నాయని సినీ ప్రముఖులకు రాజకీయ నాయకులకు గుర్తింపు ఉంటుంది కానీ రైతులకు మాత్రం గుర్తింపు లేదని అందుకు మార్గం రైతులంతా ఐక్యంగా ఉండటమే ప్రధాన కారణం అని చెప్పారు.ఈనాడు బలరాముడు జయంతి సందర్భంగా 65 సంవత్సరాలు పైబడిన వారు ఇంకా వ్యవసాయం చేస్తున్నటువంటి రైతులను సత్కరించేసుకోవాల్సి న పరిస్థితులు మధ్య వారిని గౌరవించుకోవడం వారికి దుస్సాల్వాతో సన్మానించడం జరిగిందని చెప్పారు.మన మండలంలో ఉప్పల చలక గ్రామానికి చెందినసోమదరియ సింగ్ ఎల్ అండ్ టి లో ఉద్యోగం వచ్చినప్పటికీ వ్యవసాయం మీద ఉన్న



మక్కువతో డ్రాగన్ ఫ్రూట్స్ పండిస్తూ యువకులకు ఆదర్శంగా ఉంటున్న వారిని సత్కరించటం ఎంతో సంతోషంగా ఉందని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం జోనల్ కార్యదర్శి మందడపు రామారావు కవిడి మురళీకృష్ణ మాతృభూమి వైరా ఎఫ్ బి ఓ చైర్మన్ బండారు సత్యనారాయణ బి కే ఎస్ మండల అధ్యక్షులు కొండపర్తి నరేష్ యాస సత్యనారాయణ, కవిడ రాంబాబు, ఆదినారాయణ మహిళా రైతులు కూలీలు పాల్గొన్నారు.

## మహాధర్నాను ఉపాధ్యాయులు విజయ వంతం చేయాలి

**కామేపల్లి,ఆగష్టు 30 ప్రభాతవార్త**

పి ఆర్ టి యు ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1న సిపిఎస్ విద్రోహ దినం గా హైదరాబా ద్ ఇందిరా పార్క్ వద్ద నిర్వహిస్తున్న మ హాధర్నా కార్యక్రమంలో సిపిఎస్ ఉద్యోగు లు,ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొ ని విజయవంతం చేయాలని కామేపల్లి మండల పి ఆర్ టి యు అధ్యక్ష కార్య దర్శులు పి.రాములు,టి.వెంకన్న కోరారు. శనివారం కామేపల్లి లో జరిగిన సమావే శంలో వారు మాట్లాడుతూ కంట్రీ బుషణ్ పెన్షన్ స్కీము వెంటనే రద్దు చేయాలని, తెలంగాణలోని ఉద్యోగ ఉపాధ్యాయులం దరికీ పాత పెన్షన్ విధానం అమలు పర చాలని కోరారు.




## ఎంపీడీవో ను కలిసిన బిజెపి నాయకులు

**కారేపల్లి: ఆగస్టు 30 ప్రభాత వార్త**



శనివారం ఎంపీడీవో పొన్నూరు శ్రీనివాసరావును బిజెపి పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలసి, పుష్పగుచ్ఛం అందించి ,శాలువాతో సన్మానించి , శుభాకాంక్షలు తెలిపారు . ఈ సందర్భంగా వారు మండలంలోని పలు సమస్యలను ఎంపీడీవో దృష్టికి తీసుకువచ్చారు. సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఎంపీడీవో హామీ ఇచ్చారని నాయకులు తెలిపారు. కార్యక్రమంలో ఖమ్మం జిల్లా అధికార ప్రతినిధి కల్తి రాంప్రసాద్, మండల ఉపాధ్యక్షులు భుక్యా సురేష్ , ప్రధాన కార్యదర్శి మాన్సింగ్, బిచ్చు నాయక్, పాల్గొన్నారు.

## ఎన్సిడి ప్రోగ్రాంలో ఆన్లైన్ నుండి ఏఎన్ఎంలను తొలగించాలి




**కారేపల్లి ఆగష్టు 30 ప్రభాతవార్త:**

ఎన్ సిడి కార్యక్రమంలో భాగంగా ఆన్లైన్ చేసే బాధ్యతల నుండి ఏఎన్ఎం లను తొలగించాలని కారేపల్లి మండల పీహెచ్సీ పరిధిలో విధులు నిర్వహిస్తున్న ఏఎన్ఎంలు శనివారం మండల వైద్యాధికారి బి.సురేష్ కు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాన్ కమ్యూనికేబుల్ డిసీజెస్ (ఎన్ సి డి) ప్రోగ్రాంలో ఏఎన్ఎం లు స్క్రీనింగ్ టెస్ట్ లతోపాటు ఆఫ్ లైన్ లో రిపోర్టులో తయారు చేయాలని గతంలో ఉన్నతాధికారులు తమకు ఆదేశాలు జారీ చేయగా, వారి ఆదేశాల మేరకు మేము పనిచేశామని చెప్పారు.కానీ మరలా ఇప్పుడు ఆఫ్ లైన్ తో పాటు ఆన్లైన్ కూడా ఏఎన్ఎం లను చేయాలని ఒత్తిడి చేస్తున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికే చాలా యాప్స్ ఉండటం కారణంగా మేము తీవ్ర పని ఒత్తిడికి గురై బీపీ,షుగర్,స్పాంటేలైటిస్ లాంటి అనేక వ్యాధులతో, మానసిక రుగ్మతలతో మేము ప్రస్తుతం సతమతమవుతున్నామనీ భావోద్వేగానికి లోనయ్యారు.రోజుకు 10నుండి12గంటల పాటు పనిచేయవలసి వస్తుందనీ,ఒకవైపు ఫీల్డ్ వర్క్ తో పాటు మరొకవైపు ఆన్లైన్ వర్కులు చేయలేకపోతున్నామని, తాము ఎదుర్కొంటున్న సమస్యలను ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి మమ్మలను ఎన్సిడి ప్రోగ్రాం నందు ఆన్లైన్ వర్క్ నుండి మినహాయించేలా చేయగలరని వినతి పత్రంలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కారేపల్లి మండలానికి చెందిన ఫస్ట్, సెకండ్,థర్డ్ ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## ఉరి వేసుకొని యువకుడు ఆత్మహత్య

**కారేపల్లి,ఆగష్టు 30: ప్రభాతవార్త**



ఉరి వేసుకొని యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన సింగరేణి (కారేపల్లి)మండలంలో శనివారం చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.మండల పరిధిలోని కారేపల్లి క్రాస్ రోడ్ (రామలింగాపురం)గ్రామానికి చెందిన షేక్ గోర్ పాషా!!నాని(30)కి తల్లాడ మండలం కల కోడిమ గ్రామానికి చెందిన అనూషతో నాలుగేళ్ల కిందట వివాహమైంది.వీరికి 15 నెలల బాలుడు ఉన్నాడు.గత కొంతకాలంగా భార్య భర్తల మధ్య మనస్పర్థలు ఏర్పడడంతో అనూష పుట్టింటికి వెళ్ళింది.దీంతో మానసికంగా ఆవేదనకు గురైన గోర్ పాషా శనివారం తెల్లవారుజామున వంటింట్లో ఫ్యాన్ ఉక్కుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.మృతుని తండ్రి జానీమియా ఫిర్యాదుతో స్థానిక ఎస్సై బైరు గోపి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.పోలీసులు మృతదేహాన్ని పంచనామా కొరకు ఇల్లెందు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## పంట పొలాలను పరిశీలించిన శాస్త్రవేత్తలు

<u>*తల్లాడ, ఆగస్టు 30, ప్రభాతవార్త*</u>

గత నాలుగు రోజుల నుండి ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు వరి పొలాలను వైరా కృషి విజ్ఞాన్ శాస్త్రవేత్తలు డాక్టర్ టి. చరితాదేవి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ వి. చైతన్య, డాక్టర్ పి. పావని, ఎస్ఎం. ఫణిశ్రీ తల్లాడ ఏఓ ఎండి. తాజుద్దీన్‌తో కలిసి నూతనకల్‌లో పరిశీలించారు. ఈ సందర్భంగా వారు వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పంటలలో చీడపీడలు ఆశిస్తున్నాయని వరిలో కాండం కుళ్ళు తెగులు, బాక్టీరియా, ఆకు ఎండు తెగులు ఆశించడం జరిగిందని, నీటి మట్టానికి ఆనుకున్న పోటాకు పైన నల్లటి చారలతో కూడిన మచ్చలు కూడా ఏర్పడుతాయని, వీటి నిర్మూలనకు హెక్సాకోనజోల్ 5 ఇసి లేదా 5 ఎస్‌సి 2మి.లీ లేదా వాలిడామైసిన్ 2 మి.లీ ప్రాపికోనజోల్ 1 మి.లీ లేదా



టెబుకోనజోల్ 1 మి.లీ 15 రోజుల వ్యవధిలో 2 సార్లు పిలకల కింది వకు తడిచేలా పిచికారి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఈఓ త్రివేణి, రైతులు కళ్యాణపు వెంకటేశ్వరరావు, కళ్యాణపు కృష్ణయ్య, పొనుగుమాటి రమేష్, కళ్యాణపు రాంబాబు, కళ్యాణపు మధు, శ్రీను పాల్గొన్నారు.

## కేశవాపురంలో ఇందిరమ్మ ఇళ్ళను పరిశీలించిన తహాశీల్దార్

<u>*తల్లాడ, ఆగస్టు 30, ప్రభాతవార్త :*</u>

మండల పరిధిలోని కేశవాపురం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ళను తహాశీల్దార్ పి. సురేష్‌కుమార్ శనివారం పరిశీలించారు. గతంలో కేశవాపురం గ్రామంలో 20 డబుల్ బెడ్రూం గృహాలు మంజూరు కాగా అప్పట్లో అధికారులు 18 మందిని ఎంపిక చేసి 2 గృహాలను నిరుపయోగంగా ఉంచారు. ఇటీవల గ్రామస్థులు కొందరు ఖాళీగా ఆ రెండు గృహాలను అర్హులైన లబ్దిదారులకు మంజూరు చేయాలని కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించగా, ఆయన ఆదేశాల మేరకు తహాశీల్దార్ వెళ్ళి గృహాలను పరిశీలించి పేదలు ఎవరైతే ఉంటారో వారు డబుల్ బెడ్రూం కోసం దరఖాస్తు చేసుకుంటే విచారించి ఇళ్ళు



మంజూరు చేస్తామని, ఈ మేరకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వనిగండ్ల అశోక్, శ్రీకాంత్, మన్నేపల్లి రామారావు, నారికొండ శ్రీనివాసరావు, రామారావు పాల్గొన్నారు.

## ఆదర్శ రైతుకు సన్మానం...

<u>*పెనుబల్లి, ఆగస్టు 30, ప్రభాతవార్త:*</u>

బలరాముని జయంతి సందర్భంగా శనివారం ఆదర్శ రైతుకు భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో ఆదర్శ రైతుకు సన్మానం చేశారు. పెనుబల్లి మండలం గంగదేవిపాడు గ్రామానికి చెందిన ఆదర్శ రైతు జంగాల రాఘవులు సంధ్యారాణి లకు భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో బలరాముని జయంతి సందర్బంగా సన్మానం చేశారు. వ్యవసాయంలో ఆధునిక పద్ధతులు పాటిస్తూ, రైతులకు సలహాలు ఇస్తూ, వారి అభివృద్ధి కి పరోక్షంగా సహకరిస్తున్న రాఘవులును సన్మానించడం జరిగిందని సంఘ్ నిర్వాహకులు తెలిపారు. బలరాముని జయంతిని రైతు దినోత్సవంగా ప్రకటించాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘ్ నిర్వాహకులు గోగినేని రమేష్, అనిల్



కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## గణపతి మండపాలలో ప్రత్యేక పూజలు చేసిన మాజీ ఎమ్మెల్యే..

<u>*సత్తుపల్లి ఆగస్టు 30 ప్రభాతవార్త :*</u>



గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సత్తుపల్లి పట్టణంలోని పలు మండపాల్లో కొలువుదీరిన గణనాథులు లను మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య శనివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆయనకు ఆలయ కమిటీ బాధ్యులు సాదరంగా స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేయించి శాలువాలతో సన్మానించారు. సత్తుపల్లి శ్రీ కోదండ రామాలయంలో కొనసాగుతున్న నవరాత్రి గణపతి వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పాల్గొనగా ఉత్సవ కమిటీ చైర్మన్ కో చైర్మన్లు వందనపు సత్యనారాయణ సోమిశెట్టి శ్రీధర్లు స్వాగతం పలికి ఆయనతో పూజలు చేయించారు. అలాగే జెవిఆర్ పార్కు ఎదురుగా ఉన్న శ్రీ ప్రసన్న గణపతి



మండపంలో సండ్రం వెంకట వీరయ్య దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు, అనంతరం ఆయనకు ఆలయ కమిటీ సన్మానం చేశారు. అదేవిధంగా పట్టణంలోని ద్వారకాపురి కాలనీలోని ఏం చేసి ఉన్న శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయంలో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య దర్శనం చేసుకొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు ద్రోణం రాజు మల్లికార్జున శర్మ స్వాగతం పలికి ఆయనతో ప్రత్యేక పూజలు చేయించారు. పట్టణంలోని పలు గణేష్ నవరాత్రులు మండపాల్లో కొలువుదీరిన గణనాథుల్ని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆయనతోపాటు మాజీ మున్సిపల్ చైర్మన్ కూసం పూడి మహేష్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేష్ రావు, ఆ పార్టీ నాయకులు వల్లభనేని పవన్ హరికృష్ణ రెడ్డి షేక్ చాంద్ పాషా అమరవారపు కృష్ణారావు, మల్లూరు అంకమరాజుతదితరులు హాజరైయ్యారు.

## శ్రీ వీర బ్రహ్మేంద్ర నగర్ లో పూజలందుకుంటున్న గణనాధుడు

<u>*కల్లూరు, ఆగస్టు 30, ప్రభాతవార్త:*</u>

ఎమ్మెల్యే డాక్టర్ రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ అభినందనలతో పట్టణ పరిధిలోని శ్రీ వీర బ్రహ్మేంద్ర నగర్ లో గల కమ్యూనిటీ హాల్ లో వినాయకుని పూజలు కార్యక్రమాలు, ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ కార్యక్రమాల్లో భక్తులు విరివిగా పాల్గొని



భక్తిశ్రద్ధలతో పూజ కార్యక్రమాలు జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా భక్తులందరికీ వీర బ్రహ్మేంద్ర ఉత్సవ కమిటీ వారు అభినందనలు తెలిపారు.




## సిపిఎం పోరాటంతో ఫలించిన విజయం...

### - స్పందించిన పంచాయతీ కార్యదర్శికి ధన్యవాదాలు

<u>*పెనుబల్లి, ఆగస్టు 30, ప్రభాతవార్త:*</u>




మండల పరిధిలోని కొత్తలంక పల్లి గ్రామపంచాయతీ పరిధిలోని సమస్యలను పరిష్కరించుటకు సిపిఎం ఆధ్వర్యంలో సర్వే నిర్వహించి వచ్చిన సమస్యలను గ్రామపంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకొచ్చిన నాలుగు సమస్యలలో శనివారం రెండు సమస్యల పరిష్కారం చేసినందుకు, సిపిఎం మండల కమిటీ, కొత్తలంక పల్లి గ్రామ కార్యదర్శి కి, అధికారులకు, కృతజ్ఞతలు తెలిపారు. మిగిలిన సమస్యలు పరిష్కారంలో కూడా చొరవ చూపాలని కోరారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ సాధ్యమైనంత త్వరగా గిరిజన విద్యార్థుల కు పాఠశాల భవనం ఏర్పాటు చేయాలని, కనీసం అద్దె భవనంలో కైనా తక్షణమే మార్పు చేయాలని, ఈ సమస్యపై ఉన్నతాధికారులు తక్షణ స్పందించాలని, గిరిజనులకు వాటర్ ట్యాంక్ ద్వారా రావాలసిన మంచినీటిని పరిష్కరించాలని, అధికారులకు విన్నవించారు. పంచాయతీ కార్యదర్శికి ధన్యవాదాలు తెలియజేసిన వారిలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠల్ రావు, సిపిఎం మండల కార్యదర్శి గాయం తిరపతి రావు, సిపిఎం మండల కమిటీ సభ్యులు తడికమళ్ళ చిరంజీవి, గ్రామ శాఖ కార్యదర్శిలు గుడిమెట్ల బాబు, పోతిని బుచ్చయ్య, చిలక రమణ, లు కృతజ్ఞతలు తెలిపారు.

## దాతృత్వం చాటుకున్న కుంచాల గోపి, విజయ

<u>*కల్లూరు, ఆగస్టు 30, ప్రభాతవార్త:*</u>



స్థానిక రామనగర్ కు చెందిన కుంచాల గోపి, విజయ దంపతులు గోపి తండ్రి కుంచాల శ్రీను జ్ఞాపకార్థం స్ఫూర్తి ఫౌండేషన్ వారికి ఒక పలక.. ఒక బలపం... ఒక పుస్తకం కార్యక్రమానికి ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు అందించమని 60 నోటు బుక్స్, పెన్సిల్స్ 80 బాక్స్ లను ఫౌండేషన్ ఆఫీస్ నందు శనివారం స్ఫూర్తి ఫౌండేషన్ సభ్యులు వరకా రామారావు కి అందించారు. కుంచాల గోపి, విజయ గారి దాతృత్వానికి స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ వుయ్యూరి శ్రీవ్యాల్, వాలంటీర్లు కృతజ్ఞతలు తెలిపారు.



# ఇచ్చిన హామీని నిలబెట్టుకోకపోతే సీఎం రేవంత్ రెడ్డి తో తాడో, పేడో తేల్చుకుంటాం





*నేలకొండపల్లి ఆగస్టు 30 ప్రభాతవార్త:*
సెప్టెంబర్ తొమ్మిది లోపు కాంగ్రెస్ ఇచ్చిన హామీని బెట్టుకోకపోతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో తాడో, పేడో తేల్చుకుంటామని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ తీవ్రంగా హెచ్చరించారు. వికలాంగులు, వృద్ధులు, వితంతువుల పెన్షన్ల పెంపు కోరుతూ సెప్టెంబర్ 9వ తేదీన హైదరాబాదులో తలపెట్టిన భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ శనివారం నేలకొండపల్లి లోని ఫంక్షన్ హాల్ నందు జరిగిన పాలేరు నియోజకవర్గ స్థాయి వికలాంగుల, వృద్ధుల వితంతువుల, చేయూత పెన్షన్ దారుల సన్నాహక గర్జన సభ లో ముఖ్య అతిథిగా విచ్చేసిన పద్మశ్రీ మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ వికలాంగులకు పెన్షన్ రూ.6వేలకు పెంచాలని, సమస్త చేయూత పెన్షన్ దారులకు రూ.4 వేలకు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో లక్షలాదిమంది పెన్షన్ దారులతో హైదరాబాదుకు తరలి వెళ్లి ముట్టడి చేస్తామని ఆయన చెప్పారు. అంతకు ముందు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ కు వికలాంగులు, వితంతువులు, వృద్ధులు, ఎమ్మార్పీఎస్ , ఎం.ఎస్ .పి శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో విహెచ్ పి ఎస్ జాతీయ, రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు సామినేని భవాని చౌదరి, కట్టెకోల వెంకటేశ్వర్లు గౌడ్, బొజ్జ జీవరత్నం, సీతారాములు, చెరుకుపల్లి శ్రీను, అజ్మీరా భారతి, గుంజులూరి రాంబాబు, ఇనుప ఉపేందర్, తోడేటి మల్లికార్జున్, రంగా, వీరబాబు, షేక్ సైదాబీ, సయ్యద్ సైదాబీ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులుతూరుగంటి అంజయ్య మాదిగ, , నేలకొండపల్లి మండల అధ్యక్షుడు మాదాసు వెంకన్న, ఎమ్మార్పీఎస్,ఎం.ఎస్ .పి జిల్లా, మండల నాయకులు తోళ్ళ వెంకన్న, పొట్టపెంజర బాలస్వామి, గుండెపొంగు శ్రీకాంత్, పడిశాల నాగేశ్వరరావు, గోవింద, సురేష్, భద్రం, యంత్రాతి గోపాలరావు, వీరస్వామి, వడ్లమూడి వెంకటేశ్వర్లు, పులిపాటి వెంకన్న, వెంకట్రావు, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## డైవర్షన్ తెచ్చిన తిప్పలు

### -అధికారుల నిర్లక్ష్యంతో తప్పిన పెను ప్రమాదం

### -బిక్కుబిక్కుమంటున్న మున్నేరు పరివాహక ప్రజలు

*ఏదులాపురం మున్సిపాలిటీ, ప్రభాతవార్త :*



మున్నేరు వాగును ఎంతో ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని గత ప్రభుత్వం యోగించి అందుకు అడుగులు వేసి మున్నేరువాగుపై కేబుల్ బ్రిడ్జి నిర్మాణం చేయాలని నిర్ణయించుకోగా ప్రస్తుతం ప్రభుత్వం కూడా దానికి సహకరించి మరింత ముమ్మరంగా అడుగులు వేస్తున్నారు. కానీ అధికారుల నిర్లక్ష్యం .. ప్రణాళిక లోపం పలువురు ప్రజలకు ప్రాణసంకటంగా మారింది. వివరాలలోకి వెళితే ... కేబుల్ బ్రిడ్జి నిర్మాణ దృష్ట్యా వరంగల్ క్రాస్ రోడ్డు వద్ద డైవర్షన్ రోడ్డును ఏర్పాటు చేయకపోవడంతో అవగాహన లేని పలు వాహనాలు ప్రమాదాల భారిన పడుతున్నాయి. ఈ క్రమంలో శుక్రవారం రాత్రి సమయంలో హైద్రాబాద్ నుంచి అశ్వారావుపేటకు ఖమ్మం మీదుగా వెళ్తున్న భారీ బరువు గల లారీ డైవర్షన్ చేస్తుండగా మున్నేరు నిర్మాణ పనులు చేపడుతున్న ప్రదేశం వైపు జారింది. ఆ పక్కనే ఉన్న ఇండ్లపై పడిపోసాగగా చివరి క్షణంలో ఆగింది. గాఢ నిద్రలో ఉన్న ఆ నివాసంలోని ప్రజలు తేరుకుని లేచి చూడగా గుండెలపై చేతులు వేసుకుని దేవుడు దీవెనలు ఉన్నాయి కాబట్టి బతికి బట్టకట్టామని, లేదంటే శాశ్వతంగా నిద్రపోయే వాళ్ళమని వాపోయారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు డైవర్షన్‌ను ఏర్పాటు చేసి ప్రమాదాలకు తావు లేకుండా పటిష్ట ప్రణాళిక బద్ధంగా మున్నేరు వాగుపై కేసుల్ బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టాలని పలువురు ప్రయాణికులు, చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు కోరుతున్నారు.

### సాంకేతిక సహాయకులు వెంకటేశ్వర్లు సేవలు అభినందనీయం:

*తిరుమలాయపాం, ఆగష్టు 30(ప్రభాత వార్త)*
ఏమారుగా 25 సంవత్సరాల పాటుగా ఉపాధిహామీ పథకం ప్రాజెక్ట్ లో ఉద్యోగిగా పలు మండలాల్లో,వివిధ హోదాల్లో విధులు నిర్వర్తించి మచ్చలేని వ్యక్తిగా పదవి విరమణ చేస్తున్న కటారపు వెంకటేశ్వర్లు సేవలు అభినందనీయం అని ఎంపిడిఓ షేక్ సిలార్ సాహెబ్ అన్నారు. మండలంలోని మహాత్మాగాంధి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ప్రాజెక్ట్ లో సాంకేతిక సహాయకులుగా(టిఏ) పనిచేసివెంకటేశ్వర్లు పదవీ విరమణ సందర్భంగా శనివారం మండల ప్రజాపరిషత్,ఉపాధి హామీ కార్యాలయం ఉద్యోగులు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వహించిన సన్మాన సభలో ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో భాగంగా పని చేసిన ప్రతి చోట తోటి సహోద్యోగులు, అధికారులు,ప్రజలతో మమేకమై ఉత్తమ ఉద్యోగిగా మన్ననలు పొందటం గర్వకారణం అని తెలిపారు.అనేక రకాల ఒత్తిడి,సమస్యలు ఎదురైనప్పటికి అవన్నీ అధిగమించి తన విధులు నిర్వహించి క్రమశిక్షణ కలిగిన ఉద్యోగిగా వెంకటేశ్వర్లు పేరు పొందారని కొనియాడారు.ప్రతి మగాడి విజయం వెనుక ఆడవాళ్లు ఉంటారనేది ఎంత నిజమో వెంకటేశ్వర్లు విజయంలో కూడా ఆయన సతీమణి విజయకుమారి ప్రోత్స హం ఎంతగానో ఉందని వారి కుటుంబ అన్యోన్యత ద్వారా తెలుస్తుందని తెలియజేశారు. వెంకటేశ్వర్లు,విజయ కుమారి దంపతులను ఘనంగా సత్కరించారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి.!



*తిరుమలాయపాలెం, ఆగస్టు 30(ప్రభాత వార్త)*
శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తిరుమలయపాలెంలో ఫిజికల్ డైరెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న దోనవాన్ గంగాప్రసాద్ పదవి విరమణ వేడుకలు ఘనంగా జరిగినాయి. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రధానోపాధ్యాయురాలు విజయ కుమారి మాట్లాడుతూ..క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని,చిన్నతనం నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. పట్టుదల ఉంటే ఏదైనా సాధింవచ్చని పేర్కొన్నారు. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పెసర ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ...క్రీడలు ఐక్యతను చాటి చెబుతాయని కుల, మత ,లింగ ,వర్ణ వివక్షత లేకుండా విద్యార్థులలో ఐకమత్యాన్ని పెంపొందించడానికి క్రీడలు తోడ్పడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాలల్లో పనిచేస్తున్న ఫిజికల్ డైరెక్టర్లు సైదులు, చంద్రకళ, షబానా, సుజాత ,కవిత, పాపారావు, రాజేశ్వరి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఏవి నాగేశ్వరరావు, నరేందర్, కట్టా శ్రీనివాస్, హమీద్, శ్యామ్ కుమార్, శోభన, గోపమ్మ, కృష్ణ కళ, విజయలక్ష్మి ్మ, శ్రీదేవి, శేషఫని, హనుమంతు రఘుబాబు, ప్రసాద్, తదిత ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి చొరవ చూపిన అధికారులకు ధన్యవాదాలు

*కూసుమంచి, ఆగస్టు30 (ప్రభాతవార్త) :*
మండల కేంద్రంలోని వివిధ సమస్యలను గత కొన్ని రోజుల క్రితం గ్రామసభలో బీజేపీ నాయకులు ప్రస్తావించారు. స్పందించిన ఎమ్మార్వో రవి కుమార్, ఎంపీడీవో రామచంద్ర రావు, కార్యదర్శి నీరజతో కలసి శనివారం డబుల్ బెడ్ రూమ్ కాలనీ వాసుల ప్రధాన రోడ్డును, వీధులను, అక్కడి పరిస్థితులను పరిశీలించడం జరిగినది. డబుల్ బెడ్ రూమ్ కాలనీవాసులు పడుతున్న ఇబ్బందులను గమనించి వెంటనే ప్రస్తుతం తాత్కాలికంగా గోతులను పూడ్చివేస్తూ మట్టి రోడ్డును పూర్తి చేస్తామని హామీ ఇవ్వడం జరిగినది. సీసీ రోడ్ల నిర్మాణం ప్రతిపాదనలు ప్రభుత్వం కు అందజేస్తామని తెలిపారన్నారు. మండల కేంద్రంలోని వివిధ వీధులను పరిశీలించి పారిశుధ్య పనులు వేగవంతం చేయడంతో పాటు, వెంటనే తగిన చర్యలు తీసుకోవాల్సి ందిగా స్థానిక పంచాయతీ కార్యదర్శి నీరజకు ఆదేశాలు ఇవ్వడం జరిగినది. బస్టాండ్ నిర్మాణము అంగన్వాడి కేంద్రాల వివిధ ఏరియాలో శాశ్వత భవన నిర్మాణాలు ఏర్పాటు, ప్రైమరీ స్కూల్ యందు అదనపు గదుల నిర్మాణము, మండల కేంద్రంలోని సీసీ రోడ్ల నిర్మాణము తదితర సమస్యలను బీజేపీ నాయకుడు గుండా ఉపేందర్ రెడ్డి వివరించగా వారు ప్రతిపాదనలను ప్రభుత్వానికి అందజేస్తామని హామీ ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా బీజేపీ నాయకుడు గుండా ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ సమస్యలపట్ల వెంటనే స్పందించిన అధికారులకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. విన్నవించిన వెంటనే పరిశీలించినంత త్వరగా వాటిని పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులతో పాటు, గుండా ఉపేందర్ రెడ్డి, ఆయా కాలనీల ప్రజలు పాల్గొన్నారు.




## కొత్త కార్డుదారులకు రేషన్ బియ్యం సరఫరా



*నేలకొండపల్లి, ఆగస్టు 30 ప్రభాతవార్త:*
జిల్లాలో కొత్త రేషన్ కార్డుదారులకు కూడ సెప్టెంబర్ నెలలో రేషన్ బియ్యంను అందించనున్నట్లు సివిల్ సప్లయిస్ జిల్లా మేనేజర్ జి.శ్రీలత వెల్లడించారు. శనివారం నేలకొండపల్లి లోని సివిల్ సప్లయిస్ మండల లెవల్ స్టాక్ పాయింట్ ను ఆమె ఆకస్మికంగా సందర్శించి తనీఖీ చేసారు. పలు రికార్డులను పరిశీలించారు. గోడౌన్ లోని బియ్యం నిల్వలను తనీఖీ చేశారు. బియ్యం దుకాణాలకు సరఫరా విషయం పై సివిల్ సప్లయిస్ అధికారులతో ఆమె చర్చించారు. ఈ సందర్భంగా జిఎం శ్రీలత విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో కొత్త రేషన్ కార్డుదారులకు కూడ బియ్యంను అందించేందుకు చర్యలు తీసుకున్నట్లు ఆమె చెప్పారు. సెప్టెంబర్ నెలకు సంబంధించి 748 రేషన్ దుకాణాలకు 5,783 మెట్రిక్ టన్నుల బియ్యంను కేటాయించినట్లు చెప్పారు. శుక్రవారం నాటికి 3,152 మెటిక్ టన్నుల బియ్యం రేషన్ దుకాణాలకు చేరినట్లు చెప్పారు. మరో రెండు రోజులలో జిల్లాలోని అన్ని దుకాణాలకు బియ్యం చేరాలని ఆదేశించినట్లు ఆమె చెప్పారు. అందుకు అవసరమైన రవాణా ఏర్పాట్లు చేసుకోవాలని ఆమె చెప్పారు. అనుకున్న సమయంకు రేషన్ దుకాణాలకు బియ్యం చేరాలని చెప్పారు. ట్రాన్స్ పోర్ట్ విషయంలో నిరక్ష ్యం చేస్తే సహించేది లేదని ఆమె హెచ్చరించారు. రేషన్ డీలర్ లు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన ఆందోళన వచ్చే నెల 5 వ తేది నాటికి పరిష్కారం జరగవచ్చునని చెప్పారు. బియ్యం పంపిణీకి ఎలాంటి అడ్డంకులు లేకుండా ప్రభుత్వం చూస్తుందని ఆమె తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో సివిల్ సప్లయిస్ అధికారులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు సహకరించండి

*నేలకొండపల్లి, ఆగస్టు 30 ప్రభాతవార్త:*
స్థానిక సంస్థల ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు సహకరించాలని నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య వెల్లడించారు. శనివారం నేలకొండపల్లి మండల పరిషత్ కార్యాలయం నందు జరిగిన వివిధ రాజకీయ పార్టీల నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. త్వరలో జరగనున్న ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీల నాయకులు సహకారం చాలా అవసరం అన్నారు. ఎన్నికల సంఘం నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని సూచించారు. జిల్లాలోనే మండలం ఆదర్శంగా ఎన్నికలు నిర్వహించిన ఘనతను సమన్వయంతో సాధించేందుకు సహకరించాలని ఆయన కోరారు. ఓటర్ల జాబితా పై అభ్యంతరాలు పరిశీలన చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో మండల తహసీల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లు, మండల పంచాయతీ అధికారి శివ, ఎస్సై పి.సంతోష్, నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, సిపియం నాయకులు కె.వీ.రెడి, ఏటుకూరి రామారావు, టిఆర్ఎస్ నాయకులు షేక్ హుస్సేన్, మాదాసు ఆదాం, సోడేపొంగు ప్రశాంత్, కాంగ్రెస్ నాయకులు నెలూరి భద్రయ్య, బొడ్డు బొందయ్య, వంగవీటి నాగేశ్వరరావు, మామిడి వెంకన్న, బచ్చలకూరి నాగరాజు, గుడిబోయిన వెంకటేశ్వర్లు, గరిడేపల్లి రామారావు, కడియాల నరేష్,టిడిపి నాయకులు ఆరెకట్ల కొండలరావు, సీపీఐ నాయకులు కర్నాటి భానుప్రసాద్, మారిశెట్టి వెంకటేశ్వరరావు, బిజేపి నాయకులు సూరేపల్లి జ్ఞానరత్నం, సీపీఐ ఎంఎల్ నాయకులు చిర్రా బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరు ఏరియాలో 77 శాతం బొగ్గు ఉత్పత్తి నమోదు

- ఇప్పటివరకు ఏరియాలో 2165 ఎంఎం వర్షపాతం
- మండలంలోని పగిడేరులో 500 మెగావాట్ల సామార్థ్యంగల జీయో థర్మల్ ప్లాంట్ ఏర్పాటు యోచన
- వచ్చేనెలలో పర్యటించనున్న వోఎన్‌జీసీ అధికారులు
- మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్



**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 30 :**

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాకు ఈనెల నిర్ధేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 7 లక్షల58వేల 500 టన్నులకు గాను 5లక్షల 27వేల 755 టన్నులు సాధించి 77 శాతం బొగ్గు ఉత్పత్తి నమోదుచేసినట్లు ఏరియా జీఎం దుర్గం రామచందర్ తెలిపారు. ఆయన శనివారం స్థానిక జీఎం కార్యాలయంలోని కాన్ఫిరెన్స్ హాల్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వర్షం వలన ఓబీ వెలికితీతతో పాటు బొగ్గు ఉత్పత్తిలో వెనుక బడ్డామని. ఈ ఏడాది మే, జూన్, జూలై, ఆగస్టు నెలల్లో ఏరియాలో 2165 ఎంఎం శాతం వర్షపాతం నమోదైందన్నారు. సమిష్టి కృషితో సాధ్యమైనంత వరకు రక్షణతో కూడిన ఉత్పత్తి పైనే ప్రత్యేక దృష్టి పెడుతున్నామన్నారు. మణుగూరు ఓసీ విస్తరణ కోసం భూ సేకరణ ప్రక్రియ వేగవంతంగా జరుగుతుందని, ఇప్పటికే ప్రజాభిప్రాయ సేకరణ విజయవంతగా ముగిసిందని, ఇందుకు కృషి చేసిన, సహకరించిన ప్రతిఒక్కరికి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. అదేవిధంగా ఈనెలలో ఏరియా 5లక్షల 82వేల 755టన్నుల బొగ్గు రవాణా చేయడం జరిగిందన్నారు. ముఖ్యంగా ఓవర్ బర్డెన్ డిపార్ట్‌మెంటల్‌గా 12 లక్షల క్యూబిక్ మీటర్ల లక్ష్యానికి గాను 9లక్షల 10వేల క్యూబిక్‌మీటర్లు వెలికితీసి 76శాతం నమోదు చేసినట్లు, వర్షం వలన ఓబీ వెలికితీతలో వెనుక బడ్డామన్నారు. మణుగూరు ఏరియాకు నిర్ధేశించిన లక్ష్యాన్ని సాధించేందుకు సమిష్టిగా కృషిచేస్తున్నామని తెలిపారు. సింగరేణి సంస్థ భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని మణుగూరు మండలంలో పగిడేరు గ్రామంలో వోఎన్‌జీసీ ఆధ్వర్యంలో సుమారు 500 మోగావాట్ల సామార్ధ్యంగల జీయో థర్మల్ విద్యుత్ ప్లాంట్ నిర్మించే యోచనలో ఉన్నట్లు, ఇందుకు అవసరమైన ప్రయోగాలు జరుగుతున్నాయని, వచ్చేనెలలో వోఎన్‌జీసీ అధికారులు పర్యటించనున్నట్లు తెలిపారు. ఇప్పటికే పగిడేరులో ఏర్పాటు చేసిన 20 కీలోవాట్ల సామార్ధ్యంగల జీయో థర్మల్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ అనుకున్నట్లుగా విజయవంతం కాలేదన్నారు. కొత్తగా గ్రామంలో ఎక్కడ ప్లాంట్ ఏర్పాటు చేయాలనేది ఇంకా నిర్ణయించలేదని, ఎక్కడ ఉడుకునీరు అత్యధిక ఉష్ణోగ్రత నమోదు అవుతుందో ఆ ప్రాంతలో కొత్తగా పరీక్షలు జరిపిన తర్వాత నిర్ణయం తీసుకుంటారన్నారు. పగిడేరు గ్రామానికి ఎటువైపు అనేది ఇంకా నిర్ణయించలేదన్నారు. ఈ నెలలో మణుగూరు ఓసీలో బొగ్గు ఉత్పత్తి ప్రక్రీయ పనులు ప్రారంభించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, ఏజీఎం(ఐఈడీ) సీతారాంబాబు, కేపీయూజీ ఏజెంట్ వీరభద్రరావు, మణుగూరుఓసీ పీవో చంద్రశేకర్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ వెంకటరామారావు, డీజీఎం(సివిల్)శివప్రసాద్, పర్యావరణ అధికారి శ్రీనివాసరావు, ఏరియా ఎస్టేట్ ఆఫీసర్ స్వప్న, ఏరియా ఆస్పత్రి సూరింటెండెంట్ డాక్టర్ జ్యోతిర్మయి, సీనియర్ పీవో సింగు శ్రీనివాసరావు, సెక్యూరిటీ ఆఫీసర్ కె.శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

# వృద్ధులా,వికలాంగుల పెన్షన్లు పెంచాల్సిందే

- నియోజకవర్గం సన్నాహక సమావేశంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ డిమాండ్
- భారీ ఎత్తున తరలివచ్చిన వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు




**బోనకల్, ప్రభాతవార్త :**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పెన్షన్ల పెంపు అంశం విస్మరించబడిందని విమర్శలు వస్తున్నాయనీ,ఆరు గ్యారెంటీల్లో భాగంగా పెన్షన్ పథకం కొనసాగుతున్నప్పటికీ.. ఎన్నికల సమయంలో ఇచ్చిన పెంపు హామీ ఇప్పటికీ నెరవేరలేదని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ రేవంత్ ప్రభుత్వం పై అసంతృప్తి వ్యక్తం చేశారు, శనివారం ఎస్సార్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి సన్నాహక సమావేశానికి ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడ్జెట్ లోపం కారణమని ప్రభుత్వం చెప్పుకుంటున్నప్పటికీ ప్రజలు నమ్మకం కోల్పోతున్నారని భావిస్తున్నారన్నారు.ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలని,ప్రత్యేకంగా దివ్యాంగుల,వృద్ధుల పెన్షన్ పెంపు తక్షణమే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన వెంటనే, మొదటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆసరా పథకాన్ని ప్రవేశపెట్టారు.సమాజంలోని బలహీన వర్గాలకు, ముఖ్యంగా వృద్ధులు, వితంతువులు,దివ్యాంగులు, గిరిజనులు,హెచ్ఐవి ఎయిడ్స్ బాధితులకు ఆర్థిక భరోసా కల్పించడం ఈ పథకం ఉద్దేశమనిఅన్నారు.అంతక ముందు నుంచే పెన్షన్ సౌకర్యం ఉన్నప్పటికీ తక్కువగా లబ్ధి పొందేవారనీ,ప్రారంభంలో వృద్ధులు,వితంతువులు రూ.200 నుంచి రూ.1000, దివ్యాంగులకు నెలకు రూ.500 నుంచి రూ.1500 వరకు పెంచారు. రెండో సారి 2019 సంవత్సరంలో వృద్ధులు,వితంతువులకు రూ.1000 నుంచి రూ. 2000 వరకు.. దివ్యాంగులు రూ.1500 నుంచి రూ.3000 వరకు పెంచారన్నారు,ఇక 2023 సంవత్సరంలో దివ్యాంగులకు రూ.3000 నుంచి రూ.4000 వేలకు పెంచారని,వృద్ధులు,వితంతువులకు రూ.2000 నుంచి రూ.4000 వరకు పెంచుతామని ప్రకటన చేశారు కానీ,ప్రభుత్వం మారడంతో ఆ హామీ అమలు కాలేదన్నారు,తమ ప్రభుత్వం వస్తే అమలు చేస్తామని అంతే కాకుండా దివ్యాంగులకు ఏకంగా రూ.6 వేలు ఇస్తామని చెప్పిన ఆనాటి పీసీసీ అధ్యక్షులు ప్రస్తుత సిఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇప్పటి వరకు ఆ ఊసేలేకుండా పోయిందని వెంటనే పెన్షన్ల పెంపు జరగాలని మంద కృష్ణ మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఎంబీబీఎస్ సీటు సాధించిన ఆర్టీసీ ఉద్యోగి కూతురు మాధురి....

- అభినందించిన డీఎం రాజ్యలక్ష్మీ...

**సత్తుపల్లి ఆగస్టు 30 ప్రభాతవార్త:**



సత్తుపల్లి ఆర్టీసీ డిపోకు చెందిన సేఫ్టీ డ్రైవింగ్ ఇనస్ట్రక్టర్ ( ఎస్ డి ఐ ) వింజమూరి ప్రభాకర్, కవిత దంపతుల కుమార్తె మాధురి ఎంబీబీఎస్ లో సీటు సాధించటం పట్ల సత్తుపల్లి ఆర్టీసీ డీఎం రాజ్యలక్ష్మీ కార్యాలయంలో శనివారం ఆమెకు శాలువాతో ఘనంగా సన్మానించారు. మాధురిని ఆదర్శంగా తీసుకుని యువత ఉన్నతంగా రాణించాలని డీఎం కోరారు. తన కూతురు ఎంబిబిఎస్ సాధించడానికి నిరంతరం కృషిచేసిన తల్లిదండ్రులను ఈ సందర్భంగా డిపో మేనేజర్ ప్రత్యేకంగా అభినందించారు. రాజమండ్రిలోని జీఎస్ఎల్ కళాశాలలో సీటు సాధించిన మాధురి మాట్లాడుతూ తాను సీటు సాధించడం పట్ల కృషి చేసిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఎంఎఫ్ చిలువేరు .సాహితీ, డీఐ వింజమూరి ప్రభాకర్, వీబీఓ కిన్నెర ఆనందరావు తదితరులు ఉన్నారు.

# సత్తాచాటిన భద్రాద్రి కుర్రోళ్లు...

- ఆంధ్రాలో దుమ్మురేపిన జిల్లా క్రీడాకారులు
- అంతరాష్ట్ర "అండర్-17" క్రికెట్ ట్రోఫీ కైవసం
- ఫైనల్స్ లో బీసీసీ (వెస్ట్ గోదావరి)పై బీకేసీఏ (భద్రాద్రి) ఘనవిజయం

**కొత్తగూడెం టౌన్, ఆగస్టు 30 - ప్రభాతవార్త:**




ఏ స్టేట్ అయినా...ఏ ప్రాంతమైనా... ఏ ప్లేస్ అయినా కానీ విజయం మనదే అంటూ మరోసారి తమ సత్తాను చాటుకున్నారు భద్రాద్రి కుర్రోళ్లు... ప్రత్యర్థి జట్టు ఎంత పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించినా కానీ దాన్ని అవలీలగా ఎదుర్కొని గెలిచి చూపించడమే వారి వంతైంది. మన జిల్లాలోనే కాదు ఆంధ్రాలో కూడా వారు తమ క్రీడా పటిమను నిరూపించుకున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతిలో గల తిరుమలగుంట కేవీఎస్ టీగ్రౌండ్‌లో గత నాలుగు రోజులుగా జరిగిన "అండర్-17 ఇంటర్ స్టేట్ టోర్నమెంట్ 2025" క్రికెట్ ట్రోఫీని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రమైన కొత్తగూడానికి చెందిన బీకేసీఏ17 జట్టు కైవసం చేసుకుంది. ఫైనల్స్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వెస్ట్ గోదావరికి చెందిన బాలాజీ క్రికెట్ కోచింగ్ (బీసీసీ) జట్టు నిర్ణీత 20 ఓవర్లలో ఇచ్చిన 88 పరుగుల లక్ష్యాన్ని 14 ఓవర్లలో బీకేసీఏ జట్టు చేదించి ఘన విజయాన్ని సాధించింది. మొదటి ఇన్నింగ్స్ లో బీసీసీ జట్టు నుంచి లాంగ్ స్టాండింగ్ పార్ట్నర్ షిప్ తో దత్త శివరాం 23 పరుగులు, విఘ్నేష్ 34 పరుగులు చేసి మంచి స్కోర్ ని నెలకొల్పారు. బీసీసీ జట్టు మొదటి ఇన్నింగ్స్ లో మొత్తం 87/10 పరుగులు సాధించి తమ ప్రత్యర్థి జట్టు అయిన బీకేసీఏ జట్టుకి 88 పరుగుల లక్ష్యాన్ని ఇచ్చింది. సెకండ్ ఇన్నింగ్స్ లో ఓపెనింగ్ బ్యాట్స్మెన్ గా దిగిన గౌతంరెడ్డి, అబుల్ బర్కత్ స్వల్ప స్కోర్ తో ఆటని కొనసాగించారు. ఫస్ట్ డౌన్ లో బ్యాటింగ్ బరిలోకి దిగిన సాయి సాకేత్, అబుల్ లాంగ్ స్టాండింగ్ పర్ఫామెన్స్ తో మంచి స్కోర్ ని నెలకొల్పారు. థర్డ్ డౌన్లో బ్యాటింగ్ బరిలోకి దిగిన గణేష్, సాయి సాకేత్ ల మధ్య మంచి పార్ట్నర్ షిప్ నెలకొని 88/3తో బీకేసీఏ జట్టు విజయ బావుట ఎగురవేసింది. అదేవిధంగా బీకేసీఏ జట్టు నుంచి బౌలర్ అబుల్ నిర్ణీత 4 ఓవర్లలో 15 పరుగులు ఇచ్చి 3 వికెట్లు తీసి "ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్"గా, "బెస్ట్ బౌలర్"గా నిలిచాడు. బీసీసీ జట్టు నుంచి 39 బంతుల్లో 34 పరుగులు సాధించిన విఘ్నేష్ బెస్ట్ బ్యాటర్ గా రాణించాడు. ఈ ట్రోఫీ ఫైనల్స్ లో బీకేసీఏ జట్టు విన్నర్స్ గా నిలవగా, బీసీసీ జట్టు రన్నర్స్ గా నిలిచింది. ఫైనల్స్ వరకు చేరుకున్న ఇరుజట్లను టోర్నమెంట్ ఆర్గనైజర్లు 50 బాల్స్ క్రికెట్ అకాడమీ ఏపీ జనరల్ సెక్రెటరీ జి. ఆనంద్ బాబు, సహాయ కార్యదర్శి టి.మణికంఠ, బిసాత్ జోన్ హెడ్ చెన్న ప్రసాద్, ప్రకాశం జిల్లా కార్యదర్శి ఎస్. రవిబాబు అభినందించారు. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం క్రికెట్ అకాడమీ (బీకేసీఏ) కోచ్ పంతంగి సాయి నిరంజన్ మాట్లాడుతూ.. తమ ప్లేయర్స్ చక్కటి ఆటను ప్రదర్శించి ఈ ట్రోఫీని కైవసం చేసుకునేలా కృషి చేశారని ఆనందం వ్యక్తం చేశారు. ఆయన వెంట మార్గం నరేందర్, పదిరి నర్సిరెడ్డి ఉన్నారు.

# దివ్యాంగ అసెస్మెంట్ సద్వినియోగం చేసుకోండి

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

సెప్టెంబర్ నెల రెండవ తారీఖున భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం లోని ఆనందఖని జడ్పీహెచ్ఎస్ తెలంగాణ స్కూల్లో జరిగే దివ్యాంగ న్నారుల ఉపకారణాల పంపిణీకి సంబంధింన ఎస్సెస్మెంట్ క్యాంపుని మండలంలోని 18 సంవత్సరాల లోపు దివ్యాంగ చిన్నారులందరు సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ సున్నం సమ్మయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గత సంవత్సరం సుమారు 20 మంది చిన్నారులకు దుమ్ముగూడెం మండలంలో ఉపకరణాల పంపిణీ చేశామని, ఈ ఏడాది కూడా ఈ క్యాంపు హాజరైన వారికి వారికి అవసరమైనటువంటి ఉపకరణాలు అందిస్తారని, కావున ప్రతి ఒక్కరూ దీన్ని వినియోగించాలని మిగతా వివరాల కోసం 7981104457, 9963280621నంబర్లని సంప్రదించాలని కోరారు. ప్రకటన విడుదల చేసిన వారిలో దుమ్ముగూడెం ప్రత్యేక విద్య ఉపాధ్యాయులు జి.సతీష్,కే.రాగిణి,యు.బాబురావులు పాల్గొన్నారు.